ఘుగ్రంథాలు

# ప్రపంచ తెలుగు మహాసభలు

27-29, డిసెంబర్ 2012, తిరుపతి

# తెలుగు వాగ్గేయకారులు

రచన

**ఎస్. ఉమాదేవి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రాష్ట్ర సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక మండలి

పొట్టి శ్రీరాములు

తెలుగు విశ్వవిద్యాలయం

Blank Page

లఘు గ్రంథాలు

# తెలుగు వాగ్గేయకారులు

## ఎస్. ఉమాదేవి

ప్రపంచ తెలుగు మహాసభలు

**27-29 డిసెంబర్, 2012, తిరుపతి**


**పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం**

మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం

హైదరాబాద్

**తెలుగు వాగ్గేయకారులు**

**రచయిత : ఎస్. ఉమాదేవి**

**ISBN : 81-86073-344-5**

**© పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం**

ప్రచురణల సంఖ్య : 483

వెల : **రూ. 20/-**

ప్రతుల సంఖ్య : **5000**

ముద్రణ : **డిసెంబరు, 2012**

ప్రతులకు : **సంచాలకులు**
ప్రచురణల విభాగం,
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ - 500 004.

---

ముద్రణ : **కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్,** విద్యానగర్, హైదరాబాద్.

యన్. కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాదు

ముఖ్యమంత్రి
ఆంధ్రప్రదేశ్



# నాంది

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒక్క వేదిక పైకి తీసుకు వచ్చేందుకు, తెలుగు ప్రభలను దశదిశలా వ్యాపింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2012 డిసెంబర్ 27 నుండి 29 వరకు ఏడుకొండలవాడి ఆవాసమైన తిరుపతి పుణ్య క్షేత్రంలో అత్యున్నత స్థాయిలో తెలుగు మహాసభలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ ఉన్న తెలుగు వారందరూ పరస్పరం భావ వినిమయం చేసుకోవడానికీ, తెలుగువారు తమ గత చరిత్రను సంస్మరించుకుంటూ, ఉత్కృష్టమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికో ఈ మహా సభలు ఎంతగానో దోహదం చేస్తాయని మేము విశ్వసిస్తున్నాం.

తొలి ప్రపంచ తెలుగు మహాసభలు జరిగి 37 సంవత్సరాలు గడిచాయి. అయితే ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ మహాసభలను నిర్వహించడానికి చొరవ చూపలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ప్రజాజీవితాన్ని ఎలా మెరుగుపరచాలీ, తెలుగు వారి వైభవాన్ని ఎలా పరిరక్షించాలీ అనే దృష్టితో పనులు చేపడుతోంది. తెలుగువారి నిర్వహణ సామర్థ్యాన్ని ఇటీవల జరిగిన జీవ వైవిధ్య సదస్సులో కూడ ప్రభుత్వం నిరూపించింది. ఈ నేపథ్యంలోనే ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించడానికి సమాయత్తమైంది.

ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పరిణామాలు సంభవించాయి. వీటి నేపథ్యంలో బహుభాషా దేశమైన మన భారత దేశంలో తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు మొదలైన విషయాల్లో జరిగిన కృషి గురించి, జరగవలసిన కృషి గురించి మనం చర్చించవలసింది ఎంతో ఉంది. ప్రపంచీకరణ నేపథ్యంలో మన తెలుగు భాష ఉనికిని కోల్పోకుండా పరిరక్షించేందుకు, తెలుగు ఔన్నత్యాన్ని నలుదిశలా చాటేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. నిత్యం ప్రజల హితం కోరి, ప్రజల అభీష్టాలను నెరవేర్చేందుకు, తెలుగు జాతి దేశ విదేశాల్లో తలెత్తుకు తిరిగేలా చేసేందుకు అవిరళ కృషి చేస్తున్న మా ప్రభుత్వం, తెలుగు తేజం కాంతులు వెదజల్లేలా ఈ మహోజ్వలమైన సభల నిర్వహణకు పూనుకొంది. ఈ సభలలో సదస్సులు, తెలుగు వారి కళా ప్రదర్శనలు, చేతివృత్తుల ప్రదర్శనలు, లలితా కళా వైభవాన్ని చాటే కార్యక్రమాలు, రాష్ట్రేతర, విదేశాంధ్రుల సమావేశాలు, మొదలైన ఎన్నో అంశాలతో పాటు పుస్తక ప్రచురణ కూడ పెద్ద ఎత్తున చేపడుతున్నాం. అందులో భాగంగానే ఈ లఘుగ్రంథాల ప్రచురణ జరుగుతుంది.


ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మహాసభల సందర్భంగా ప్రచురించే లఘు గ్రంథాలు పాఠకుల ఆదరణ పొందగలవని ఆశిస్తున్నాం.

**(ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి)**

ముఖ్యమంత్రి

**V. VASANT KUMAR,** B.Sc.,(Ag.),M.B.A.
Minister for Tourism & Culture, Archeology & Museums,
Archives & Youth Services & Sports, N.C.C.
Government of Andhra Pradesh

Room No. 501, 5th Floor,
J-Block, A.P. Secretariat,
Hyderabad-500 022.
Phone : 040-23454168, 23450541
Fax : 040-23450899



# ప్రస్తావన

తెలుగువారు తెలుగు నేలపై 37 ఏళ్ళ విరామం తర్వాత చేసుకుంటున్న పండుగ ప్రపంచ తెలుగు మహాసభలు. మన సంస్కృతిని నలుదిశలా వ్యాపింప జేస్తున్న తెలుగు వారందరూ ఒక్కచోట చేరి, తెలుగు దనాన్ని పంచు కునేందుకు, తెలుగు పరిమళాలు వెదజల్లేందుకు ఉద్దేశించిన సన్నివేశం ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగు వారి సంస్కృతి బహుముఖీనమైంది. అందులో భాష. సాహిత్యం, చరిత్ర, లలితకళలు, జానపద, గిరిజన విజ్ఞానం వంటి ఎన్నో అంశాలున్నాయి. వీటన్నిటి గురించి విశ్లేషించుకుని, వాటిని పరిరక్షించడం, పోషించడం, పరివ్యాప్తి చేయడం ప్రభుత్వం తన విద్యుక్త ధర్మంగా భావిస్తున్నది.

ఈ బృహత్తరమైన బాధ్యతని నెరవేర్చే సంకల్పంలో భాగంగానే “ప్రపంచ తెలుగు మహాసభల” నిర్వహణకు ప్రభుత్వం నడుము కట్టింది. అతి తక్కువ వ్యవధిలో అత్యంత సమున్నత స్థాయిలో తలపెట్టిన ఈ మహాసభలకు దేశ విదేశాల నుంచి తెలుగువారు స్వాగతం పలుకుతున్నారు. అత్యధిక సంఖ్యలో ఈ సభల్లో పాల్గొంటున్నారు.

తెలుగు వారందరూ ఒక్కచోట సమకూడి, తమ గురించి చర్చించుకుని, భవిష్యత్తుకు బాటలు వేసుకునే క్రమంలో మన గురించి మనం మరోసారి తెలుసుకునేందుకు, వివిధ రంగాల్లో మనం సాధించిన దాన్ని పునశ్చరణ చేసేందుకు ఈ సభల సందర్భంగా సదస్సులు, లఘుగ్రంథాల ప్రచురణ, ప్రత్యేక సంచికల ముద్రణ,

వివిధ అంశాల్లో ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

తెలుగువారిది ఘనమైన చరిత్ర, అత్యున్నత సంస్కృతి. అయితే కాలంతో పాటు అభివృద్ధి పథంలో నడుస్తున్న తెలుగువారు ఎప్పటి కప్పుడు తమ సంస్కృతిలోకి కొత్త నీరును ఆహ్వానించడం సహజం. ఈ "పాతకొత్తల మేలు కలయికే" ఒక జాతిని నిత్యచైతన్యంతో నింపుతుంది. ఈ విధంగా కొత్త దనాన్ని ఆహ్వానిస్తూనే, మన గతవైభవాన్ని విస్మరించకుండా కాపాడుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. ఇవన్నీ ఈ ప్రపంచ తెలుగు మహాసభల్లో చర్చకు రానున్నాయి. అందరం కలిసి, తెలుగుదనాన్ని పరిరక్షించుకునే ప్రయత్నం చేయవలసిన తరుణం ఆసన్నమైంది.

వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకుని తెలుగువారి భాష, సాహిత్యం, సంస్కృతి, పౌరజీవనం తదితర అంశాలపై లఘుగ్రంథాలను నిష్ణాతుల చేత రచింపజేసి ప్రచురించే గురుతర బాధ్యతను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, తెలుగు అకాడమీ, రాష్ట్ర సాంస్కృతిక శాఖ నిర్వర్తిస్తున్నాయి. తెలుగు ప్రజలు కలకాలం ఉపయోగించుకునే విధంగా ఈ పుస్తక ప్రచురణ జరుగుతోంది. వీటిని పాఠకులు, తెలుగు భాషాభిమానులు, పండితులు ఆదరిస్తారని విశ్వ సిస్తున్నాను.

వ. వసంతకుమార్

**(వట్టి వసంతకుమార్)**

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
**POTTI SREERAMULU TELUGU UNIVERSITY**

**ఆచార్య ఎల్లూరి శివారెడ్డి**
ఉపాధ్యక్షులు

లలిత కళాక్షేత్రం,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్-500 004.


# నివేదన

ఇన్నేళ్ళ తరువాత ప్రపంచ తెలుగు మహాసభలు జరగడం తెలుగు భాషా సాహిత్యాభిమానులకు, సంస్కృత ప్రియులకు, వివిధ రంగాలలో నిష్ణాతులైన మేధావులకు ఆనంద ప్రదమైన అంశం. 1975లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల ఉత్తేజం తోనే 1985లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భవించింది. తెలుగు విశ్వ విద్యాలయం ఈ రాష్ట్రంలోను, భారత దేశంలోను, విదేశాలలోను ఎన్నో సభలు, సమావేశాలు నిర్వహించింది. భాషా సాహిత్య సంస్కృతుల్ని దృష్టిలో ఉంచుకొని అనేక గ్రంథాలను వెలువరించింది. తెలుగు విశ్వ విద్యాలయం అప్పటి సాహిత్య అకాడమీ నిర్వహించిన పాత్రను చాలా వరకు బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నది. విస్తరణ సేవా విభాగాన్ని అకాడమీల విభాగంగా మార్చి దానికి సంబంధించిన కార్యక్రమాలను చేపడుతున్నది. నిధుల కొరత వల్ల కొన్ని కార్యక్రమాలను అనుకున్న స్థాయిలో చేయలేకపోతున్నాం.

ఈ నాలుగవ ప్రపంచ మహాసభల సందర్భంగా తెలుగు విశ్వ విద్యాలయం తన వంతు బాధ్యతను స్వీకరించింది. భారత దేశంలో పదిచోట్ల సన్నాహక సభలు ఇప్పటికే అధిక భాగం నిర్వహించింది. 1975లో మహాసభల సందర్భంగా ప్రచురించిన 30 లఘు గ్రంథాల్ని పునర్ముద్రిస్తున్నది. మరొక 50 గ్రంథాలను ప్రత్యేకమైన అంశాలమీద రాయించి ఈ మహాసభల సందర్భంగా విడుదల చేస్తున్నది. ఆయా రంగాలలో నిష్ణాతులైన వారిచేత ప్రామాణిక గ్రంథాలను రాయించాలన్నది మా విశ్వ విద్యాలయం ఆశయం. నిజంగా ఇంత స్వల్ప సమయంలో గ్రంథ రచన చేసి సహకరించిన రచయితలకు మా ధన్యవాదాలు. ఈ గ్రంథాల ప్రచురణకు ఆర్థిక సహకారం అందించిన ప్రభుత్వానికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గౌరవనీయులు మాన్యశ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి, సాంస్కృతిక శాఖామాత్యులు, మాన్యశ్రీ వట్టి వసంతకుమార్ గారికి, సంబంధిత ప్రభుత్వాధికారులకు మా విశ్వవిద్యాలయం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పరంపరలో "తెలుగు వాగ్గేయకారులు" అనే అంశం మీద చిరుపొత్తాన్ని సకాలంలో వ్రాసి యిచ్చిన ఎస్. ఉమాదేవి గారికి ధన్యవాదాలు. గ్రంథముద్రణ కార్యక్రమంలో చేదోడు వాదోడుగా ఉన్న విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య కె.ఆశీర్వాదం గారికి, ఆచార్య సి.మృణాళినిగారికి మరియు ఆచార్య డి. మునిరత్నం నాయకుడు గారికి అభినందనలు.

(ఎల్లూరి శివారెడ్డి)

# విషయ సూచిక

1. తెలుగు వాగ్గేయకారులు ........................................ 1
2. సౌరాష్ట్ర రాగం - అట తాళం ............................. 11
3. గ్రంథ రచనకి ఉపయోగపడిన గ్రంథాలు, వ్యక్తులు ... 101

# తెలుగు వాగ్గేయకారులు

లలిత కళలన్ని భగవత్ప్రసాదమని వాటిని సాధన చేసిన వారికి భగవంతుని చేరే మార్గం సులభ సాధ్యమని పెద్దలు చెప్తారు. ఈ లలిత కళల్లో సంగీతం, నృత్యం ఇంకా భగవంతునికి దగ్గరకి చేర్చే సాధనాలు.

మన భారతీయ సంగీతంలో ముఖ్యంగా కర్ణాటక సంగీత సంప్రదాయానికి రాగం జీవం. సంగీతాన్ని నిబద్ధ అనిబద్ధ సంగీతాలు అని రెండు అంశాలుగా విభజిస్తే 'నిబద్ద సంగీతం' అంతా కూడా ప్రత్యేకమైన చట్రంతో తయారు చేయబడింది. 'అనిబద్ధం' అంటే మనో ధర్మ ప్రధానంగా పాడేది. అందులో రాగాలాపన, స్వరకల్పన, నెరవు ఇత్యాది అంశాలుంటాయి. నిబద్ద సంగీతంలో స్వరావళులనుంచి కృతులు కీర్తనల వరకు మహా వాగ్గేయకారులు రచించి మనకి అందించారు. వాగ్గేయకారుడు అనగా 'ధాతుమాతు' రెండు రాసినవారు స్వరావళులు, అన్నీ అలంకారాలు, గీతాలు సంగీత పితామహుడైన శ్రీ పురందదాసులవారు రాశారు. తరువాత స్వర జతులు, వర్ణాలు, కీర్తనలు, కృతులు, పదాలు, జావళులు, రాగ మాలికలు, తిల్లానాలు ఈ విధంగా అనేక విధాలైన రచనలు నేర్చుకుని ప్రదర్శిస్తాం. ఈ రచనలని అన్నమయ్య మొదలు అనేక మంది వాగ్గేయకారులు శతాధికంగా, సహస్రాధికంగా చేసి మనకి అందించారు.

తెలుగు దేశంలో ఈ విధంగా సంగీత రచనలు, చేసి కర్ణాటక సంగీత సామ్రాజ్య పటిష్టత కోసం అందించిన వాగ్గేయకారులు అనేకమంది ఉన్నారు. వారిలో అన్నమయ్య, రామదాసు, త్యాగయ్య, క్షేత్రయ్య, సదాశివబ్రహ్మేంద్రులు మొదలైన మహా వాగ్గేయకారులతోబాటు చాలామంది తమ జీవితాన్ని సన్మార్గంలో గడుపుతూ సంగీతమే మోక్ష మార్గంగా ఎంచుకుని భక్తి తత్పరతతో తాము కొలిచే దేవునిపై రాసిన రచనలు అనేకం. వారిలో అజ్ఞాత వాగ్గేయకారులుకూడా చాలా మంది ఉన్నారు. లభ్యమైనంత మేరకు వారి జీవిత చరిత్రలు, వారి రచనలకి సంబంధించిన వివరాలు అందిస్తున్నాను.

**1. శ్రీ సింహగిరి కృష్ణమాచార్యులు :**

"యతి రాజముని వరము, దాతారు, కృష్ణకుఅనాధవతీ, సింహగిరి నరహరీ నమోనమోదయానిధీ" అనే మకుటంతో తెలుగు భక్తి సంకీర్తనలకు ఒరవడి అనే విధంగా సింహగిరి నరహరీ వచనాలు వెలువడ్డాయి. వీటిని రచించినది 14వ శతాబ్దపు పూర్వభాగంలో వారయిన తొలి తెలుగు వాగ్గేయకారుడు శ్రీకృష్ణమాచార్యులు. ఈ వచనాలు అనేవి భక్తి సంగీత సాహిత్యంలో తాళం లేకుండా కొన్ని తాళగంధి అంటే సూచన మాత్రంగా తాళంతో నడిచేవి కొన్ని సంగీత శాస్త్రంలో 'గద్య ప్రబంధాలు' అనే ప్రక్రియకు చెందినవి. వేరు వేరు రాగాలతో భావానుగుణంగా గానం చేయడం పరిపాటి . ఆలయ భక్తి సంగీతంలో గద్య ప్రబంధాలవలె వచనాలు కూడా ఈ విధమైన ప్రక్రియకి కృష్ణమాచార్యులు ఆద్యుడని అన్నమాచార్యుల 'సంకీర్తన లక్షణం' అనే గ్రంథంలో ఆయన మనుమడు చేసిన తెలుగు అనువాదంలో ఈక్రింది విధంగా ఉన్నట్లు 'తెలుగు వాగ్గేయాకార చరిత్రలో' శ్రీ రజనీకాంతారావు గారు పేర్కొన్నారు. "ధరకృష్ణాచార్యాదిక పరికల్పిత పదముతాళబంధఛందో విరహితమై చూర్ణాఖ్యాన్‌బరగునది నిరుక్తనామభాసిత మగుచున్". సింహగిరి నరహరి వచనాలను డా.కులశేఖరరావు గారు పరిష్కరించగా హైదరాబాదు ఆంధ్ర రచయితల సంఘం తరపున ఖండవల్లి లక్ష్మీరంజనం గారు ప్రకటించారు. శ్రీ కృష్ణమాచార్యులు గారు సుమారు 700 సం॥ క్రితం మహబూబ్‌నగర్ జిల్లాలోని సంతవూరు లేక సంతూరు గ్రామంలో జన్మించారు. కాకతి ప్రతాపరుద్రుడు ఓరుగల్లు చక్రవర్తిగా ఏలుతున్నప్పుడు కృష్ణమాచార్యులకు కనిగిరి సీమలో ఏభై గ్రామాలకు ఆధిపత్యాన్ని ఇచ్చి గౌరవించారు. 1290 సం॥ వికృతి నామ సం॥లో అంధ బాలునిగా జన్మించిన ఈయనకు కృష్ణకువ్వార్ అనే విష్ణు భక్తుడు సింహాచల మఠంలో పెంచగా ఒకనాడు నరహరియే పాలు తెచ్చి ఈయగ అవి తాగి ఆ చేతితో కళ్ళు తుడుచుకొని నా దృష్టి వచ్చినట్లు తన సింహగిరి వచనాలతో చెప్పుకున్నారు. ఈ వచనాలలో కొన్ని నామావళి కీర్తనలు, కొన్ని ఆత్మకథలోని ఘట్టాలు, కొన్ని పశ్చాత్తాప ప్రార్థనలు, కొన్ని పురాణ వైరాగ్య నీతి బోధలు, కొన్ని స్వామితో మారాం చేస్తూ బతిమాలుతున్నట్లు కృష్ణమాచార్యులు వీణ చిరుతాళాలు చేత ధరించి స్వామి పటం ముందు నృత్యం చేస్తూ నర్తిస్తుంటే బాలుని రూపంలో వచ్చి స్వామి నాట్యం చేస్తున్నట్లు తన వచనాలలో చెప్పుకున్నారు.

ఉదా: "భూ ప్రదక్షిణంబు చేసి పుణ్యక్షేత్రంబుల కృష్ణార్పణ బుద్ధిగాను,
దానధర్మంబులు సేసి, శ్రీ యహోబలమును, శ్రీరంగంబును, వేంక
టాచలమును, కాశీ క్షేత్రంబును, ద్వారకంబును, అయోధ్యయును,
శ్రీ పురుషోత్తమును (పూరీ) చూచి మీ గృహంబున (సింహాచలమును)
కరుదెంచిన మీ కవాటంబులు మోయదగునా?"

వీరు రాసిన వచనలు చాలా ఉన్నప్పటికి అరవై మాత్రమే లభ్యమైనట్లు తెలుస్తోంది.

**2. అన్నమాచార్యులు :**

తాళ్ళపాక వంశంలో అన్నమాచార్యుడు ఆయన రెండవ కుమారుడు పెద తిరుమలాచార్యుడు, ఆయన కుమారుడైన చిన తిరుమలాచార్యుడు,నాల్గవ కుమారుడైన చినన్న సుప్రసిద్ధ కవులు. వారిలో చినన్న తప్ప మిగిలిన ముగ్గురు వాగ్గేయకారులు. శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారి వాగ్గేయకార చరిత్రలో ,చాగంటి శేషయ్యగారి ఆంధ్రకవితరంగిణి ద్వారా అన్నమాచార్యుల కాలం 1408 సం॥ నుండి 1502 సం॥ వరకు సహేతుకంగా నిర్ణయించినట్లు రాశారు. పూర్వీకులు, తాళ్ళపాక గ్రామ వంశీకులు అయిన శఠకోపయతులు ద్వారా ముద్రాంకితులు నందవరీక బ్రాహ్మణ వంశస్థులైన పండితులు, విష్ణుభక్తులు అయిన నారాయణ సూరి, అక్కమాంబ దంపతులకు శ్రీ వెంకటేశ్వరుని వర ప్రసాదంవల్ల కారణజన్మునిగా అన్నమాచార్యుడు నందకాంశంతో జన్మించారు. అన్నమయ్య చిన్ననాటి నుండి వెంకటేశ్వరునిపై భక్తితో కీర్తనలు రాయడం మొదలుపెట్టారు. క్రీ.శ 1408 సం॥లో విశాఖ నక్షత్రయుక్త వైశాఖ పూర్ణిమ రోజున జన్మించారు. వెంకటేశ్వరుని దర్శనాపేక్షతో 16 ఏళ్ళ వయస్సులో అన్నమయ్య కొండ ఎక్కుతూ మోకాటి పర్వతంవద్ద ఒక బండవద్ద అలసి ఒరిగిపోగా లక్ష్మీదేవి స్వప్నంలో దర్శనం ఇచ్చి సాలగ్రామమయమైన ఈ కొండను పాదరక్షతో ఎక్కరాదని చెప్పి, స్వామి దర్శనం అవుతుందని మనోభీష్టం నెరవేరుతుందని చెప్పి, స్వామితో కలసి తానారగించిన ప్రసాదమును పెట్టి అంతర్థానమయ్యెను. దానితో అన్నమయ్య ఆశువుగా అలమేలుమంగపై శతకాన్ని చెప్పాడు. తిరుమల యాత్రలో కొండపై అడుగడుగున బ్రహ్మాపాదముపై, స్వామి పుష్కరిణిపై, కొండనెక్కిన కురువనంబిపై, వేంకటేశ్వరుని వాకిటగల భాష్యకారులపై, గరుడ కంబము, విష్వక్సేన మొదలైన అందరినీ దాటి గర్భ గృహంలో స్వామి సన్నిధి చేరేవరకు సంకీర్తనలు ఆశువుగా పాడుతూ వెళ్ళారట. ఆయనకు స్వామి సాక్షాత్కారం అయ్యినట్లు తెలుస్తుంది. "స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహన శకరుషంబులు 1346(క్రీ.శ 1424) అగు నేటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువెంగళనాధుడు ప్రత్యక్షమైతే అది మొదలుగాను శాలివాహన శకరుషంబులు 1424(క్రీ.శ1502)అగు నేటి దుందుభి సంవత్సర పాల్గుణ బ 12 నిరుధానకు తిరువెంగళనాథ దేవుని మీద అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపం చేసిన ఆధ్యాత్మిక సంకీర్తనములు అన్ని రాగిరేకులపై ఉన్న శిలాశాసనములపై రాయబడింది. స్వామి శ్రీ పాదములు దర్శించినప్పుడు 'బ్రహ్మ కడిగిన పాదము',

స్వామి పుష్కరిణి 'దేవదేవునికి', ఆలయ ప్రవేశం 'సేవించి చేకొన్నవారి' స్వామి దర్శనం 'పొడగంటిమయ్యా', స్వామి అభయహస్తం 'ఇందరికి అభయంబు', 'స్వామి మహిమలు 'ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన' మొదలైనవి రాశారు.

ఈ విధంగా అన్నమయ్య తన 16వ ఏట స్వామి సాక్షాత్కారం పొంది దేవాలయంలో స్థానాపతులు, శఠకోప యతీంద్రుల గురూపదేశంపొంది కొన్నాళ్ళు అక్కడే ఉండి అనంతరం గురుఆజ్ఞపై తల్లిదండ్రుల కోరికమేరకు తాళ్ళపాకచేరి తిమ్మక్క, అక్కలమ్మ అనే కన్యలను వివాహం చేసుకున్నాడు. సంసార జీవనంచేస్తూ అహోబలం, తిరుమల క్షేత్రాలను దర్శిస్తూ స్వామికి అంకితంగా చాలా శృంగార రచనలు చేశారు. రామాయణాన్ని సంకీర్తనలుగా రచించారు. 1450ప్రాంతంలో విజయనగర సామంతుడైన టంగుటూరు పాలకుడుగా ఉన్న సాళ్వ నరసింహరాయలు అన్నమయ్య కీర్తి విని, తనవెంట కొనిపోయి గౌరవించి వారి ఆసీస్సులతో 1487లో పట్టాభిషిక్తుడయ్యాడు. అన్నమయ్య స్వామిపై రచించిన 'ఏమొకో చిగురుటధరమున' సంకీర్తన విని రాజు తనపై రచన చేయమని కోరగా అన్నమయ్య నిరాకరించాడు. అప్పుడు రాజు కోపగించి ఆయనని కారాగారంలో వేయగా 'ఆకటివేళల అలపైన' అనే సంకీర్తన పాడి శ్రీ వెంకటేశ్వరస్వామిని వేడుకుని ఆ మహిమతో సంకెళ్ళు విడిపించుకోగలిగాడు. అన్నమయ్య భక్తి తత్పరతకు ఆశ్చర్యంతో పశ్చాత్తప్తుడైన రాయలు ఆయనను శరణు వేడాడు. రాయలు అన్నమయ్యకు తిరుమల ప్రక్కల ఉన్న కొన్ని అగ్రహారాలిచ్చి గౌరవించినట్లు తెలుస్తుంది. రాయలు కొలువు విడిచి అన్నమయ్య కొంతకాలం తన అగ్రహారంలోను, కొండపైన గృహాది వసతులు ఏర్పరుచుకుని ఉన్నారు. ఆ రోజులలోనే సంకీర్తన భండాగారం నెలకొల్పి, సంకీర్తనలను భద్రపరచడం, పాడించడం, దీపారాధన చేయడం ఆరంభించినట్లు తెలియవస్తుంది.

అన్నమాచార్యుడు శ్రీ వేంకటేశ్వరునిపై అపారమైన భక్తితో 32,000ల సంకీర్తనలు రాశారు. సుమారు వందేళ్ళ నుండి మాత్రమే మనకు లభ్యమవుతున్నాయి. వాటిని ముందు తమిళ దేశంలో మేలట్టూరు భాగవతుల నృత్య ప్రదర్శన 'రాధా కళ్యాణం' లో ఈ కీర్తనలు పాడేవారని ముఖ్యంగా 'నారాయణతే నమో నమో' అనే సంకీర్తన బాగా ప్రచారంలోకి వచ్చినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. అరవై ఏళ్ళ క్రితం సుమారు 1945 ప్రాంతంలో శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు, శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ గారు, శ్రీ అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారు మొదలైన సభ్యులు ఈ రాగిరేకులను బయటకు తీసి పునరుద్ధరించారు. శ్రీ అన్నమాచార్యులు తను చేసిన 32,000 ఆధ్యాత్మిక, శృంగారాత్మక కీర్తనలను రాగి రేకులపై రాసి భాండాగారంలో భద్రపరిచారు. అయితే

వాటిలో చాలావరకు ఈ పునరుద్ధరణ కార్యక్రమానికి ముందే పోయాయి. పెద్దలు పూనుకుని వాటిని పరిష్కరించి వ్యాప్తి చేయాలని కంకణం కట్టుకుని చాలా కృషి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆదేశాలమేరకు శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మగారు, శ్రీపాద పినాకపాణిగారు, శ్రీ నేదునూరి కృష్ణమూర్తిగారు మొదలైన ప్రఖ్యాత విద్వాంసులు శతాధికంగా సంకీర్తనలకు కర్ణాటక సంగీత బాణిలో స్వర రచన చేసి వ్యాప్తికికారకులయ్యారు. దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు ప్రారంభించి శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాదు, శ్రీమతి శోభారాజువంటి వారిని తీసుకుని తద్వారా అన్నమయ్య సంకీర్తనలకు విశేష ప్రచారం చేశారు. శ్రీ బాలకృష్ణ ప్రసాదు సుమారు 700 సంకీర్తనలు స్వరపరిచారు. వీరేకాక ఇటీవలికాలంలో చాలామంది విద్వాంసులు ఈ సంకీర్తనలకు విశేష ప్రచారాన్ని అందిస్తున్నారు. 2007 ప్రాంతంలో అన్నమాచార్యుని 600 సంవత్సరాలకు జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా మహావైభవంగా జరిగాయి. అన్నమాచార్యుడు మొదటి పదకవితను రాసిన తొలితెలుగు వాగ్గేయకారుడు. వీరిని పదకవితా పితామహునిగా సంగీత లోకం కీర్తిస్తుంది.' ద్రవిడాగమ సార్వభౌమ' అనే బిరుదు కూడా ఉంది. అన్నమయ్య సంకీర్తన లక్షణాన్ని రాశారు, కనుక సంగీత శాస్త్రంలో కూడా వీరికి అపారమైన పాండిత్యం ఉన్నట్లుగా తెలుస్తుంది. పాడి, గేయ హెజ్జుజ్జి, సాళంగ నాట మొదలైన రాగాల్ని అన్నమయ్య వాడారు. అచ్చ తెలుగులో ఉన్న ఈ సంకీర్తనలు చాలా అపురూపమైన సాహిత్య భావాన్ని కలిగి ఇటీవలి కాలంలో అనేక మంది సంగీత సాహిత్యపరులు ఈ సంకీర్తనలపై పరిశోధనా గ్రంథాలు రాయడానికి అవకాశాన్ని కలిగిస్తున్నాయి. అన్నమయ్య సంస్కృత భాషలో కూడా సంకీర్తనలు రాశారు.

**నారాయణతే నమో నమో - ఆది తాళం**

**పల్లవి:** నారాయణతే నమోనమో
నారద సన్నుత నమో నమో ॥నారాయణతే॥

**చరణం:** మురహర భవహర ముకుంద మాధవ
గరుడ గమన పంకజనాభ
పరమ పరుష భవబంధ విమోచన
నరమృగ శరీర నమో నమో ॥నారాయణతే॥

2. జలధి శయన రవిచంద్ర విలోచన
జలరుహ భవనుత చరణయుగ
బలిబంధన గోపవధూ వల్లభ
నలినోదరతే నమో నమో ॥నారాయణతే॥

3. ఆదిదేవ సకలాగమ పూజిత
యాదవ కుల మోహనరూపా
వేదోద్ధర శ్రీ వేంకటనాయక
నాద ప్రియతేనమో నమో ॥నారాయణతే॥

## అదివో అల్లదివో - శ్రీరాగం

పల్లవి: అదివో అల్లదివో శ్రీహరివాసము
పదివేల శేషుల పడగలమయము ॥అదివో॥

చరణం:

1. అదె వెంకటాచలమఖిలోన్నతము
అదివో బ్రహ్మాదులకపురూపము
అదివో నిత్యనివాస మఖిలమునులకు
అదె చూడుడదెమ్రొక్కుడానందమయము ॥అదివో॥

2. చెంగటనలపలదివో శేషాచలము
నింగినున్న దేవతల నిజవాసము
ముంగిటనల్లదివో మూలనున్న ధనము
బంగారు శిఖరాల బహు బ్రహ్మమయము ॥అదివో॥

3. కైవల్య పదము వేంకటనగమదివో
శ్రీ వేంకటపతికి శిరులైనవి
భావింప సకల సంపదరూపమదివో
పావనములకెల్ల పావనమయము ॥అదివో॥

**3. భద్రాచల రామదాసు :**

భద్రాచల రామదాసుగా ప్రసిద్ధిచెందిన కంచెర్ల గోపన్న 1620 సం॥ నుంచి1687 సం॥ వరకు జీవించినట్లు తెలుస్తుంది. మహాభక్తుడు, వేదాంతి, భజన కీర్తనల రచయిత అయిన కబీరు దాసు శిష్యుడు. రామదాసు నారాయణతీర్థులకు, సిద్ధేంద్ర యోగికి, క్షేత్రయ్యకు కూడా సమకాలీకులు అయి ఉండవచ్చునని ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర ద్వారా తెలుస్తుంది. రామదాసుకు పూర్వం చాలాకాలం సీతారామ లక్ష్మణ విగ్రహాలు భద్రగిరిపై పూజాసంస్కారాలు లేకుండా ఉండేవి. రామదాసు నాటికి వృద్ధురాలైన తమ్మలదమ్మక్క అనే భక్తురాలు స్వప్న దర్శనం ద్వారా దేవుని కనుక్కొని

గ్రామస్థుల సహాయ సహకారాలతో ప్రతిష్టచేసి బ్రహ్మోత్సవాలునిర్వహించేది. ఈవిధంగా అజ్ఞాతంగా ఉన్న రాములవారి ఆలయాన్ని వెలుగులోకి తెచ్చిన తమ్మలదమ్మక్కకు త్వరలో తన భక్తుడు ప్రభుత్వాధికారిగా రాగలడని, అతడే తన కోవెల, ప్రాకారాదులు కట్టిస్తాడని, అంతవరకు ఈమెనే పూజాధికారాలు చూడమని రామచంద్రులు సెలవిచ్చారట. నేలకొండ పల్లిలో లింగన మంత్రికీ, కామమ్మకు జన్మించిన శ్రీ కంచెర్ల గోపన్న 1650 నాటికి భద్రాచలానికి తహసీల్దారై వచ్చేముందు తమ్మక్కవలె తాను కూడా శ్రీరామచంద్రునిచే స్వప్నంలో ప్రభావితుడైనాడట. అబుల్ హసన్ కుతుబ్‌షా కొలువులో అధికారులుగా ఉన్న మేనమామలైన అక్కన్న, మాదన్నలు గోపన్న భద్రాచల తహసీల్దారు కావడానికి ముఖ్యకారణం. చిన్నప్పటి నుండి రామభక్తితో పాటలు రాయడం మొదలైంది. కబీర్ దాసు తారకమంత్రోపదేశం చేశాక 'తారకమంత్రము కోరిన దొరికెను ధన్యుడనైతిని ఓరన్న' అని పాడుకున్నారు. గోపన్న తహసీల్దారుగా రైతులవద్ద శిస్తు వసూలుచేసి శ్రీరామ కైంకర్యం చేయిస్తూ ఉండేవాడు. రామదాసుపై ఈర్షతో సర్దారులు చెప్పిన మాటలువిని తానీషా శిస్తుపైకం తెమ్మని కోరగా రామదాసు ఈయలేకపోవడంవల్ల రాజ్యద్రవ్యాపహరణ నేరంతో ఆయన 12ఏళ్ళపాటు చెరసాలలోపెట్టి చాలా హింసలు పెట్టాడు. ఈ 12 ఏళ్ళపాటు రామదాసు తాను భగవత్ సేవకోసం ఖర్చుచేసిన సొమ్ము ఆ భగవంతుడే ఇస్తాడనే ప్రగాఢ విశ్వాసంతో తన బాధలనన్నిటిని రామనామ సంకీర్తన ద్వారా ఓర్చుకుంటూ గడిపాడు. భరించలేని స్థితిలో చివరకు విషంపుచ్చుకుని ప్రాణత్యాగం చేసే స్థితిలో రామలక్ష్మణులు తానీషావద్దకు జవాసుల వేషంలో స్వప్నంలో వచ్చి ఆ సొమ్ముకట్టి రసీదు తీసుకుని రామదాసును విడిపించేశారు. తానీషా పశ్చాత్తాపంతో రామదాసును ఇతోధికంగా గౌరవించి రామసాయుజ్యం పొందాడు. రామదాసు తన జీవితంలో వివిధ సందర్భాలలో రామున్ని వేదుకుంటూ అనేక కీర్తనలు రాశాడు. అందులో కొన్ని రాముణ్ణి వేడుకుంటూ జైలులో బాధలు పడలేక నిందిస్తూ రాశాడు. 'ఎవడబ్బ సొమ్మని కులుకుచూ తిరిగేవు రామచంద్రా' అంటూ మళ్ళీ వెంటనే 'ఈ దెబ్బలకోర్వక అబ్బా. . . .తిట్టితినయ్యా రామచంద్రా' అంటూ మనసుకు కలిగిన భావనలను కీర్తనల రూపంలో వెల్లడించుకున్నారు.

ఈ కీర్తనలు భజన సంప్రదాయ పద్ధతికి అనువుగా ఉన్నాయి. రామదాసు రాసిన కీర్తనలు ఆహిరి, వరాళి, ధన్యాసి, యదుకుల కాంభోజి, నాదనామక్రియ మొదలైన రాగాల్లో రాశారు. ఎక్కువ రచనలు ఆనంద భైరవి రాగంలో ఉన్నాయి. అకుంఠిత భక్తిదీక్ష కలవాడు, అనర్గళ కవితాధారగల రామదాసు కీర్తనలు సంస్కృతాంధ్ర భాషలలో వేర్వేరు రాగాలలో త్రిపుట, ఆది, రూపక, చాపు, అట, ఏక, ఝంపె

తాళాల్లో చేసిన రచనలు చూస్తే ఆయన పాండిత్యం తెలుస్తుంది. అయినా ఆయన పాండిత్యం భక్తి సాధనకే ఉపయోగించినట్లు తెలుస్తుంది. అందుకే ఈ కీర్తనలు సహజ భక్తి భావావేశంలో, తన్మయత్వంలో భావానుగుణంగా వచ్చిన సరళమైన రచనలు. భక్తితో గుంపుగా పాడినా రాగభావంగాని, సాహిత్య భావంగాని చెడకుండా ఉంటాయి. ఒకసారి భద్రాచలంవెళ్తూ దొంగలబారినుండి కాపాడమని రాముణ్ణి వేడుకుంటూ చెప్పిన దండకం చాలా ప్రసిద్ధమైనది.

ఉదా: పాహిరామప్రభో.

ఈ దండకంలో సంస్కృతవృత్త ఛందస్సులోని దండక లక్షణాన్ని, తెలుగు సాహిత్యంలో ఉన్న యాదులు పాటించిన దండక లక్షణాన్నికాక కొత్త పద్ధతిలో రగణ ప్రస్తారంలో ఉన్నట్లు ఆంధ్రవాగ్గేయకార చరిత్ర ద్వారా తెలుస్తుంది. రామదాసు తన జీవితంలో వివిధ ఘట్టాలలో రాసిన కీర్తనలు సుమారు నూరుపైన ఉంటాయి. ఇవికాక దాశరథీ శతకం, జానకీ పతి శతకం, భావ నారాయణ శతకం, మానసబోధ శతకం రాశారు. వీరి కీర్తనలు, పద్యాలు కూడా ఆత్మాశ్రయ నివేదనలుగానే మనకి కనబడతాయి. శ్రీ త్యాగరాజ స్వామికి శ్రీ రామదాసు మార్గదర్శకులు.

**ఆనంద భైరవి రాగము**

**రూపకతాళం**

పల్లవి:

పలుకే బంగారమాయెనా కోదండపాణి
పలుకే బంగారమాయెనా
పలుకే బంగారమాయె పిలిచిన పలుకవేమి
కలలో నీ నామ స్మరణ మరువ చక్కని తండ్రి ॥ప

1. ఇరువుగ ఇసకలోన బొరలిన యుడుత భక్తికి
కరుణించి బ్రోచితినని నెర నమ్మితి నిన్నే తండ్రి ॥ప

2. ఎంత వేడినను నీకు సుంతైన దయరాదు
పంతముచేయ నేనెంతటివాడను తండ్రి ॥ప

3. శరణాగత ప్రాణ బిరుదాంకితుడవు గావా
కరుణించు భద్రాచల వరరామ దాసపోష ॥ప

**4. నారాయణ తీర్థులు :**

గోవింద శాస్త్రి (నారాయణ తీర్థులు) ఒకసారి అత్తవారింటికి పోవడానికి కృష్ణ దాటుతూ ప్రవాహం అధికమై ప్రాణాపాయ స్థితిలో గత్యంతరంలేక ఆపత్సన్యాసం స్వీకరించారట. అనంతరం ఆ స్థితి దాటి అత్తగారింటికి పోగా భార్యకు సన్యాసివలె కనిపించారట. తర్వాత గోవింద శాస్త్రి జరిగిన విషయం భార్యకు విశదపరచి కాశీకి వెళ్ళి అక్కడ శ్రీ రామానందులవారి వద్ద యత్యాశ్రమం స్వీకరించారు. కాశీలో ఏడు ఇళ్ళకు వెళ్ళి బిక్షాటనచేసి కడుపు నింపుకునేవారు. నిరంతరం కృష్ణ పరమాత్మను గురించి గానం చేస్తుంటే కృష్ణ పరమాత్మ బాలుని రూపంలో వచ్చి నృత్యం చేసేవారు. శ్రీ నారాయణ తీర్థులవారు పూర్వాశ్రమంలో 'గోవిందుడనే పేరుతో గుంటూరు మండలంలో మంగళ గిరికి సమీపంలో 'కాజ'అనే గ్రామంలో తల్లావఝులవారి ఇంట్లో జన్మించారు. సంగీత సంప్రదాయ ప్రదర్శిని రచించిన సుబ్బరామ దీక్షితులు 1904 సం॥లో మూడువందల సం॥ల క్రితం తీర్థులవారు జన్మించినట్లు రాశారు. అంటే1600 సం॥ల ప్రాంతంవారని తెలుస్తుంది. జన్మతోనే దైవభక్తి లభించిన తీర్థులవారు వాసుదేవ పండితునివద్ద సర్వ శాస్త్రాలు అభ్యసించారు. విద్యాభ్యాసము చేసేకాలంలో కూడా దైవపరమైన కీర్తనలు గానంచేస్తూ తన్మయులౌతూ ఉండేవారు. మొదట్లో విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాడని గురువుగారు మందలించినా తర్వాత ఇతను మహా భక్తుడని గ్రహించి గోవిందునకు సాష్టాంగం చేసి నీవే నా గురువని ఆనందంతో స్తుతించారట. గోవిందునకు భక్తి, వైరాగ్యాలు జన్మతః లభించాయి అని స్తుతించారట. తలుపులు వేసుకుని గానంచేస్తూ కృష్ణ పరమాత్మ నృత్యం తిలకించే తీర్థులవారిపై కొందరు అనుమానంతో చెడ్డ మాటలు అని చివరకి వారి భక్తి మహత్యం తెలుసుకుని క్షమార్పణకోరి శిష్యులైనారు. ఈ విధమైన లీలలు అనేకం జరిగాయి. నారాయణ తీర్థులవారి గురించి 'ఏక వాక్యమున సగుణ నిర్గుణములను బోధించు శక్తి శ్రీవిద్యా శంకరుల తర్వాత శ్రీ నారాయణ తీర్థులవారికే కలదనియును, మధు సూదన సరస్వతి వాచస్పతి మిత్రులకు మించిన ప్రజ్ఞ కలదనియు' కాశీ పండితులు శ్రీ నారాయణ తీర్థులవారి గ్రంథ భూమికలో రాసినట్లు తెలుస్తుంది. నారాయణ తీర్థులు 'శ్రీ కృష్ణ లీలా తరంగిణి', 'పారిజాతాపహరణం', 'హరిభక్తి సుధార్ణవం, శాండిల్య భక్తి సూత్ర వాఖ్య, భక్త్యధి కరణమాల, సాంఖ్యకారికావ్యాఖ్య, సాంఖ్య తత్త్వకౌముది వ్యాఖ్య', 'న్యాయ కుసుమాంజలి టీక', 'వేదాంత విభావ నాటిక', 'వివరణ దీపిక', 'న్యాయముక్తావళిటీక', 'భాట్ట భాషాప్రకాశము', 'యోగ సూత్ర వ్యాఖ్య',' లఘుచంద్రిక', 'వేదస్తవ టీక', 'సిద్దాంత బిందు' మొదలైన గ్రంథాలు రాశారు. వీటిలో కొన్ని ముద్రితాలు, కొన్ని అముద్రితాలుగా కాశీ విశ్వ విద్యాలయంలో ఉన్నాయి.

శ్రీ నారాయణ తీర్థులవారు శ్రీ కృష్ణ లీలా తరంగిణి అనే గద్య పద్య పదాత్మకంగా భాగవతంలో దశమస్కంధ పూర్వ భాగాన్ని రుక్మిణీ కల్యాణాంతంగా రాశారు. ఇది పన్నెందు భాగాలుగా ఒక్కొక్క భాగానికి తరంగం అని పేరు పెట్టారు. అందుచే ఒక్కొక్క కీర్తనకు కూడా తరంగం అనే ప్రసిద్ధి ఏర్పడింది. తరంగం అనగా అల అని అర్థం కనుక తరంగాలు గానం చేస్తుంటే భావాలు అలల్లాగా పొంగుతాయి అనే భావన. ఈ తరంగాలకు మధ్య శ్లోకాలు, వచనం కథా వస్తువును విశదపరుస్తున్నాయి. దరువులతోసహా శ్రీ కృష్ణ లీలా తరంగిణిలో 152 తరంగాలు ఉన్నాయి. వీటికి తీర్థులవారు 36 రాగాలు, 8 తాళాలు ఉపయోగించారు. తీర్థులవారు కాశీనుండి దక్షిణ భారత యాత్రలో అనేక ప్రదేశాలు దర్శిస్తూ అక్కడి దేవతా మూర్తులను కీర్తిస్తూ వచ్చారు. జగన్నాథ క్షేత్రంలో సౌరాష్ట్ర రాగంలో 'సుభద్రా బల భద్ర 'సుదర్శన సహిత' అనే త్రిపుట తాళ కృతి, విజయవాడ సమీపంలో ఆగిరి పల్లిలో శ్రీ శోభనాద్రి నృసింహ స్వామిపై సావేరి రాగంలో 'కరుణయావలోకయమాం -శ్రీ నృసింహ' అనే త్రిపుట తాళ కృతి, వేదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామిపై కాంభోజి రాగంలో 'వేదాద్రి శిఖర నరసింహ' అనే ఝంపతాళ కృతి మొదలైనవి.

శూల వ్యాధితో బాధపడుతూ శింగర కొండ అనే ప్రాంతంలో గుండికా నదీ తీరంలో నృసింహ స్వామికి ప్రదక్షిణాలు చేయగా ఆ వ్యాధి తగ్గినట్లు అనంతరం ఆ ప్రాంతాల్లో సుమారు 60 గ్రామాల వారికి తరంగాలు భోధించినట్లు తెలుస్తుంది. అద్దంకి ప్రాంతవాసులు తరంగాలు సంప్రదాయబద్ధంగా పాడతారని ఈనాటికీ ప్రశస్తి. తీర్థులవారు తిరుపతి మొదలైన క్షేత్రాలు దర్శించి 'వరగూరు' అనే గ్రామం చేరారు. అక్కడ శ్రీ కృష్ణ పరమాత్మ గుడిలో వీరే స్వయంగా పరమాత్మ ప్రతిమను ప్రతిష్టించారు. ఈ విధంగా నారాయణ తీర్థులు అనేక తీర్థాలు సేవిస్తూ భగవంతుని కీర్తిస్తూ చివరకి తన నిర్యాణ కాలం అమర సింగు మహా రాజుకు, తిరుపందుర్తి వాసులకు, తన శిష్యులకు ముందుగా చెప్పారు. తీర్థులవారి మోక్షకాలం దర్శించడానికి అనేకమంది వచ్చి చేరగా స్వామివారు తెలియజేసిన సమయానికి గొప్ప కాంతి గోచరించి, ఆ జ్యోతి పైకి కొంతవరకు పోయి అంతర్ధానమైంది. శ్రీ నారాయణ తీర్థులవారు జీవన్ముక్తి పొందిన తర్వాత ఆ సమాధివద్ద శ్రీవారి తరంగాలు పాడి ఆరాధన చేస్తున్నారు. నారాయణ తీర్థులవారి జీవిత చరిత్ర ద్వారా వారు సంగీతాభ్యాసం క్రమపద్ధతిలో చేసినట్లు తెలియకపోయినా వారి తరంగాల ద్వారా సశాస్త్రీయమైన సంగీత జ్ఞానం వీరికి కలదని తెలుస్తుంది. ఈ తరంగాలు ఈనాడు సంగీత విద్వాంసులు అందరు కచేరీలలో పాడుతున్నారు.

### సౌరాష్ట్ర రాగం - అట తాళం

ప॥ జయ జయ స్వామిన్ జయ జయ ॥జయ జయ॥

అ.ప॥ జయ జయ జితవైరి వర్గ ప్రచండ
జయ జయ గజముఖ జయ వక్రతుండ ॥జయ జయ॥

చ॥ మూషిక వాహన మునిజన వంధ్య
దోషరహిత దళితా సురబృంద
శేష భూషణ శైవవారిధి చంద్ర
పోషిత పరితన పుణ్యైకకంద ॥జయ జయ॥

### 5. శ్రీ క్షేత్రయ్య :

శ్రీ క్షేత్రయ్య అసలు పేరు వరదయ్య. ఈయన జనన కాలం 1595-1600 ప్రాంతంలో ఉండవచ్చని చరిత్రకారుల భావన. కృష్ణాజిల్లా మొవ్వ గ్రామంలో జన్మించారు. కనుక మొవ్వ వరదయ్య అనే పేరుకూడా ఉంది. తన చిన్ననాటి సహాధ్యాయి, స్నేహితురాలు అయిన మోహనాంగి అనే దేవదాసిని ప్రేమించి కోర్కె తెలుపగా ఆమె తిరస్కరించి భగవంతునిపై పదాలు రాయమని చెప్పగా మొవ్వలోని వేణుగోపాలస్వామి ఆలయంలో తదేక ధ్యానంలో ఉండి ఆ స్వామి అనుగ్రహం వలన పద రచనాశక్తిని పొందినట్లు వాగ్గేయకార వైభవం ద్వారా తెలుస్తోంది. చిన్నతనం నంఉచి చదువు సంధ్యలపై శ్రద్ధ చూపక జులాయిగా తిరుగుతూ, సానివాడలో పిల్లలతోను, ఒక గొల్లపడుచుతోను చెలిమి చేసి శృంగారు పురుషునిగా మారాడు. బందరులో వరదయ్య మేనమామ ఆలయ ధర్మర్త. ఆయన కుమార్తె (బాలా) రుక్మిణి అనే ఆమె చెప్పుచేతుల్లో మెలగినట్లు తెలుస్తోంది. ఆ మేనమామ ప్రథమ భార్య సంతానం మరో రుక్మిణి బాల వితంతువు. ఆమె మోహంలో పడినట్టు ఆమే వరదయ్య స్నేహితురాలయిన దేవదాసిని మోహమంత్రం) సాధన చేయగా పద రచనాశక్తి కలిగింది. తంజావూరు, మధుర గోల్కొండలకు ఆయా పాలకుల ఆహ్వానంపై వెళ్ళడమూ అక్కడ దేవతలును నాయకులుగా పద రచనలు చేయడం జరిగింది. ప్రతీ పదంలో మొవ్వ గోపాల ముద్ర కనిపిస్తుంది. వరదయ్య ప్రావీణ్యతను పొందారు. సంగీత సాహిత్యాలలో అపార ప్రతిభ ఉండటం వలన ఆనాటి వరకు సంగీతం అప్రధానంగా ఉన్న గేయ రచనలో సంగీతమునకు సాహిత్యంతో సమాన స్థానమిచ్చి విశిష్టమైన పదాల్ని పాడారు. మొగట్లో శృంగారపరంగా "పిలువనంపె నన్నీవేళ - ప్రేమ మీరగా నిపుడు, చెలియ మువ్వ గోపాలుదు చిత్తము రంజిల్లనేడు" "విరిబోణిరో రమ్మని - విరుల జడను జుట్టి పరువమైన నాటికి పైడి యిదేననుచు, మరువకు మీ మా మనిద్దరికీపూట, చెరుకువిల్లుడే సాక్షి చెలియనిననాసామి" అనే

పదాలు రాశారు. ఈ పదాలు వరదయ్య జీవితానికి సంబంధించిన చరిత్ర ఉన్నట్టు తోస్తుంది. మొవ్వ ఊరి చివర సానిపేట ఉండేదని అక్కడి దేవదాసలు దేవాలయంలో సంగీతం, నాట్యం ప్రదర్శించేవారని వారు సాహిత్య అలంకార శాస్త్రాల్లో కూడా ప్రతిభావంతులని తెలుస్తోంది. ఇలాంటివారిలో వరదయ్యకి సహ పాఠాలు కొందరున్నారు. మువ్వ గోపాల ఆలయంలో నర్తకి అయిన మొవ్వ రుక్మిణిని (మోహనాంగిని) తనతో కూర్చోమని మువ్వ గోపాలుని వేడుకుంటూ మురారి రాగంలో దరువు శైలిలో రాశారు విలోమచాపుతో ఉంది.

"ఇన్ని విధముల పూజించేరసామి ఇంతి ననుగూర్చుమీ,ని

న్నెంతో గా వేడుకొన్నందుకు నాకు నెంజీవి దీర్చుసుమీ నాసామి॥

ఈ పదంలో ప్రతి చరణంలోను మొదటి సగంలో తాను ప్రేమించిన కామిని భౌతిక సౌందర్యానికి కారణాలైన అనుభూతులను కామనలను ప్రకటిస్తూ రెండవ సగంలో ప్రతీ చరణంలో తాను స్వామికి చేయగల సేవలను వివరించడం ఆ నర్తకికి నచ్చక వెళ్ళిపోతుంది. వరదయ్య దిగులుపడితే కాబోయే భార్య బాలా రుక్మిణి ఊరడించి గోపాలస్వామిని నిండు హృదయంతో జపించి ప్రార్థిస్తే మంచిదని చెపుతుంది. ఆ తరువాత ఆలయానికి వెళ్ళే సరికి ఒక యతీంద్రుని దర్శనం అవుతుంది. లోకోద్ధరణ కావించగల మంత్రోపదేశం చేస్తానని వరదయ్యను గుడి కోనేటికి తీసుకెళ్ళి మంగళ స్నానం చేయించి "మంత్రాలలోకెల్ల సమ్మోహనకరమైన మంత్రం, అత్యంత సమ్మోహనకారియైన దేవతామూర్తి మువ్వ గోపాలుని మంత్రం లోకోద్ధరణకారియైన మహత్కార్యం సాధించడానికి నీకుపదేశిస్తున్నాను" అని చెప్పి మంత్రాన్ని ఉపదేశించి తపస్సు చెయ్యి సిద్ధి లభిస్తుందని చెప్పి అంతర్ధానమై పోయాడు. అనంతరం ఇంటి ధ్యాస వదలి వరదయ్య అన్నపానాలు వదిలి స్వామి గర్భ గుడిలో కూర్చుని మంత్రోచ్చారణ చేస్తూ నెలలు గడపగా వరదయ్యలో భావమేఘాలు ఎదురుగా తానా, స్వామా, కాబోయే భార్యా, ఆయనర్తకి మోహనాంగా? ఈ ప్రణయినీ ప్రేమిక త్రికోణాత్మక సమ్మోహన కాంతిచ్ఛాయా జాలంలో నుంచి వెలువడింది తొలిపదం మధుర భక్తి పూర్వకమైనది ఆనందభైరవి రాగం ఆదితాళంలో

శ్రీపతి సుతు బారికి నే నోపలేక నిను వేడితే కోపాలా మువ్వ గోపాల। ఈ విధంగా యతీశ్వరుడు ఉపదేశించిన మంత్రం జపం అవగానే ఒకదాని వెనుక ఒకటి మువ్వ గోపాలుడు నాయకుడుగా తాను వేర్వేరు అవస్థలలో నాయికగా పుంఖానుపుంఖాలుగా పదాలు వెల్లివిరిశాయి. ఈ విధంగా సుమారు 4000పైన పదాలు రాశారు. కాని 380 వరకు లభ్యం అయినట్టు తెలుస్తోంది.

**6. సదాశివ బ్రహ్మేంద్ర :**

మోక్ష సుందర అవధాని. ఆంధ్ర ప్రాంతపు బ్రాహ్మణుడు. తన భార్య పార్వతమ్మతో కలిసి కుంభకోణం సమీపంలో స్థిరపడ్డారు. అవధాని, గొప్ప పండితుడు. రామకృష్ణాదులను పూజించేవాడు. భార్య నిత్యం శివారాధనలో ఉండే ఉత్తమ గృహిణి. చాలాకాలానికి వారికి పుత్ర సంతానం కలుగగా 'శివరామ కృష్ణ' అనే పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమౌతున్న శివరామకృష్ణ ఎప్పుడూ అంతర్ముఖుడై ధ్యానంలో ఉండేవాడు. సకల శాస్త్రాలను ఆపోసన పట్టి తాత్విక రహస్యాలను జీర్ణించుకున్నాడు. తల్లిదండ్రులమాట కాదనలేక వివాహం చేసుకున్నప్పటికీ ఐహిక వాంఛలు లేనివాడై తీవ్రమైన వైరాగ్యంతో వెళ్ళిపోయి నదీతీరాలలో, వన ప్రదేశాలలో గడుపుతూ హృదయమందిరంలోనే భగవత్పూజ చేస్తూ దొరికినది తింటూ గడిపాడు. తాను ఆచరించే మానసిక పూజను 'శివమానస పూజ' అనే కీర్తనలో తెలియజేశారు. 'హే మహాదేవ! నీ వైభవము మనసుకతీతమైనది. సర్వాంతర్యామియైన నిన్ను ఏ చోట పూజించను. నా ఆత్మలో నేను లయించి ఆనందించేలా ఆశీర్వదించు అంటూ కీర్తించారు. శివరాముని ప్రార్థన సదాశివుని కదిలించి కామకోటి పీఠాధిపతి పరమ శివేంద్ర సరస్వతి స్వాములవారి గురుచరణ సన్నిధిలో చోటు దొరికింది. స్వామి శివరాముని 'సదాశివా' అని సంబోధించారు. గురుసేవ చేస్తూ, కఠోర సాధన చేస్తూ శ్రావ్యమైన కీర్తనా రచన మొదలుపెట్టి అనేక రచనలు చేశారు. తర్కశాస్త్రంలో ప్రావీణ్యం సాధించి ఎందరో పండితులనెదుర్కొన్నారు. వ్యాస భగవానుని బ్రహ్మసూత్రాలకు, పతంజలి యోగ సూత్రాలకు భాష్యం రాశారు. జ్ఞాని ఆంతరంగానుభూతిని తెలియజేస్తూ 'ఆత్మవిలాసం' అనే 65 శ్లోకాలతో ఒక గ్రంథాన్ని రాశారు. తన రచనలన్నీ గురుపాదాలకు అంకితం చేశారు. గురు మహిమ అత్యుత్తమమైనదని తాను నిమిత్తమాత్రుడనని గ్రహించి చివరలో రాసిన కీర్తనలో గురునామాన్ని 'పరమహంస గురు' అని కీర్తించారు. ఒకనాడు సదాశివునిచే పరాజితుడైన పండితుడు గురుని చెంతచేరి ఫిర్యాదు చేయగా గురువు సదాశివా నీవు మౌనం వహించేదెప్పుడు అనగానే ఆ క్షణం నుంచి స్వరపేటికను శాశ్వతంగా మూసివేశారు. అనంతరం కలిగిన అనుభూతులను కీర్తనలలో వ్యక్తపరిచారు. తన నిజస్థితికి గురుకృపే అని తెలుపుతూ "బ్రహ్మైవాహంకిల సద్గురు కృప యా ॥బ్రహ్మ

ఆశాపాశ వినాశన చతురం
కోశ పంచకాతీత మనన్తం
కారణ మకారణ మేక మనేకం
కాలాకాల కలిదోష విహీనమే" ॥ బ్రహ్మ॥

అని కీర్తన ద్వారా తెలియజేశారు. వివస్త్ర దేహంతో మనసును నిరంతరం బ్రహ్మభావంతో లయింపజేసుకుని ఆత్మ సామ్రాజ్య పట్టాభిషిక్తుడై, ఆనదస్వరూపుడై, అయాచితంగా లభించినది తింటూ బ్రహ్మానంద రసామృతచిత్తుడై

"నిర్జన నదీ కుంజగృహే మంజుల పులినైక మంజు

తరతల్పే! శేతోకోపి యతీంద్ర సమరస సుఖబోధవస్తు నిస్తంద్రం".

తన అంతరంగ జీవన వికాశాన్ని పై విధంగా తెలియజేశారు.

ఒకనాడు సదాశివ బ్రహ్మేంద్రులు కావేరీ నదీతీర ఇసుక తిన్నలపై కూర్చుని సమాధి స్థితిలో ఉండగా కుండపోతగా వర్షం ప్రారంభమై వరద ముంచెత్తి బ్రహ్మేంద్రులు వరదలో కొట్టుకునిపోయారు. మూడు నెలల అనంతరం ఇసుక తిన్నెలు తవ్వుతున్న రైతు పారకు రక్తం అంటి చూడగా బ్రహ్మేంద్రులవారు సమాధి స్థితిలో ఉన్నారు. జ్ఞానికి శరీరం ఉండవచ్చుగాని అతడు శరీర పరిధిలో ఉండడు. శరీరానికి అవధులు ఉన్నాయి కాని జ్ఞానికిలేవు అనే పద్ధతిలో బ్రహ్మేంద్రులవారు ఉన్నారు. ఈ విధంగా సదాశివ బ్రహ్మేంద్రులవారు అనేకచోట్ల సంచరిస్తూ అనేక మహత్వాలను తెలియజేస్తూ తన రచనల ద్వారా ప్రజలను ఉత్తేజపరుస్తూ చివరికి సంచారంమాని నెరూరులో స్థిరంగా ఉండిపోయారు. సదా ఆత్మస్థితుడై, ప్రారబ్ధాధీనమైన శరీరంలో ఉదాసీనంగా సంచరిస్తూ, ఏదీ కోరకుండా, ఏదీ కాదనకుండా, అందరినీ ప్రేమిస్తూ, ద్వేషించిన వారికి కూడా మంచిని పంచుతూ తామరాకుపై నీటిబొట్టులా, దేహంతో మనుగడ సాగిస్తున్న సదాశివ బ్రహ్మేంద్రులు తన అంతిమ గడియ తెలుసుకుని భక్తులను పిలిచి 'పాంచభౌతిక శరీరం నేను త్యజించనున్నాను' అని ఇక్కడ గుంట తవ్వి అందులో నా శరీరం ఉంచి సమాధిచేసి పైన బిల్వమొక్కను నాటండి అని సమాధి జరిగే సమయానికి ఒక బ్రాహ్మణుడు శివలింగం తీసుకొస్తాడు. ఆ లింగం శ్వేతవర్ణంలో ఉంటుంది. దాన్ని సమాధి ఎదురుగా ప్రతిష్టించండి. భగవంతుని నమ్మి జీవించండి. ప్రపంచం అస్థిరం, అశాశ్వతం, భగవానుడు హృదయ కుహరంలో ఉన్నాడు. సత్యాన్ని విశ్వసించండి. అదే మిమ్మల్ని నడిపిస్తుంది అని రాశారు. భక్తులు ఈ చైతన్య స్వరూపాన్ని చూడలేమిక అని విలపిస్తుండగ అంతర్ముఖులౌతున్న బ్రహ్మేంద్రులవారు బ్రహ్మములేని చోటెక్కడ, అంతట ఉన్నాడు, అందరూ బ్రహ్మంలోనే ఉన్నారని తన చివరి కీర్తన ద్వారా అంతిమ సందేశాన్ని రాసిచ్చారు.

సర్వం బ్రహ్మమయం - రేరే
సర్వం బ్రహ్మ మయం
కింవచనీయం కిమవచనీయం
కింరచనీయం కిమరచనీయం ॥సర్వం॥

వారు కీర్తనల ద్వారా ప్రబోధించిన విషయాలు ఇప్పటికీ చైతన్యవంతంగా పరంపరానుగతంగా ప్రజావాహినిలో ప్రవహిస్తూనే ఉన్నాయి. సదాశివ బ్రహ్మేంద్రులవారి కీర్తనలు సంగీత విద్వాంసులు ప్రతీ కచేరీలో తప్పనిసరిగా పాడుతుంటారు.

**7. శ్రీ త్యాగరాజస్వామి :**

కర్ణాటక సంగీత మహా సామ్రాజ్య స్థాపకులలో ముఖ్యులు మహా వాగ్గేయ కారులైన సంగీత త్రిమూర్తులలో ఒకరైన సద్గురు శ్రీ త్యాగరాజస్వామి 1759 వ సం॥ వైశాఖ శుద్ధ షష్ఠినాడు జన్మించారు. కారణ జన్ములైన త్యాగయ్య నారద, వాల్మీకి, సరస్వతీ అంశాలతో జన్మించారు. తల్లితండ్రులకు తిరువారూరులోని శ్రీ త్యాగరాజ స్వామి స్వప్నంలో కనిపించి భక్తాగ్రగణ్యుడు, మహా వాగ్గేయకారుడైన పుత్రుడు కలుగుతాడని త్యాగరాజస్వామి అని పేరు పెట్టమని చెప్పారట. వీరు తల్లితండ్రులైన రామ బ్రహ్మం, సీతాంబలకు మూడవ సంతానంగా తిరువారూరులో జన్మించారు. రామ భక్తుడు, సంస్కృత పండితుడైన రామబ్రహ్మం తిరువారూరు నుండి పంచనదీ క్షేత్రమైన తిరువయ్యారుకు చేరారు. చిన్నవాడైన త్యాగరాజు తల్లితండ్రుల ఆజ్ఞతో సీతాలక్ష్మణ హనుమత్సమేతుడైన శ్రీ రామ చంద్రుని అనునిత్యం పూజిస్తూ తల్లివద్ద నేర్చిన జయదేవుని అష్టపదులు, పురందర దాసు కీర్తనలు, రామదాసు కీర్తనలు పూజా సమయంలో పాడుతుండేవాడు. ఒకనాటి పూజా సమయంలో కవిత్వ ధార వచ్చి దేశిక తోడి రాగంలో 'నమో నమో రాఘవాయ' అనే దివ్య నామ కీర్తన రాసి పాడారు. ఆ విధంగా పూజా సమయంలో ఒకొక్క దివ్య నామ సంకీర్తన పాడేవారు. వీరి పాట మనోహరంగా వుండటం గమనించి వీరి తండ్రిగారు తంజావూరు ఆస్థాన విద్వాంసులైన శ్రీ శొంఠివెంకట రమణయ్యగారివద్ద సంగీత శిక్షణ గావించారు. ప్రసిద్ధ వైణికులు, మాతామహులు అయిన శ్రీ కాళహస్త్యయ్యగారింటనున్న సంగీత గ్రంథము చదివి ఆకళింపుచేసుకున్నారు. రామ బ్రహ్మం గారికి రామ మంత్రాన్నుపదేశించిన మరుద నల్లూరు మఠ సన్యాసి త్యాగయ్యగారికి నారదోపాస్తి మంత్రానుపదేశించారు. ఆ మంత్రోపాసన చేస్తున్న సమయంలో తిరువయ్యూరు పంచనదీశ్వరాలయంలో స్వయంగా నారదుడే యతి రూపంలో వచ్చి త్యాగయ్య ఆలయంలోకి తీసుకెళ్ళి 'స్వరార్ణవ' గ్రంథాన్నిఇచ్చి అంతర్ధానమయ్యారు. త్యాగయ్య ఆ యతిని నారదునిగా గుర్తించి భైరవ రాగంలో "రాజిల్లు వీణ కల్గు గురు రాయ" , కానడ రాగంలో "శ్రీ నారద నాద సరసీరుహ", విజయశ్రీ రాగంలో "వర నారద నారాయణ"అనే కీర్తనలు రాశారు.

త్యాగరాజు తండ్రిఅనంతరం పరంపరాగతమైన శ్రీ రామ పంచాయతన విగ్రహాలను అతి భక్తి శ్రద్ధలతో పూజింపసాగారు. శ్రీ రామ కృష్ణానంద స్వామి ఉ

పదేశానుసారం రామ తారక మంత్రాన్ని తిరువయ్యారులోని పంచ నదీ శ్వరాలయంలో నిష్ఠగా రోజుకు లక్షా ఇరువైఅయిదు వేలు జపిస్తూ వారి 38 వ ఏళ్ళకి 96 కోట్ల రామ నామాన్ని పూర్తి చేశారట. అప్పుడు యుగ సంరక్షణార్థం విశ్వామిత్రునితో వెడలు రూపముతో శ్రీరాముడు లక్ష్మణ సమేతుడై దర్శనమిచ్చి తృటిలో అంతర్ధానమయ్యారు. అప్పుడు ఆనంద పారవశ్యంలో త్యాగయ్య అఠణా రాగంలో “ఏల నీ దయ రాదు పరాకు జేసేవేలా” అనే కృతిని ఆశువుగా గానం చేశారు. ఈ కృతిలో వర్ణింపబడిన రూపంలో అనేకసార్లు దర్శించినట్లు ఇతర కృతులలో వ్యక్త పరిచారు. మధ్యమావతి రాగంలో “అలకలల్లాడగ గని ఆ రాణ్ముని ఎటు పొంగెనో”, యదుకుల కాంభోజి రాగంలో “శ్రీ రామ జయరామ” మొదలైనవి తారక మంత్ర సిద్ధి కలిగి రామ దర్శనం అయినది మొదలు త్యాగయ్య అనేక కృతులను శర పరంపరంగా రచించారు. వాల్మీకి రచించిన 24000 శ్లోకాలవలె 24000 కీర్తనలు పాడారు. భక్తి పారవశ్యంగా పాడిన కీర్తనలు శిష్యులు శ్రీ వాలాజీ పేట వెంకట రమణ భాగవతులు మొదలైనవారు వాటిని గ్రంధస్తం చేసినట్టు తెలుస్తుంది. శిష్య పరంపర ద్వారా మనకి వారి రచనలు అందాయి.

త్యాగయ్య తంబూరా, చిరుతలు చేత పట్టుకొని మృదంగాది వాద్యాలతో శిష్యులతో ఊర్లో ఉంఛవృత్తి చేస్తూ కీర్తనలు గానం చేస్తూ దొరికిన సంభారాలతో శిష్యులను, తన సంసారాన్నీ పోషించేవారు. శ్రీ త్యాగరాజు సంగీత, సాహిత్య, వేద, పురాణ,ఇతిహాస, జోతీష్య గణిత శాస్త్రాలలో పాండిత్యం కలిగిన ప్రతిభావంతులు. తన విద్యను భగవదర్పితంగానే ఉపయోగించారు. తంజావూరు శరభోజీ తన కొలువుకు సన్మానితునిగా ఆహ్వానించగా కల్యాణి రాగంలో “నిధి చాలా సుఖమా రాముని సన్నిధి సుఖమా” అని పాడుకున్నారు. అన్నగారు జపేశయ్య తమ్మునిపై కోపంతో రామ పంచాయతం తీసి కావేరీలో పడవేయగా నిశ్చల భక్తితో తోడి రాగంలో “ఎందు దాగినాడో” అనే కృతిని, రాముడు స్వప్నంలో కనబడి కావేరీ తీరంలో వెతకమని చెప్పగా “హరి నేనెందుకు వెతుకుదురా” అని, కావేరీ తీరంలో విగ్రహాలు దొరకగానే “కనుగొంటిని శ్రీ రాముని నేడు” అని, అసావేరీ రాగంలో “రార మాయింటిదాకా” అని పాడుకున్నారు.

కాంచీపుర మఠాధి పతులు శ్రీ ఉపనిషద్ బ్రహేంద్రస్వామి కంచి రమ్మని కోరగా శిష్యులతో యాత్రకై బయలుదేరి అనేక క్షేత్రాలు దర్శిస్తూ అక్కడి దేవతలపై అనేక అనుభవాలు, అనుభూతులకు లోనయ్యారు. తిరువత్తియూర్ లోని ‘త్రిపుర సుందరీ’ అమ్మవారిపై తిరువత్తియూర్ పంచరత్నాలు రాశారు. వాటిలో శుద్ధ సావేరిలో “దరిని తెలుసుకుంటి” అనే కృతి బహుళ ప్రాచుర్యం పొందినది. సుందేశ మొదలియార్

ఆహ్వానంపై 'కోవూరు' వెళ్ళి అక్కడ సుందరేశ్వరునిపై కోవూరు పంచరత్నాలు రాశారు. అందులో పంతువరాళి రాగంలో "శంభో మహాదేవ" అనే కృతి బహుళ ప్రాచుర్యం పొందినది. తిరుపతిలో వెంకటేశ్వరుని దర్శనానికి తెర అడ్డు వుండటం చూసి "తెర తీయగ రాదా నాలోని తిరుపతి వేంకట మదమత్సరమను" అను గౌళ పంతు రాగంలో పాడారు. శ్రీ రంగంలో రంగనాథ స్వామిపై శ్రీ రంగ పంచరత్నాలు రాశారు. వాటిలో కాంభోజి రాగంలో "ఓ రంగ సాయి" చాలాప్రఖ్యాతమైన రచన. లాల్‌గుడి (తపస్తీర్థం) లో దేవి 'శ్రీమతి'పై లాల్‌గుడి రచనలు రాశారు. అందులో భైరవి రాగంలో "లలితే శ్రీ ప్రవృద్ధే" అనే కృతి చాలా ముఖ్యమైనది. తిరువాన్కూర్ సంస్థానంలో గోవింద మారార్ అనే మహావిద్వాంసుడు షట్కాల పల్లవి పాడగా ఆనందించి త్యాగయ్య శ్రీ రంగంలో "ఎందరో మహానుభావులు అందరికీ వందనములు" అని పాడారు. ఈ కృతితోపాటు ఇంకా నాలుగు రచనలు కలిపి పంచరత్న కీర్తనలుగా దేశ విదేశాలలోకూడా త్యాగరాజ ఆరాధన రోజు గోష్ఠిగానం చేరటం పరిపాటు. ఈ విధంగా శ్రీ త్యాగరాజు జీవితాంతం రామ భక్తితో కీర్తనలు పాడుతూ కాలం గడుపుతుండగా పరాభవ సంవత్సరం పుష్య శుద్ధ ఏకాదశి రాత్రి రామ సాక్షాత్కారం పొందారు. ఆనందంతో శహన రాగంలో "గిరిపై నెలకొన్న" అనే కృతిలో పది పూటలో కరుణిస్తానని చెప్పినట్లుగా పాడుకుని అందరితో పుణ్య బహుళ పంచమినాడు వింత జరుగుతుందని చెప్పి పూర్ణిమరోజు ఆపత్ సన్యాసం తీసుకున్నారు. పుష్య బహుళ పంచమినాడు ఉదయం శ్రీరామ ఆరాధనానంతరం శ్రీరామ తారక మంత్రోచ్చారణ అందరినీ విడువక చేయుమని మనోహరి రాగంలో "పరితాపముగని ఆడిన పలుకుల మరచితివో" అని, ధన్యాసి రాగంలో "శ్యామ సుందరాంగ సకల శక్తి నీవేరా" అని ప్రార్థిస్తూ పర బ్రహ్మ సరూపుడు తన ఇష్ట దైవమైన రాముని "నేను నీవు వేరుకాదే - నీలో నన్నూ చేర్చుకో" అని ప్రార్థించి చిన్ముద్ర ధరించి యుండగా కపాలం విచ్ఛిన్నంఅయి, కపాలం నుంచి ఒక జ్యోతి రాముని విగ్రహంలో కలసిపోయింది. అనంతరం త్యాగరాజ స్వామి శరీరాన్ని కావేరీ నది ఒడ్డున సమాది చేసి ప్రతి ఏటా పుష్య బహుళ పంచమికి ఆరాధన చేస్తున్నారు.

త్యాగరాజ స్వామి రచనలలో భగవత్ సుతులే కాక మానసిక బోధలు, సామాజిక పరమైన అంశాలు అనే ఇతి వృత్తాలు కనిపిస్తాయి. ప్రసిద్ధ రాగాలేకాక వివాది రాగాలు, అపూర్వ రాగాలలోకూడా రచనలు చేశారు. ధాతు, మాతు రచనాదక్షులు. కృతి రచనలో వీరు స్పృశించని అంశం లేదు. దురిత కాల, చౌక కాల, మద్యమ కాల కృతులు, దేశాది, మద్యాది తాళాలలో చేశారు. నౌకా చరిత్ర, ప్రహ్లాద

భక్త విజయం, రామ విజయం అనే గేయ నాటకాలు రాశారు. వీటిలో మూడవది అలభ్యం. చందోబద్దంగా, సులభంగా, అర్దమయేరీతిలో వీరిరచనలు వుంటాయి. కృతిలో "సంగతి" అనే అంశాన్ని ప్రారంభించినవారు శ్రీ త్యాగయ్య. ఈనాటి సంగీత ఉన్నతికి శ్రీ త్యాగరాజస్వామి ప్రధాన కారకులు. వీరి పూర్వీకులు తెలుగు దేశస్తులు కావడం వల్ల వీరు పుట్టి పెరిగినది తమిళ దేశంలో అయినా రచనలన్నీ తెలుగులోనే రాశారు. అందుకు తెలుగువారు అదృష్టవంతులుగా భావించవచ్చు.

**నగుమోము - అభేరి - ఆది - త్యాగరాజు**

ప॥ నగుమోము గనలేని నాజాలి తెలిసి
నను బ్రోవగ రాదా శ్రీ రఘువర ॥నగుమోము॥

అ.ప॥ నగరాజ ధరణీదు పరివారులెల్ల
జాగి బోధన జేసే వారలు గారె
అటులుందుదురే ॥నీనగు మోము॥

చ॥ ఖగరాజు నీ ఆనతి వేగ జనలేదు
గగనానికి ఇలకు బహు దూరంబనినాడో
జగమేలే పరమాత్మ ఎవరీతో మొరలిదుదు
వగజూపకు తాళను నన్నేలుకోరా త్యాగరాజనుత ॥నీనగుమోము॥

**8. తరిగొండ వెంగమాంబ:**

తిరుపతికి 100 మైళ్ళ దూరంలో తరిగొండ అనే గ్రామంలో నందివర శాణీయులు వశిష్ట గోత్రులు అయిన కానాళ్ళ కృష్ణమాచార్యులు, మంగమాంబ దంపతులకు శ్రీ వెంకటేశ్వరుని వర ప్రసాదిగా జన్మించిన తరిగొండ వెంగమాంబ శ్రీ త్యాగరాజస్వామికి ఇంచుమించు సమకాలీనులు. ఈమెకు చిన్ననాడే వివాహం చేయగా అనతి కాలంలోనే భర్తృహీన అయ్యారు. చిన్నప్పటి నుంచి ఆధ్యాత్మిక చింతన భగవద్భక్తి ఉన్న వెంగమాంబ భర్త గతించిన అనంతరం వైరాగ్యం పెరిగింది. తండ్రి ఈమెకు శ్రీ రూపావతారం సుబ్రహ్మణ్య శాస్త్రిగారివద్ద బ్రహ్మవిద్యోపదేశం చేయించారు. అష్టాంగ యోగ విధానం, మంత్రోపదేశం తీసుకున్న అనతి కాలంలోనే వెంగమాంబ వాటి తాలూకు సిద్ధి పొందారు. యోగినిగా మారారు. సమాజం దృష్టిలో ఈమె వితంతువైనా భగవంతుని దృష్టిలో తాను సువాసినిగా శ్రీ వేంకటేశ్వరుడే తన భర్తగా భావించి సువాసినిగానే ఉండసాగారు. పీఠాధిపతులు సహితం ముందు ప్రశ్నించినా తర్వాత ఆమె శక్తిని చూసి ప్రహ్లాదాంశంతో జన్మించిన కారణ జన్మురాలని గ్రహించారు. వెంగమాంబ తాను జన్మించిన తరికొండ గ్రామంలో వేంచేసిఉన్న నృసింహ స్వామికి తిరుమలలో వేంచేసిఉన్న వెంకటేశ్వరునితో

అబేధం అనే భావనతో ఇద్దరిని ఒకరుగానే భావించి సేవించారు. అన్నమాచార్యుని తర్వాత విష్ణు సాహిత్యాన్ని రాసిలో వాసిలో అందించిన మహా కవయిత్రిగా, వాగ్గేయకారిణిగా తరిగొండ వెంగమాంబ వెలుగొందారు. ఈమె జనన విశేషం అన్నమాచార్యుని జయంతి ఒకరోజు ముందుగా వచ్చే నృసింహ జయంతిరోజు ఈమె జన్మించారు. ఈమె తరికొండ నుండి తిరుమలచేరి మహంతుల సహాయంతో అక్కడే ఉండి తపస్సుచేస్తూ, స్వామి సేవచేస్తూ ఉండిపోయారు. వేంకటేశ్వరునికి అదృశ్యరూపంలో వెళ్ళి చిట్టచివర హారతి ఇచ్చివచ్చేవారట. ఆ సంప్రదాయం ఇప్పటికీ ఆలయంలో కొనసాగుతుంది. వెంగమాంబ ఇచ్చిన హారతి పళ్ళెంలోనే ఈనాటికీ ఆవిడ పేరుతో చిట్ట చివరి హారతి ఇస్తారు. ఈవిడ తెలుగు మీరగా, భక్త పోతనతో సమానమైన భక్తి సాహిత్యాన్ని అందించారు. యక్షగానాలు, శతకాలు, ద్విపదలు, తత్త్వ సంబంధమైన గేయాలు, వేదాంత గీతాలు రచించిన మహా కవయిత్రి మాతృ శ్రీ తరికొండ వెంగమాంబ. ఈమెకు యోగసిద్ధి కలిగిన అనంతరం ఆకాశంలోకి చూస్తుండగా కొన్ని అక్షరాల వరుసలు వచ్చి ఈమె ముఖంలో ప్రవేశించినట్లు అనుభూతి కలిగి అప్పటి నుండి రచనలు ప్రారంభించినట్లు తెలుస్తుంది. ఈమె రచనలలో 'శ్రీవేంకటాచల మహత్మ్యం' అనే బృహత్ కావ్యం, 'తరికొండ నృసింహ శతకం', 'శ్రీవేంకటేశ్వర కృష్ణమంజరి', 'రమా పరిణయం' అనే ద్విపద కావ్యం, 'బాలకృష్ణ నాటకం' అనే యక్షగానం, 'చెంచు నాటకం' అనే యక్షగానం, 'అష్టాంగ యోగ సారం' అనే ద్విపద కావ్యం, 'రుక్మిణీ నాటకం' అనే యక్షగానం, 'గోపికా నాటకం' అనే యక్షగానం, 'శ్రీ భాగవతం'అనే ద్విపద కావ్యం, 'జలక్రీడా విలాసం' అను యక్షగానం రాశారు. తన రచనలన్నింటినీ తరికొండ లక్ష్మీ నృసింహునికి, తిరుపతి వేంకటేశ్వరునికి అంకితమిచ్చారు. ఆశువుగా పద్యాలు, శ్లోకాలు చెప్పేవారు. వాటిలో కొన్ని లభ్యమయ్యాయి. రచనలు చేసేటప్పుడు పూర్వ కవులను స్తుతించే సంప్రదాయాన్ని పాటిస్తూ వెంగమాంబ అన్నమాచార్యుని 'వరలబ్దమన్నమాచార్యునికి' అని స్తుతించారు. 1817 సం॥ ఈశ్వర నామ సంవత్సర శ్రావణ శుద్ధ నవమినాడు ఈమె సజీవ సమాధి ద్వారా పరమేశ్వరునిలో ఐక్యం అయ్యారు. ఆవిడ బృందావనం తిరుమలలో ఇప్పటికీ దర్శనీయ స్థలం. తిరుమల తిరుపతి దేవస్థానం 'తరికొండ వెంగమాంబ' ప్రాజెక్టు ద్వారా ఈమె రచనలు ప్రచారం చేస్తున్నారు.

**9. శ్రీతూము నరసింహదాసు :**

గుంటూరు మండలంలోని పొన్నూరు గ్రామంలో పరాశర గోత్రీకులు, గొల్గొండ వ్యాపారులైన శ్రీ అప్పయ్య, వేంకమాంబ దంపతులకు 1790 వ సం॥లో శ్రీ తూము

నరసింహదాసు జన్మించారు. తండ్రి అప్పయ్య సంగీత సాహిత్యాలలో ఆరితేరిన వారు గావడం వల్ల దాసుగారు చిన్నతనంలోనే సంస్కృతాంధ్ర భాషలలో, సంగీత విద్యలలో పాండిత్యాన్ని సంపాదించారు. మధురమైన శృంగార కీర్తనలు రచించి శ్రీరాముని కీర్తించేవారు. ఇరవై సంవత్సరాల ప్రాయంలోనే ప్రభుత్వోద్యోగం రామసేవకు ప్రతిబంధకమని అది విరమించి ఇంట్లోనే పట్టాభిరాముని ఆరాధనలో సంకీర్తనతో కాలం గడుపుతూండేవారు. 'భజన చేసే విధము తెలియండి' అని భక్తి మార్గాన్ని ప్రబోధిస్తూ 'శ్రీరామ సహాయ మెన్నటికో' భక్తకామని దయనపై గలుగుటెన్నటికో అని ప్రాధేయపడుతూ కీర్తించారు. ప్రతి చైత్రశుద్ధ పాద్యమి నుంచి నవమి వరకు శ్రీరామ కల్యాణం, ఉత్సవాలు చేస్తుండేవారు. ఒకనాడు సీతాలక్ష్మణ సహితుడైన శ్రీరామచంద్రుడు దాసుగారికి స్వప్నంలో కనిపించి 'భద్రాచలం వస్తే నీ కోరిక సిద్ధిస్తుందని చెప్పి అంతార్థానమయ్యాడు. 'దాశరథి తోడ సరియైన మేదే', 'రామ నామమే జీవనము', 'మనుజాధముల వేడవలెనా' అని మనస్సునకు బోధన చేసి, భద్రగిరికి ప్రయాణం అయ్యారు. ఘోరమైన అడవి మార్గంలో అనేక కష్టనష్టాలకు ఓర్చి కాలి నడకను పోతూ భద్రాది కనుచూపు మేరలో కనపడగానే 'అదిగో భద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి' అంటూ ఆనందాశ్రువులతో స్వామిని కీర్తించారు. రామ దర్శనం చేసిన ఆనందంతో రామ చంద్రా నేను నీకు బంటుననే ముద్ర దయచేయు మంటూ త్యాగరాజస్వామి వలె ప్రార్థించారు. అనంతరం పుణ్యక్షేత్ర పర్యటన చేయ సంకల్పించి 1919 సం॥లో బయలు దేరి అనేక పుణ్యక్షేత్రాలు దర్శిస్తూ అక్కడి దేవతలపై అనేక విధాల కీర్తనల పరంగా స్తుతించారు. తీర్థయాత్రానంతరం మరల భార్యాసమేతులై భద్రాద్రికి చేరి స్వామిని అనేక విధాల కీర్తిస్తూ కాలం గడుపుతూ ఉండగా ఆలయంలో స్వామి కైంకర్యాదులు సరిగా జరగటంలేదని చింతిస్తూండగా కలలో రామచంద్రమూర్తి వైష్ణవ రూపంలో కనిపించి నైజాం ప్రధాని, మహారాజు, బ్రాహ్మణులు అయిన చందూలాల్ మాధవ లాల్‌సేట్ అనే ఆయన్ని దర్శిస్తే పనులు సానుకూలం అవుతాయని చెప్పి, అలాగే వారికి కూడా స్వప్నం నాభక్తుడొకడు రాగలడు వాని కొర్కె నెరవేర్చుమని చెప్పగా వారు ఆనందంతో తారక మంత్రోపదేశం పొంది దాసుగారికి భద్రాద్రి, పాల్వంచ గ్రామాలు పరిపాలనకు, ఆలయ సర్వాధికారాలు ఫరమానాగా ఇచ్చి రాజా బిరుదుతో గౌరవించారు. అప్పటి నుంచి 'రాజాతూములక్ష్మీనృశింహదాసు' గా ఆలయ కార్యక్రమాలను అతి శ్రద్ధతో నిర్వహిస్తూ అనేక కీర్తనలు స్వామిపై చేశారు. వీరి శిష్యులైన వరదరామదాసుగారితో తీసుకొనిపోతానని చెప్పారుట. అలాగే వారు భద్రగిరి చేరి కొంతకాలం తర్వాత అసువులు బాయగా శ్రీనృసింహదాసు గారు శిష్యుని మృత

కళేబరాన్ని అలంకరించి సీతారామయ్య వైకుంఠమునకు బోవు చున్నాము అని కీర్తిస్తూ పడవలో గోదావరి మధ్యకు వెళ్ళి భద్రగిరి కోవెల విమానం మీద గల చక్రాన్ని దర్శించి 'కోదండపాణి అదుగో కోదండపాణి అదుగో, కోటి రవి ప్రభదీటు గొనిన కదు తేట గలుగు కిరీటముగల వాడదుగో ' అని కీర్తిస్తూ వరద రామదాసుగారి కళేబరాన్ని నదిలోకి త్రోసి వెంటనే దాసుగారు తానూ దూకారుట. అంత ఒక తేజస్సు లేచి ఆకాశంలోకి వెళ్ళడం అందరూ చూశారుట. ఈ విధంగా శ్రీ తూము నరసింహదాసు గారు శ్రీరామ భక్తిలో జీవితాన్ని శ్రీరామదాసు వలె కైంకర్యం చేశారు. వీరి రచనలు సుమారు 130కి పైన రామదాసు కీర్తనలను పోలి ఉంటాయి. ఇవి అన్ని కూడా భక్తి పూర్వక రసగుళికలు.

**వరాళి - ఆదితాళం**

ప॥ అదిగో భద్రాద్రి గౌతమి యిదిగో చూడండి

చ॥-1 ముదముతో సీతా ముదిత లక్ష్మణులు కలిసి కొలువగా రఘుపతి యుండెడి ॥అదిగో॥

చ॥-2 అనుపమానమై యతి సుందరమై దనరు చక్రమున ధగధగమెఱసెడి ॥అదిగో॥

చ॥-3 చారు స్వర్ణ ప్రాకార గోపు - ద్వారములను సుందరమై యుండెడి ॥అదిగో॥

చ॥-4 పొన్నన పొగడల పూపొదరిండ్లను - చెన్ను మీరగను శృంగారంబగు ॥అదిగో॥

చ॥-5 కలియుగమందున గల వైకుంఠము - నలరుచున్నది నయముగ మ్రొక్కుడి ॥అదిగో॥

చ॥-6 శ్రీకరమున నరసింహదాసునకు - ప్రాపై యుండెడి ప్రభువు నివాసము ॥అదిగో॥

### 10. కంచివేంకటాద్రిస్వామి :

1807 సం॥లో కంచి వరదరాజస్వామి భక్తుడైన శ్రీ వేంకటాద్రిస్వామి, వెంకయ్య, వెంకమ్మ దంపతులకు జన్మించారు. త్యాగరాజ స్వామికి సమకాలీనులైన ఈయన పరివ్రాజకాచార్యులు. త్యాగరాజస్వామికి సమకాలీనులైన ఈయనను పరిశ్రాజకాచార్యులు. త్యాగరాజస్వామి బ్రహ్మైక్యం పొందిన తరువాత వారిని సమాధి చేసేటపుడు అక్కడ కవి, పండిత వాగ్గేయకార సమూహంలో శ్రీ వేంకటాద్రిస్వామి కూడా వున్నారు. ఈయన కంచి వరద రాజస్వామి పైన, శ్రీరంగంలోని అళఘిర స్వామి పైనా, విష్ణుపరంగా అనేక సంకీర్తనలు భక్తితో గానం చేశారు. "హరినామ సంకీర్తనలు" పేరుతో 1888 సం॥లో విద్యా వివేక కళానిధి ముద్రాక్షర శాలలో ముద్రితమైన గుజిలీ ప్రతిలో 165 కీర్తనలున్నట్లుగా ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర ద్వారా తెలుస్తోంది. వీటిలో భక్తి పరమైన సంకీర్తనలు, హెచ్చరికలు, లాలి పాటలు, మంగళ హారతులు, భగవంతునితో భక్తుని సంభాషణలు, విష్ణులీలా స్తుతులు మొదలైన అనేక అంశాలతో కీర్తనలు ఉన్నాయి. త్యాగారాజాది సమకాలీనులు ఉపయోగించిన రాగాలను ఉపయోగించారు.

వేంకటాద్రిస్వామి కీర్తనలు అనే పేరుతో దక్షిణ దేశంలో, ఆంధ్రదేశంలో సంకీర్తనగా గోష్ఠిగానాల్లో బాగా ప్రచారంలో ఉన్నాయి.

ఉదా : కాంభోజి - అటతాళం

సుందర రాజుని చూచిన కన్నుల జూడ మరెవ్వరన
ఇందీవర శ్యామల కోమలాంగుడే ఇందిరా హృదయారవింద వాసుడైన
ముద్దు పదములందు మువ్వలు గదలగ దిద్దిన కస్తురి తిలికము జారంగ
నిద్దంపు చెక్కిళ్ళు నిగనిగ మెరయగ పద్దు లీడేర్పెడు పరమ పురుషుడైన

మహాభక్తులు, మహా వాగ్గేయకారుల వలె ఈ యోగి వర్యుడుకూడా తమ చరమకాలం ముందే తెలిసికొని ఇచ్ఛా మరణం పొందిన సిద్ధుడు.

**11. చెయ్యూరి చెంగల్వరాయ శాస్త్రి :**

1810 వ సం ॥ లో చెంగల్పట్టు జిల్లాలో పేరుంపాడు గ్రామంలో శ్రీ చెంగల్వరాయ శాస్త్రి జన్మించారు. ఇంటి పేరు మర్పెద్ది వారు. వీరు సంగీతం, భరతనాట్యంలలోనేకాక సంస్కృతాంధ్ర భాషలలోకూడా పాండిత్యం సంపాదించారు. తెలుగు, సంస్కృత భాషలలో అనేక కీర్తనలు, పదాలు, యక్షగానాలు, పద్య కావ్యాలు రచించారు. చెయ్యూరి జమీందారు "పెరియ కాళప్ప" ఆహ్వానంపై స్వగ్రామం వదలి చెయ్యూరులో స్థిరపడడంవల్ల చెయ్యూరి చెంగల్వరాయ శాస్త్రిగా ప్రసిద్ధి చెందారు. త్యాగరాజస్వామి సిద్ధి పొందేందుకు ఒక దశాబ్దం ముందు నుండి వీరి సంగీత, సాహిత్య రచనా వ్యాసంగం ప్రారంభమైనది. చెయ్యూరులోని ముక్తాంబా దేవి భక్తులు. ముద్దు కుమార శతకంతోపాటు వేయి కృతులు రచించారు. వాటిలో 320 కంచి కామాక్షిపైన, 240 మధుర మీనాక్షిపైన, నూరుకు పైగా వెంకటేశ్వర స్వామి పైన కృతులు వ్రాశారు. వీటిలో మధ్యమ కాల సాహిత్యం, లలితమైన పలుకు నుడికారం, మాధుర్యం కనిపిస్తాయి. తమిళంలో కూడా కొన్ని రచనలు చేశారు. వీరి కృతులలో యదుకుల కాంభోజి రాగంలో 'లలితేమాం పాహి' బహుళ ప్రచారమైన రచన. శాస్త్రిగారి రచనలలో విశేషం సంగీతం ధారా ప్రవాహంగా ఉండి భక్తిరసం నిండి ఉంటుంది. పూర్ణ చంద్రిక, యమున్, కల్యాణి వంటి ప్రౌఢమైన రాగాలలో అంత్యప్రాస, అను ప్రాస మొదలైన చంధోరీతులు కనిపిస్తాయి. కొన్ని సులభ కీర్తనలు, కొన్ని క్లిష్టమైన కీర్తనలు, దేవాలయ నిత్యోత్సవ కీర్తనలు, కొన్ని పెళ్ళి పాటలు కూడా వ్రాశారు. కృతులు, శబ్దాలేకాక సుందరేశ్వర విలాసమనే తెలుగు యక్షగానం, చారు లీలా విలాసమనే తెలుగు పద్య ప్రబంధం రచించిన శ్రీ చెంగల్వ రాయ శాస్త్రి చిత్ర కవిత్వంలో, బంధ కవితా రీతులలో కూడా సమర్థులు. చెయ్యూరులోని కందస్వామి ఆలయంలో అక్కడి

సామాన్య ప్రజలకు ఆకర్షణీయంగా తమిళ సంభాషణలు, తెలుగు దరువులతో వల్లీ నాటకంలోని యక్ష గానాన్ని మెరుగులు దిద్ది ఉత్సవ సమయాలలో ప్రదర్శించే విధంగా చేశారు. వీరి కృతులలో స్వనామ ముద్ర కనిపిస్తుంది. శాస్త్రిగారు రచించిన శుద్ధ స్వరాక్షర కంద పద్యం

"సామ ప సగరిమ  పస గని గా మనిదనిగాని మ దని గని నిరి గ దా
నీ మ  మ మరి సరి  పని గని పా మరి పగమాని  గిని పనిదాదనిదా ..."

అలాగే సుందరేశ్వర విలాసంలో మీనాక్షీ సుందరేశ్వరుల శృంగార విలాసానికి సంబంధించిన మీనాక్షీ దేవి దిగంతాలకు జైత్ర యాత్రకై వెళ్ళినప్పటి దరువు భైరవి రాగం, ఆది తాళంలో

"దిగంతములు జయింప మీనాక్షీ దేవి వెడలె
జూడరె చెలులారా దగద్ధగిత కేతనము వెలుంగను
జగంబులకును సుఖంబు లొసంగును..."

## పార్థ సారథి

**రాగం : యదుకుల కాంభోజి          తాళం : చాపు**

**ఆ : సరిమపదస          అ : సనిదపమగరి**

**పల్లవి :**

సా , రి మ పా ॥ ; పదా. దప పమ ॥ ప దా సపా,॥ పమమాగా గరిరీ॥
పా– ర్థ –  సా ॥  –  –  ర – ని– ॥ భ జియిం...॥ చ . ని . స . ర ॥
రి పా ప మ గా॥  గ రి రి రి పమగ॥ రిగా..సా;॥ ,;;;; ॥
ప శు వు . ల  ॥ బ్రతు  . కే . . . ॥ ల . . ...॥ .....॥ పార్థ॥

అ॥ప॥  పా,దాసా॥ ...దారీ॥ సా,నీదా॥ దనిదపా;॥
అ.ర్థమే ॥ ...భుక్తి॥ ము.క్తియు॥ గుణ.నీ.॥
,,మమామా॥ పా,మపదా॥ పదాదసాపా;॥ పమగారీ రిగసా॥
..వ్యర్థము ॥ గా. కా.. ॥ ల.ము.పో. ॥ నా.  . . టి. . ॥పార్థ॥

చరణములు :

సకలవే దశాస్త్ర.ములను తెలిసి సాధుయోగ సముదాయమున కలసి
ప్రకటమైన భక్తిచేతనే బలసి పాశబంధముల కోయగ వలసి॥పార్థ॥

## 12. తచ్చూరి సింగరాచార్యులు :

తచ్చూరి పెద సింగరాచార్యులు మరియు చిన సింగరాచార్యులు అన్నదమ్ములు. వీరు మద్రాసు వాస్తవ్యులైనప్పటికీ విజయనగరం ఆనంద గజపతి మహారాజు ఆస్థానంలోనే వుండేవారు. 1824 వ సం॥ నుంచి 1902 వసం॥ వరకు జీవించిన ఆంధ్ర వాగ్గేయ కారులు. పెద సింగరాచార్యులు సుబ్బరామ దీక్షితులవారి శిష్యులు. ఉభయ భాషా ప్రవీణులు, లక్ష్య, లక్షణ విద్వాంసులు. సుబ్బరామ దీక్షితులు వీరిని తమ సమకాలీనులని ప్రశంసించారు. తోడి భైరవి, కాంభోజి, శంకరాభరణం కల్యాణి, బిలహరి, నాటకురంజి, ఆనంద భైరవి మొదలైన రాగాలలో 50కి పైగా భక్తి పరమైన కీర్తనలు, జావళీలు రాశారు. మద్రాసు తిరువల్లిక్కేణి నివాసులైన శ్రీ రామానుజాచార్యులు సమకూర్చిన 'సర్వార్థ సార సంగ్రహమ'నే గ్రంథాన్ని పరిష్కరించారు. చిన్నవారైన అళహ సింగరాచార్యులవారు అన్నగారి పర్యవేక్షణలో గాయక లోచనం, గాన మంజరి, గాయక పారిజాతం, గాయక సిద్దాంజనం, గానేందు శేఖరం మొదలైన సంగీత శాస్త్ర గ్రంథాలలో తమ కీర్తనలు, జావళీలే కాక అనేక మంది ప్రాచీన, మధ్య యుగ, ఆధునిక వాగ్గేయకారుల వర్ణాలు, కీర్తనలు, జావళీలు, పదాలు, స్వర జతులు మొదలైన అనేక సంగీత రచనలను ఉదహరిస్తూ, శాస్త్ర సంబంధమైన అనేక విషయాలను చేర్చారు. ఈ సోదరులిద్దరు ముత్తుస్వామి దీక్షితులవావలె పాశ్చాత్య బ్యాండు బాణీలో స్వర రచనలు చేసి భగవన్నామ బిరుదావళితో గేయాలు రాశారు. సర్వార్థ సార సంగ్రహంలోని సరళి, జంటలు, అలంకారాలకు సరిపడే సాహిత్య రచనలు రాశారు.

**శ్రీమణి రాగము - త్రిపుటతాళము**

సా - సరిగపాగరి - గరిసనిధసస- ధసరిగరిసరి - గప
శ్రీ - జగంనాఅధ - నఅధవినెఒద - కమలనఅఅభ - విదు
గరిసా - సారిగపగరి- గ పధపగరిరి - సనిధపధసస - సరి
లుగేగే - కైశికి ఇస్వర - యితరశుద్ధ - అఅహ - మని
గగపపధ- ధనిధ పధసని - పధసనిధసని - దధపధ పప ధ - ద
అఅర్జిత - అవరొఒఒ ఒహ - మవఅఅఅర్జిత - సఅగ్రహంన్యఅ -
సనిధప దధప - గరి సప గరిస - రిగ ప గారి స - రి గ
స అఅఅంశ - త్రిపుటయుఉఉక్త - రఅత్నఅ అంగి - మ్యెఅ
రిగరిసని - ధసరి సని ధస - సరిగపధస స - సనిధపగరి
స -ఆళజనిత - శ్రీఇమణిరఅగ - మవధఅఅరయ - శ్రిఇఇరఅఅమ -
సరిగరిరిరి ॥
నమొనమొనొ ॥

### కన్నడబంగాళ - త్రిపుట (14)

సా - సరిసరిమగమ - దధ పపమగరి - సధపమధపధ -
ఆ - రెఎరెనవనిఇ - తచొౌఒఒఒర - గొౌఒపి కఅఅ -
సరిమగరిసా - రిరిసరిసధప - మధపదాధప - ధాసధరిరి స -
రిరిమ అఅరుఉరె - ఆంంంతర - గఅఅధాఅర - కాకలిఇస్వర - యితర దుగ
రిస- సాసరిమగమ - ధపధపగరి - ససరిరిమగమ - ధప
ఉఉద్ధ - ఆ అరొౌఒఒహా - నివఅర్జవఅక్ర - అవరొౌఒఒహా - నిప
మధపధస - సాధసాధప -మధపధసధవ - ధససదధపమ -
అఅర్జిత - సాగ్రహంన్యఅ - సఅఅఅఅంశ - త్రిపుటయుఉఉక్త -
ధా పమాపధప - దధపమగరిస - రిరిసరిసధప - మధపధససస -
మాయమఅళవ - గౌఉళమెఎఎళ - జనితకనడ -బంంగఅఅళ - దిరి
మమ గరి - సరిమగమధప - ధసధపమగరి - సరిమగరి ॥
అఅఅఅగ - మవధఅఅరయ - శ్రీఇఇరఅఅమ - నమొన మొఒ ॥

**13. వీణ పెదగురాచార్యులు :**

వీరి చరిత్ర వివరాలు అలభ్యం. కాని విజయనగర ఆస్థాన విద్వాంసులని తెలుస్తోంది. కొన్ని కీర్తనలు వ్రాసిన వాగ్గేయకారులు. 18వ శతాబ్దం చివర జీవించిన విఖ్యాతమైణిక విద్వాంసులు తమిళదేశంతో తన వాద్యాన్ని ప్రదర్శించి, పాశ్చాత్యులను కూడా మెప్పించిన మహా విద్వాంసులు షట్కాల వీణ వెంకటరమణదాసు గురాచార్యుల మునిమనుమడు.

**14. శ్రీ దుర్వాసుల సూర్యనారాయణ సోమయాజులు :**

శ్రీ సూర్యనారాయణ సోమయాజులు గారు గొప్ప వైణికులు. 1842 -1896 ప్రాంతంలోని వారు. ఆనందగజపతి మహారాజు ఆస్థాన విద్వాంసులుగా, మహారాజు గారికి సంగీత విద్యా గురువుగా ఉంటూ ఆనందగజపతి గారి తండ్రి శ్రీ విజయరామ గజపతి మహారాజు గారిపై సుమారు 20 గీతాలు, 15 స్వరజతులు రచించి వారి మన్ననలకు పాత్రులైన వాగ్గేయ కారులు. వీణావాదనలో మహత్తరమైన పాండిత్యం కలిగి సితార్ మొదలైన 21 తానాలకు అద్భుతంగా ప్రదర్శించగల సమర్థులు. పూసపాటి వంశస్థులు పొందిన విజయాలను వర్ణిస్తూ 72 మేళకర్తరాగాలలో కృతిని రాశారు. శ్రీ ఆనంద గజపతి మహారాజుపై అనేక స్వరజతులు, జావళీలు, పదాలు రాసి వారికి అంకితమిచ్చారు. వీరి రచనలలో ఆనందభైరవి రాగంలో "ఎందుకీ తొందర" అనే పదం మిక్కిలి ప్రచారంలో ఉంది. శ్రీ ఆనందగజపతి మహారాజు వారి తండ్రి శ్రీ

విజయ రామగజపతి మహారాజుల ప్రోత్సాహంతో వీరు శ్రీ వీణ వెంకట రమణ దాసు గారు ఉత్తర దేశ సంగీత వాద్యమైన 'సితార్' వాద్యంలోని మెళకువలు గ్రహించి కర్ణాటక సంగీత బాణీతో మేళవింప చేసి ప్రత్యేకమైన బాణీగా మలచినట్లు అదే 'విజయనగర బాణీ' అని తెలుస్తోంది.

**ఆనంద భైరవి రాగం - మిశ్ర చాపు**

ప॥ ఎందుకీ తొందర - సుందరాకారనీ
పొందుగూడెద తాళరా

అ॥ప॥ సంధ్యవేళలో మావారెందరు తెలివిగా
నుందు రిచ్చోలను పొందు జరుగదు వేరే
మందిరమునకే నేవచ్చెద పందిరీకల్ పట్టెమంచము
నందు రడి సుఖమొంద జేసెద అందముగ కౌగిట చేర్చి

చ॥ వెంట దిరుగకురా నీ వెంటనే వచ్చెద
నంటే నమ్మ వదేమిరా
చంటిపై చైవేసి సరసోక్తు లాడేవు
కంఠ సూత్రపు మగని కంటబడిన తంట
ఇంటిలో తగదుర నిన్ను ఏమనంటిని మనసునొచ్చెను
జంటనంటెద ఘడియలో పడ కింటికిదో ఇదిగో జనుమా

## 15. మహాకవి దాసు శ్రీరాములు :

శ్రీరాములుగారు 1846 వ సం॥ లో జన్మించారు. ఆంధ్ర సంగీత సాహిత్య వికాస చరిత్రలోను, సంఘాభ్యుదయ చరిత్రలోనూ 19 వ శతాబ్ద చివరలో ప్రధాన పాత్ర వహించిన యుగ పురుషుల కోవకు చెందిన వారు శ్రీదాసు శ్రీరాములుగారు. వీరుశ్రీకందుకూరి వీరేశలింగం పంతులుగారి సమకాలీనులు. కృష్ణా జిల్లా కైకలూరు తాలూకాకు చెందిన కూరాడ గ్రామంలో కామాంచా కన్నయ్య నోబెల్ కళాశాలలో ఆంగ్ల విద్య, నూజివీడు సంస్థానంలో మాడ భూషి వెంకటాచార్యుల సాహచర్యములోను, అకిరి పల్లిలో సంస్కృత విద్యా పీఠంలోను సంస్కృత భాష అభ్యసించినట్లు తెలుస్తుంది. వీరి జీవితంలో స్ఫూర్తి కలిగించే అంశం 'దేవీ భాగవత' గ్రంధ పఠనం', తర్వాత వీరు బందరులో 'జయ జయ సోమలింగ' అనే రచన చేశారు. వీరు 14 ఏళ్ళ ప్రాయంలో 'శత్ర జితవిలాసం' అనే జానపద సంగీతానికి సంబంధించిన పుస్తకం వ్రాశారు. నూజివీడు దగ్గరలోని ఆకిరి పల్లి గ్రామం చేరి అక్కడ 10 సం॥ లు వుండి సంస్కృత

సాహిత్యంపై పట్టు సాధించారు. ఆకిరి పల్లి గ్రామం వేద పాఠశాలకు ప్రసిద్ధి. తర్వాత వీరు ఇక్కడ జోతిష్య అష్టావధాన వ్యస్తాక్షరిగా పేరు పొందారు. 1872 వ సం॥నుండి 1874 వ సం॥ వరకు గుడివాడలో టీచరుగా పనిచేశారు. తర్వాత ఒక సంవత్సరం కౌతారం గ్రామములో టీచరుగా చేస్తూ ఆంగ్ల విద్యపై పట్టు సాధించారు. ఆ సమయంలో 'వేదాచల మాహత్మ్యం', 'కృష్ణార్జున సమరం' అనే పద్య రచనలు చేశారు. 1875 వ సం॥ లో దోకిపర్రు అనే గ్రామం వచ్చి అక్కడొక పాఠశాల ప్రారంభించారు. అక్కడ ప్లీడరు పరీక్ష పూర్తిచేసి 'లా' ప్రాక్టీసు ప్రారంభించారు. కొన్నేళ్ల తరువాత బందరుకు మకాం మార్చి గొప్ప 'అడ్వకేట్'గా పేరు పొందారు. అనంతరం ఫస్ట్‌గ్రేడ్ ప్లీడరు పరీక్ష ఉత్తీర్ణులై ఏలూరులో స్థిరపడ్డారు.

1980 వ సం॥ లో తెలుగులో అనేక నాటకాలు రచించారు. 'అభినయ దర్పణం' అనే నృత్యానికి సంబంధించిన గ్రంథం రచించారు. వీరు ఏలూరులో ఒక సంగీత పాఠశాల ప్రారంభించారు. 1892 వ సం॥ లో తెలుగునాడు అనే గ్రంథం వ్రాసి అందులో తెలుగు జాతిలో గల అనేక జాతులను ఉద్దేసించి రచించారు. సామాజిక సమస్యలపై, స్త్రీల సమస్యలపై దృష్టి సారించి అనేక రచనలు చేసి వాటిని హరికథల రూపంలో ప్రదర్శింప చేశారు. శ్రీరాములుగారు దేవీ భాగవతమందు ఆరు వేల పద్యాలు ఆరు నెలల కాలంలో వ్రాశారు.

**దాసు శ్రీరాములుగారు రచించిన గ్రంథాలు :**

ఆచార నిరుక్తి, దురాశ పిశాచ రంజని, ఆంధ్ర వీధి దర్పణం, మనో లక్ష్మీ విలాస నాటకం, అచ్చ తెలుగు అభిజ్ఞాన శాకుంతలం, రత్నావళి, మారుతీ మాధవం, మాళవికాగ్ని మిత్రం, ముద్రా రాక్షసం, ఉత్తర రామ చరిత్ర, మహావీర చరిత్ర, కురంగ గౌరీ చరిత్ర, మంజరీ మధుకరీయం, తర్క కౌముది, అభినయ గద్య ప్రబంధం, సాత్రాజితీ విలాసం, వేదాచల మాహత్మ్యం, కృష్ణార్జున సమరం, లక్షణ విలాసం, ఆంధ్ర దేవీ భాగవతం, భృంగ రాజ మహిమ ఇవేకాక చిలకల కొలికి శతకం, సోమలింగేశ్వర శతకం, ముద్దుగుమ్మ శతకం, చిక్కట్ల దండ శతకం, సూర్య శతకం, కామాక్షీ శతకం అనే శతకాలు వ్రాశారు.

శ్రీరాములు గారు ఆశువుగా ఆరు నెలల్లో తెనిగించిన 'ఆంధ్ర దేవీ భాగవతం' ఒక ప్రతేక సాహిత్య కావ్యం. వీరిని 'ఆశుకవి సింహులు' అని పిలిచేవారు.

అనేక పదాలు, జావళీలు, కృతులు, వ్రాసిన. వీరి రచనలు 'దాసు రామ' అనే ముద్రను కలిగి వుంటాయి. వీరి పదాలు, జావళీలు ఇటీవలి కాలంలో శ్రీయుతులు ఎన్.సి. హెచ్. కృష్ణమాచార్యులు గారు, నూకల చిన సత్యన్నారాయణగారు తదితరులు

స్వర కూర్పు చేరగా 'పదాలు-జావళీలు' అనే పేరుతో గ్రంథ రూపంగా వెలువడినవి..

**నను విడనాడుట న్యాయమా సామి - హిందూస్థానీ భైరవి - ఆది - దాసు శ్రీరాములు**

**(జావళీ)**

ప॥ నను విడనాడుట న్యాయమా సామి
న్యామా సామి న్యాయమా సామి ॥నను॥

చ॥1) కనికర మేల లేదు కారణ మేమిరా
కారణ మేమిర కారణ మేమిరా ॥నను॥

2) నను మరుబారి ద్రోయ న్యాయమా సామి
న్యాయమా సామి న్యాయమా సామి ॥నను॥

3) వినుతోట్ల వల్లూరి వేణుగోపాలా
వేణుగోపాలా వేణుగోపాలా ॥నను॥

4) ఘనదాసు రామావనా కరుణించ వేమిరా
కరుణించ వేమిరా కరుణించ వేమిరా ॥నను॥

**16. ప్రయాగ రంగదాసు :**

జ్యోతిష శాస్త్ర పండితులైన లక్ష్మణ శాస్త్రిగారు, పేరమ్మ దంపతులకు 1859వ సం॥లోశ్రీప్రయాగ రంగదాసు జన్మించారు. తూర్పుగోదావరి జిల్లాలోని రాజోలుకు దగ్గరగా ఉన్న గుడిమెళ్ళంక గ్రామ వాస్తవ్యులు. వీరు వాగ్గేయకారులేకాక మంచి గాయకులు, హరికథకులు కూడా. వీరు ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు, జయదేవుని అష్టపదులు, నారాయణ తీర్థులవారి తరంగాలు ఎంతో శ్రావ్యంగా గానం చేసేవారు. గోకుల పాటికూర్మనాథుడు రచించిన 'మృత్యుంజయ విలాసం' అనేహరికథను వీరు ప్రదర్శించేవారు. వీరు ప్రదర్శనలు ఆనాటిపండిత పామరులను ఎంతగానో అలరించేవి. రంగదాసు గారికి గుడిమెళ్ళంకలో వెలసిన వేణు గోపాలుడన్నా, శివుడన్నా అమితభక్తి. వీరు నిరంతర భగవత్ చింతలోనే వుంటూ రచనలు చేస్తుండేవారు. అంతర్వేదిలో ఉత్సవాల సందర్భముగాశ్రీలక్ష్మీ నరసింహుని రథం వీరు చేయి వేస్తేనే కదిలేదని చెప్పుకునేవారు. అంతటి మహా భక్తులు వీరు. చాలా రచనలు చేసినప్పటికీ ప్రచురణకు నోచుకోకపోవడం వల్ల కనుమరుగౌతున్నాయి. శ్రీబాలాంత్రపు రజనీకాంత రావు గారి వాగ్గేయకార చరిత్ర ద్వారా రంగదాసు గారి భజన సంప్రదాయ కీర్తనలు , మంగళ హారతులు, తలుపు దగ్గర పాటలు, పెండ్లి వేడుక పాటలు వ్రాసినట్లు తెలుస్తుంది.

కీర్తనలను శ్రీమంగళంపల్లి బాల మురళీ కృష్ణ గారు ప్రచారంలోకి తీసుకొచ్చారు. 'సింధు భైరవి' రాగంలో 'రామ రామ యనరాదా' అనే కీర్తన, 'జంఝూటి' రాగంలో 'రాముదుద్భవించినాడు' అనే కీర్తన చాలా ప్రచారంలో ఉన్నాయి. ఈ రెండు కాక వేరొక తొమ్మిది కీర్తనలతో శ్రీమంగళంపల్లి బాల మురళీ కృష్ణ గారు ఒక కేసెట్ రూపొందించారు. సుమారు పదమూడు కీర్తనలు జన బాహుళ్యానికి అందుబాటులో వున్నాయి. వీరు రామునిపై, కృష్ణునిపై, మనస్సుపై, జనాన్నుద్దేశించి, బాలత్రిపుర సుందరి, పార్వతీ దేవి, వరలక్ష్మీ దేవి, ఇలా అనేకమంది దేవతలపై రాశారు. రంగదాసుగారు స్వనామ ముద్రనే ఉపయోగించారు. వీరి కీర్తనలు సరళమైన తెలుగు భాషలో అందరికీ అర్ధమయ్యే రీతిలో వుంటాయి. వీరికీర్తనలు పాండితీ ప్రకర్ష ప్రదర్శించే విధంగా కాక ప్రజలంతా ఆనందంతో కలసి భక్తిగా పాడుకునే విధంగా వుంటాయి. ఈ కీర్తనలు మంచి శబ్దాలంకారాలతో వుండి ఒక ప్రవాహములా సాగుతూ అందరినీ ఆకట్టుకునేవిధంగా ఉంటాయి.

ఉదాహరణ : 'రాముదుద్భవించినాడు', 'రామ రామ యనరాదా', 'కృష్ణమ్మా గోపాలబాల'.

ప॥ కృష్ణమ్మా గోపాల బాలా కృష్ణమ్మా
గోవిందబాలా కృష్ణమ్మా గోపాల బాలా కృష్ణమ్మా
నవనీత చోరా కృష్ణమ్మా గోపాలబాలా కృష్ణమ్మా
మందరధీర కృష్ణమ్మా గోపాల బాలా కృష్ణమ్మా
మణిమాల బాలా కృష్ణమ్మా గోపాల బాలా కృష్ణమ్మా

చ॥ లాల పోసెద చిన్ని బాలుడ నిను
ఉయ్యాలలోన నుంచి జోల పాడెద రారా కృష్ణమ్మా ॥కృష్ణమ్మా॥

చ॥ పట్టు పుట్టము గట్టి పట్టంచు
కందువ గట్టి పట్టు దట్టి నడుముకు గట్టిగ కట్టెద రారా ॥కృష్ణమ్మా॥

చ॥ కాళ్ళకు గజ్జెలు కట్టి వేళ్ళకు ఉంగరాల్ పెట్టి
తీరైన గోళ్ళకు గోరింట పెట్టెద రారా కృష్ణమ్మా ॥కృష్ణమ్మా॥

చ॥ పప్పు బెల్లము తియ్య అప్పాలు చెరుకు నీకు
ఇప్పుడే పెట్టెద మా అప్పా ఒప్పుల కుప్ప కృష్ణమ్మా ॥కృష్ణమ్మా॥

చ॥ పుడమిలో గుడిమెళ్ళంక పురవాసుడైన వర
రంగదాసుని కిపుడు వరము లిచ్చిన తండ్రి కృష్ణమ్మా ॥కృష్ణమా॥

**17. మదజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసు :**

నారాయణదాసుగారి విశాఖ జిల్లాలోని అజ్జాడ గ్రామంలో 1864వ సం॥ ఆగస్టు 31వ తేదీన జన్మించారు. తండ్రి వెంకటచయనులు పురాణవేత్త, ఆహితాగ్నులు, సూర్యోపాసకులు. పూవు పుట్టగానే పరిమళిస్తుందనే విధంగా దాసుగారు అతిచిన్న వయస్సులోనే షాపులో భాగవత గ్రంథాన్ని చూసి అనర్గళంగా చదివారు. జన్మతః సంగీత వాసన అలవడింది. 1874వ సం॥లో బొబ్బిలి వాస్తవ్యులైన వాసా కామయ్యగారి వద్ద సరళీలు, జంటలు, అలంకారాలు అభ్యసించారు. 1888వ సం॥ నాటికి ఎఫ్.ఎ పూర్తి చేశారు. తెలుగు, సంస్కృతం అచ్చు తెలుగులోనేకాక, హిందీ, ఉర్దూ, గ్రీకు, పర్షియన్, అరబిక్‌లలో, తమిళం, బెంగాలి భాషల్లో ప్రావీణ్యత పొందారు. వీరికి చిన్నప్పటి నుండే కొన్ని అసమాన్య ప్రతిభలు ఉండేవి. 20వ సం॥ వయస్సులోనే తెలుగు, సంస్కృతం పుస్తకాలను గిరగిరా తిప్పుతూ వాటిని త్వరితంగా చదవడం, తెలుగు, సంస్కృతం భాషల్లోని పద్యాలు ఒకసారి వింటే తిరిగి చదవడం, రసికులు ఇచ్చిన తాళంలో పల్లవులు పాడడం, వరుసగా అనేక రాగాలు పాడడం, ప్రేక్షకులు ఇచ్చిన ఛందస్సులో తెలుగు, సంస్కృత భాషల్లో ఆశువుగా కవిత్వం చెప్పడంవంటివి. అష్టావధాన ప్రక్రియలో కూడా వీరు సమర్థులు. మంచి స్ఫుర ద్రూపి, అందరిని ఆకట్టుకునే గంభీరమైన విగ్రహం.ఎవరి ముందు తలవంచని వ్యక్తిత్వం కలవారు.

అజ్జాడ నుండి విజయ నగరం వచ్చి ఆనంద గజపతి మహారాజు దర్బారులో ఉండే గొప్ప విద్వాంసులైన మొహబ్బత్ జాన్, దుర్వాసుల సూర్యనారాయణ సోమయాజులు, పప్పు వెంకన్న, వీణ వెంకట రమణదాసు, కలిగొట్ల కామరాజు మొదలైన వారితో పరిచయం ఏర్పడింది.శ్రీవీణ వెంకట రమణ దాసుగారివద్ద వీణ శిక్షణ పొందారు. వీరు కుప్పు స్వామి నాయుడు గారి హరికథ విని ఉత్తేజితులై హరికథపట్ల ఆకర్షితులయ్యారు. హరిదాసుకి ఉండాల్సిన లక్షణాలను గురించి వీరు బాగా సమాలోచన చేసి సంగీతం, సాహిత్యం, నాట్యాలను కలిపి హరికథకి ఒక కొత్త రూపం ఏర్పరచారు. ఈనాటి హరికథ స్వరూపానికిశ్రీదాసుగారు పితామహులు. మొదట తన 19 ఏట 1883 సం॥లో వేణు గోపాల స్వామి మఠంలో హరికథ చెప్పారు. సంతానం కోసం 'సావిత్రీ శపథం' అనే కావ్యాన్ని రాసి కుమార్తెను పొందారు. దాసుగారు లయలో అఖండ ప్రజ్ఞావంతులు. వివిధ జాతులలో పది విన్యాసాలు చూపేవారు. వీరి హరికథా స్రవంతిలో పులి చిన్న మృగాన్ని పట్టుకునే సన్నివేశాన్ని వర్ణిస్తూ పులి అడుగుల

కదలికలకు అనుగుణంగా రాగ సంచారాలను కూర్చి వివరించేవారు. ఈ విధమైన ప్రక్రియ చాలా ఆకర్షణీయంగాను, సంభ్రమం కలిగించేదిగాను ఉంటుంది.

### ఖమాస్ - రూపకం
### (హరికథామృతంలోనిది)

**పల్లవి:**

1) ;, సా, ని దా ; మ ॥ పా ; ; ప ద ద ప మ గ ॥
శా ర దా స దా ॥ . . వ . స . తు ము॥
మా ; ; ; ; ; ॥ ; గ మా పా , ద ని రి స ॥
దా . . . . . . ర స నా యాం . . .

2) సా నీ నీ దా దా పా ॥ మా సా , ని దా ; మా ॥
మ మ . . . . ద్య శా ర దా స
ప ద ని ద ద ప
దా . . . . . . వసతుముదా
, గ మా పా , ద ని సా ॥ మ మ గ రి స ని ద పా స ని ద ॥
ర స న యాం . . మ . మ . . . . . . ద్య . .

**అను పల్లవి:**

1) ; గా మా పా ; ద ని ॥ సా ; సా సా సా సా ॥
చా రు దే హ . కాం తి వి జి త

2) ; గా మ ప స ని ద ని ప ॥ ద ని సా నీ మ గ గ రి సా ॥
చా రు దే . . . హ . కాం . . తి వి . జి . త

1) స ని రి సా సా ; రీ ॥ సా నీ నీ దా దా పా ॥ మా
పా . ర దా . తి స . మ్మా . . . . ద్య

2) మ గ రి స ని ద ప ద ని సా ॥ రి స ని స ని ద స ని ద ॥
పా . . ర . దా . . . తి స . . మ్మా . . ద్య . .
ప ద మ ॥
శా ర దా॥

**చరణం:**

; సా నీ దా ; మా ॥ పా ; ప ద పా ; మ గ ॥
వే ద నౌ పు ర స్ఫు . ర త్ప .

మా ; ; ; ; గా ॥ మా పా పా పా ద ప మా ॥
ద . . . . వి ధి ప్ర మ ద . . .
1) ; గా , మ పా ; దా ॥ నీ , సా , సా ; సా ॥
నా ద బిం దు క ళా తీ త
; పా , దా , నీ రి స ॥ సా నీ నీ దా దా పా ॥ మా
నా రా య ణ . దా . స సు ఖ ద .
; గా , మ ప స ని ద ని ప ॥ ద ని సా ; సా ; రీ ॥
నా ద బిం . . . దు . క . ళా తీ త ॥
మ ప గ రి స ని . ద ప ద ని సా ॥ రి స ని . స ని ద .
నా . . . ర . . య . ణ ॥ దా . . స . .
ని ద ప . స ని ద ॥ ప ద మ॥
సు . . ఖ . ద ॥ శారదా ॥

## 18. తిరుపతి విద్యల నారాయణ స్వామి :

నారాయణస్వామి 1873 వ సం॥ లో సుప్రసిద్ధ గాయక వంశములో జన్మించారు. తల్లి శ్రీమతి కమల వల్లి, వీరు వాలాజీ పేట కృష్ణస్వామి వద్ద 500 కృతులు నేర్చుకున్నారు. నారాయణ స్వామి గారి మొదటి గురువు వారి తల్లే. వీరు ఫిడేలు, వీణా వాదనలోకూడా నైపుణ్యం సంపాదించారు. కాళహస్తి వెంకటస్వామి రాజు వద్ద వీణ నేర్చుకున్నారు. వీరు గీర్వాణ భాషలో 'వివేక చంద్రోదయం' అనే గ్రంథాన్ని వ్రాశారు. ఈ గ్రంథం 1910 వ సం॥ లో ప్రచురించ బడినది. వీరు 'అష్టోత్తర శ్లోకావళి' అనే అమూల్యమైన గ్రంథమును మరియు అనేక కృతులను రాశారు. వీరు తిరుపతి వేంకటేశ్వరునకు 50 కృతులను అంకితమిచ్చారు. వీరి రచనలలో నాటకురంజి రాగంలో 'పరాకేల సరస్వతి', పుష్పలతిక రాగంలో 'ఇకనైనా నామొర వినరాదా' అనే కృతులు బహుళ ప్రచారం పొందాయి. వెంకట గిరి సంస్థానానికి ఆస్థాన విద్వాంసులుగా వుండి ఆ సంస్థాధిపతి అనుజ్ఞ మేరకు రాగ మాలికలు రాశారు. పకీర్ పిళ్ళై అనే కొనగోలు విద్వాంసునితో , కంచి చిదంబరం అనే ఘట విద్వాంసునితో కలసి వీరు ఎక్కువగా వైలిన్ వాయించారు. వీరి శిష్యులలో జలతరంగ రమణయ్యశెట్టి, బెంగుళూరు నాగ రత్నం ప్రముఖులు.

వీరి ముద్రలు: 'తిరుపతి', 'తిరుపతి పుర', 'వెంకటేశ్వర'.

ఉదాహరణ: పరాకేల, ఇకనైనా.

పరాకేల సరస్వతి – నాటకురంజి – రూపక తాళం

షు। స స ని దా మ గ స ॥ స స ని ధా ని సా ॥
ప రా . . కే . ల ॥ స ర . . స్వ తి ॥
స ని సా మ గ మా ద ని ॥ స స ని దా మ ద ని ॥
ము . రా . . రి సు త ॥ స తీ . . మ తి . ॥

2. స రి గ మ గ స ని ని ద మ గ ॥ స రి స ని ధ ని సా ॥
ప రా . . . కే . . . ల . ॥ స . ర . . స్వ తి ॥
స ని సా మ గ మా ద ని ॥ స సా రి స ని ద మ ద ని ॥
ము . రా . . రి సు త ॥ స తీ . . . . మ తి . ॥

3. రి స ని స ని ద ని ద మ మ గ స ॥ స రి స ని ధ ని సా ॥
ప . . రా . . కే . . ల . . ॥ స . ర . . స్వ తి ॥
స ని సా మ గ మ ద ని ॥ స సా రి స నిద మ ద ని ॥
ము . రా . . రి సు త ॥ స తీ . . . . మతీ . ॥
స స ని దా మ గ స ॥ స స ని ధా ని సా ॥
ప రా . . కే . ల ॥ స ర . . స్వ తీ ॥

అను పల్లవి:

బిరానన అంబ వరాలొసగు పరాత్పరీ దయాకరీ ॥పరా॥

చిట్టస్వరము:

సా , స ని ద ॥ నీ , ద మ గ ॥ సా , ని ధ ని ॥ సా , గ మా ద నీ ॥
సా స ని దా ద ని మా మ గ ॥ సా స ని ధ ని స ని సా మ గ ॥
మా ద ని స ని ద మ గ మ ద ని ॥ స రి స ని స ని ద ని ద మ ద ని ॥
సస ని దా మ గ స ॥ స స ని ధా ని సా ॥
ప రా . . కే . ల ॥ స ర . . స్వ తీ ॥

చరణం:

పరాశరాదులకైనను ప్రణుతింపతరము గాని
పురాణియౌ తరించుటకు స్మరించెద సరోజ ముఖి ॥పరా॥
సురా సురులు మనంబులను స్థిరంబుగను స్మరింతురట
తిరుపతి పురవాసుడౌ దేవ దేవుని వలె నాపై ॥ ॥పరా॥

**19. వాసా వంశీయులు :**

1845 సం॥ ప్రాంతంలో వాసా పెద జగ్గన్నగారి కుమారులు వాసా పెద కామయ్య, దాసన్న అనే ఇద్దరు కుమారులు కవిగారు బొబ్బిలి ప్రాంతంవారు. వీరు

పద వర్ణాలు, చిట్ట తానాలు రాశారు. దాసన్న గారికి అభినవ కేశవయ్య అనే బిరుదుండేది. వీరు త్యాగరాజ సమకాలీనులు చౌకవర్ణాలు, శబ్ద పల్లవులు కూడా రాశారు. రెండవ కుమారుడు పెదకామన్న విజయరామ గజపతిపైన గీతాలు, పదాలు రాశారు. పెదకామన్నగారి కుమారులలో ఆంధ్ర గీర్వాణ భాషా కోవిదుడైన అప్పయ్య అతి చిన్న వయసులోనే గీతాలు రాసి రాయడప్ప రంగారాయణంగారికి అంకితమిచ్చారు. సంస్కృతంలో లక్షణ గీతాలు, పెక్కులు పల్లవులు రాశారు. గుమ్మలూరి వెంకట శాస్త్రి దూర్వాసుల సూర్యనారాయణ సోమయాజులు, నందిగాన వెంకయ్య, కలిగొట్ల కామరాజు వంటి జంత్రగాత్రజ్ఞులను తయారు చేశారు. పెదకామన్నగారి వేరొక కుమారుడు స్వరకేసరి బిరుదాంకితులు చిన కామయ్యగాత్ర ప్రకరణంలో అపార కృషి చేసి స్వర ప్రస్తారంలో కొత్త పోకడుల ప్రవేశపెట్టారు. స్వర పల్లవులు, జక్కిణదరువులు రాశారు.

## 20. శ్రీ గుమ్మలూరి వేంకట శాస్త్రి :

శ్రీ వేంకట శాస్త్రి వీణ షట్కాల స్వర పల్లవీ ప్రవీణులు. శ్రీవాసా అప్పయ్యగారి శిష్యుడు. చిన్ననాడే పంచ కావ్యాలు చదివి సంగీత లక్షలక్షణాలు ఆకళింపు చేసుకుని చక్కని కవితా ధోరణులను ఆకళింపు చేసుకున్న సాహిత్య సంగీత శాస్త్ర కోవిదుడు. బొబ్బిలి రాజావారికి వీరిని భామ వేషం వేస్తే చూడాలనే కోరికను కల్గించిన స్ఫురద్రూపి. చక్కటి శారీరం. వీరి నిశిత బుద్ధికి మేధాశక్తికి ఆనందపడి అప్పయ్యగారు ఈయనకి ప్రత్యేకమైన శ్రద్ధతో, సంగీత శాస్త్ర విషయాలన్ని కూలంకషంగా నేర్పారు. శాస్త్రిగారు రాగ భావాన్ని విశదంగా చిత్రీకరించడంలోను, క్లిష్టమైన స్వర ప్రస్తారాన్ని అవలీలగా పాడటంలో సామర్థ్యం కలిగి మృదువైన తన గాత్రంతో శ్రోతలను ఆనందపరచేవారు. ఈయన మంచి వాగ్గేయకారునిగా ప్రఖ్యాతినొందారు. అనేక స్వర పల్లవులు, స్వరజతులు, కీర్తనలు రాశారు. వీరి రచనలు చక్కని సాహిత్యం, చిక్కని సంగీత కూర్పుతో ఉంటాయి. వైణిక శిరోమణులైన శ్రీ నందిగాన వెంకన్న, శ్రీ తమరాడ సంగమేశ్వరశాస్త్రిగారు వీరి శిష్యులు. శ్రీ గుమ్మలూరి వెంకట శాస్త్రిగారు సుమారుగా 1860 సంవత్సర ప్రాంతంలో జన్మించి ఉండవచ్చని వారి శిష్యుల కాలాన్నిబట్టి తెలుస్తోంది.

## 21. తుమరాడ సంగమేశ్వర శాస్త్రి :

సంగమేశ్వర శాస్త్రి గారు బొబ్బిలి సంస్థాన సంగీత విద్వాంసులైన శ్రీ నందిగాన వెంకన్నగారి శిష్యులు. గొప్ప వైణికులు. కొంతకాలం బొబ్బిలి, కసింకోట అనంతరం పిఠాపురం సంస్థానాలలో ఆస్థాన వైణిక విద్వాంసులుగా ఉన్నారు. వీణ, గోటు, వయొలిన్, మృదంగాలు, విద్వత్ జనరంజకంగా వాయించేవారు. వీరి వీణావాదన విన్న గురుదేవ్

రవీంద్రనాథ్ టాగూర్ 'శాంతి నికేతన్' తీసుకెళ్ళి శాస్త్రి గార్ని మిక్కిలి గౌరవించారు. సంగీత విద్వాంసులుగా వాగ్గేయకారులుగా ప్రఖ్యాతి చెందిన శ్రీద్వారం వెంకట కృష్ణయ్య నాయుడు గారు శ్రీ సంగమేశ్వర శాస్త్రి గారికి ముఖ్య శిష్యులు. శాస్త్రి గారు కొన్ని తాన వర్ణాలు, కీర్తనలు రాశారు. వీరి కీర్తనలలో కల్యాణి రాగంలోని 'గణనాయకం' అనే కీర్తన మిక్కిలి ప్రచారంలో ఉంది.

**కల్యాణి రాగం - ఆదితాళం**

ప॥ : గణనాయకం శుభదాయకం
గౌరీ కుమారం భజేహం

అ॥ గజవరాననం సుఫలాశనం
అజాది సురనుతం భజేహం

చ॥ భాసమాన సరసవేషం పరమేశ్వరం
పావనకరం పరమ సుఖమమదేహివరమిడి
భాసురామ హృదయ సంగమేశ్వరం
దయోదయ మనవరత మాదరం

శేషాద్రి కల్యాణ వసంతం

ప॥ పరమాత్మ నీపద సేవయే స్థిరమైన పెన్నిధి భువిలోన ॥

అ॥ కరుకైన కవలిమాయాజాలము స్త్రీ లోల నీవే తొలగించలేవా

చ॥ విమలమే నీ నామమే మరక సమ్మతీగ .. వాదమేమిరా
అమరుడైన పామరుడైన నామమే గతి భారతీ నుత ॥

## 22. శ్రీద్వారం వెంకట కృష్ణయ్య నాయుడు :

వీరు తండ్రి గారైనశ్రీద్వారం వెంకట రాయలు వద్ద వైలిన్ నేర్చుకున్నారు. ఉద్యోగరీత్య బెంగుళూరులో వున్నప్పుడు పాశ్చాత్య వైలిన్ నిపుణులైన బ్రిటిష్ ఆఫీసరుతో సత్సంగం చేయటం వల్ల పాశ్చాత్య సంగీత విషయాలు తెలుసుకోవటంతోపాటు పాశ్చాత్య సంగీత నొటేషన్ కూడా నేర్చుకున్నారు. త్యాగరాజ పరంపరలోని వారు జంత్ర, గాత్ర యజ్ఞులైన శ్రీనందిగాన వెంకన్న వద్ద ఉన్నత శిక్షణ పూర్తిచేసి, కర్ణాటక సంగీతంలో ద్వారం సంప్రదాయానికి మూలపురుషుడైన శ్రీద్వారం వెంకటస్వామి నాయుడుగారికి అన్నగా, గురువుగా, మార్గదర్శకులుగా ఈనాటి కర్ణాటక సంగీత చరిత్రలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని పొందారు. వీరి సమకాలీనులు, మహానటులు ఐన శ్రీజంధ్యాల గౌరీనాథశాస్త్రి గారితో స్నేహబంధం ఉండేది. ద్వారం సంప్రదాయాన్ని ముందు తరాలకు

అందించటంలో వీరి పాత్ర చాలా వుంది. వీరు గురువుగా అనేకమంది విద్వాంసులను తయారు చేశారు. వారిలో ముఖ్యులు కుమారులు శ్రీనరసింగావునాయుడు, సోదరులుశ్రీద్వారం వెంకటస్వామి నాయుడు, మనుమరాంద్రు శ్రీమతులు రమాకుమారి, అనసూయ, పూసర్ల మనోరమ, శ్రీకె.వి. రెడ్డి ప్రభృతులు. వాగ్గేయకారులుగా కృష్ణమనాయుడుగారు అనేక రచనలు చేశారు. ఈ రచనలు సున్నితమైన సాహిత్యంతో శ్రీపట్నం సుబ్రహ్మణ్యయ్యర్ రచనా శైలిని పోలి వుంటుంది. వీరి రచనల్లో ఆరు రచనలు ప్రాముఖ్యత పొంది ఆకాశవాణి విశాఖపట్టణం కేంద్రంలో భద్రపరచబడి ఉన్నాయి. అవి మాయా మాళవ గౌళ రాగంలో 'రమా రమణ' అను రూపక తాళ కృతి, సరస్వతి రాగంలో 'పరమాత్మ నీ పదయుగమే' అనే ఆది తాళ కృతి, బేగడ రాగంలో 'ఇంత పంతము' అనే రూపకతాళకృతి, బిలహరి రాగంలో 'జగదభిరామ' అనే రూపక తాళ కృతి, జింగ్లా రాగంలో 'నగరాజధర' అనే రూపక తాళ కృతి, కుంతల వరాళి రాగంలో 'కరుణించుటకు' అనే ఆది తాళ కృతి మొ॥వి.

శ్రీ నందిగాన వెంకన్న గారి వద్ద గాత్రం, పాశ్చాత్య సంగీత శోధన,శ్రీతుమరాడ సంగమేశ్వర శాస్త్రి వీణా వాద్యం వినడంలో అపారజ్ఞాన ధనులై, ప్రతి సంగతి తెలుసుకుని, వాయిస్తూ పాఠం చెప్పేవారుశ్రీద్వారంవెంకట కృష్ణయ్య నాయుడు గారు.

**కరుణించుటకిదే - కుంతలవరాళి - ఆది - ద్వారం వెంకట కృష్ణయ్యానాయుడు**

ప॥ కరుణించుటకిదే సమయమురా
కమలా మనోహరా పరాత్పరా॥

అ.ప॥ ధరలో సకల సుభములొసగినను
దరి చేర్చుము రామా॥

చ॥ అలనాడబల మానము గాచిన
అనాధ రక్షకుడ నీవే కదా
కలనైన నీ చరణములను
నేమరువగలనా వెంకటార్యనుత॥

## 23. శ్రీ పలుకూరి వెంకట రమణ :

శ్రీ పలుకూరి వెంకట రమణ విజయనగర సంస్థాన ప్రాంతంవారు సంప్రదాయ బద్ధమైన రచనలు కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో వచ్చినట్లు, భక్తి సంగీతంలో కూడా వచ్చాయి. అలాంటి రచయితల్లో శ్రీ వెంకటరమణ ఒకరు. నవరోజు, యదుకుల కాంభోజి, జంఝూటి, తోడి, ధన్యాసి, కేదార గౌళ, మోహన మొదలైన రాగాలలో

సుమారు 33 రచనలు శ్రీ వేంకటేశ్వరునిపై రచించారు. ఈ రచనలకు శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారి సమకాలీనులని చెప్పవచ్చు.

**24. శ్రీ పాపట్ల లక్ష్మీకాంతం :**

1877 వ సం॥ లో జన్మించి 1924 వ సం॥ వరకు జీవించిన వీరు మైలవరం బాల భారతీ సమాజ సంగీత దర్శకుడు, భక్త కవి, ఆంధ్ర గీర్వాణ వేత్త. వీరు కృష్ణాజిల్లా జగ్గయ్యపేట నివాసి. వీరి ఇలువేల్పు యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి. లక్ష్మీకాంతంగారి అనేక కీర్తనలను రచించి భక్తితో యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామికి అంకితమిచ్చారు. వీరు అన్నగారైన రామయ్య గారివద్ద కర్ణాటక సంగీత శిక్షణ, ప్రొ॥ అహ్మద్ ఒక్స్ అనే సారంగి విద్వాంసునివద్ద దృపద్, ఖయాల్, టుప్రా పద్ధతులలో శిక్షణ పొంది కర్ణాటక హిందస్థానీ పద్ధతులలో విశిష్టమైన ప్రతిభ కనపరిచారు. లయలో దిట్ట. వీరికి లయ బ్రహ్మ అని పూరు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆస్థాన పరీక్షాధికారిగా పదవిని నిర్వహించారు. వీరి శిష్యులలో శ్రీయుతులు పారుపల్లి సుబ్బారావు, సంజీవరావు, జొన్నవిత్తుల శేషగిరి, యడవల్లి, పురాణం కనకయ్య శాస్త్రి, పిరాట్ల శంకర శాస్త్రి ముఖ్యులు. వీరి రచనలు చాలా అపురూపమైనవి.

**కళ్యాణి - ఖండచాపు**

ప॥ ఏ ఆపదలులేవు ఏ లోకమునను మనకే ఆపదలు ॥ఏ ఆపదలు॥

అ॥ శ్రీ యాదగిరి నిలయు సేవనమువలన మనకే ॥ఏ ఆపదలు॥

చ॥ మనసు ఊర్ధ్వముఖమున నుంచి భ్రూమధ్యమున నిలిపి
మనసు స్వామిని నిలిపి స్వరలయాదులచేర్చి(సంగీత)
మున సుధారసము గ్రోలుచునెపుడు సేవింప ॥ఏ ఆపదలు॥

**25. శ్రీకొచ్చెర్ల కోట రామరాజు :**

1878 వ సం॥లో గోదావరి జిల్లా రాజోలు తాలూకా తాటిపాకను స్థిర నివాసంగా చేసుకున్న సంపన్న కుటుంబంలోశ్రీకొచ్చెర్ల కోట రామరాజు జన్మించారు. వీరు జన్మించినది తూర్పు గోదావరి జిల్లా ఉప్పాడ గ్రామంలో ఆరు వేల నియోగి బ్రాహ్మణ కుటుంబం. తన 15 వ ఏట నంచి బందరులో చేబ్రోలు వెంకటరత్నం పాపయ్య సోదరులవద్ద వర్ణాల నుంచి పల్లవులవరకు నేర్చుకున్నారు. తిరుపతి వెంకటేశ్వరుని దర్బారులో "బిలహరి రాగాలాపన చేసెద వినరా తిరుపతి పురందర"

అని బిలహరి ఆరంభంతో స్వర జతిని రాగమాలికగా ఆశువుగా పాడారు. ప్రతి శనివారం స్వగృహంలో రామ పూజా కైంకర్యం, భజనలు భక్తి తత్పరతో చేసేవారు. అనేకమంది శిష్యులకు తన ఇంట్లోనే భోజనాదికాలు ఏర్పాటు చేసి సంగీత శిక్షణ ఇచ్చేవారు. నడింపల్లి వెంకట నర్సిరాజు, షేక్ బాబా, అడబాల నరసింహం మొదలైనవారు వీరి శిష్యులు. రాజోలు, నరసాపురం, తణుకు, భీమవరం తాలూకాలలో వీరి శిష్యులు చాలామంది ఉండేవారు.

వీరు సంగీతంతోపాటు కస్తూరి శివశంకరకవివద్ద సాహిత్యంలో తర్ఫీదు పొందారు. ఈ విధంగా సంగీత సాహిత్యాలలో నిష్ణాతులై 'గాయక మనోరంజని' అనే ఉత్కృష్టమైన గ్రంథాన్ని రచించారు. అందులో సరళీ వరసలు మొదలు గీతాలు, స్వర జతులు, వర్ణాలు, పల్లవి విధానం మొదలైన రచనలు చేశారు. వీరు అనేక విధాలైన రచనలు చేసినా స్వరజతులు బహుళ ప్రచారం పొందాయి. స్వరజతులలో భైరవి రాగంలో బాల త్రిపుర సుందరి - మిశ్రచాపు తాళంలో, శ్రీరాజ కుమారి -శ్రీరాగం - ఆది తాళంలో,శ్రీహిమాద్రి కుమారి - మధ్యమావతి - ఆది తాళం, బాలకృష్ణ మోహన - మోహన - ఆదితాళంలో ముఖ్యమైనవి.

**బాలకృష్ణ మోహన - మోహన - ఆది తాళం**

**పల్లవి:**

సా ద పా ద పా గ రీ , । గ ద ప గా రి । గా రి సా , ॥
బా ల కృ ష్ణ మో హ న . ప ర మ భ క్త పా ల న .
ధా స రి గా సా రి గ పా । ద రీ ద సా । ప దా గ ప ద ॥
శ్రీ ర మ ణ శౌ ర్య ఘ నా త్రి లో క పా ల నా సు గు ణ

**చరణం:**

1. సా గ రీ రీ స ద సా సా । రి రి స ద సా । ప దా గ ప ద ॥
నంద గోప సు కు మా ర న ళి న ద ళా య తా క్ష హ రి

2. గ గ రీ గ గ పా పా ; । ద ద ప గ ప ద । సా సా సా ॥
ము ని మా న స హంసా . ము ని ను త బ హు సం తో షా
రి సా గ రి స ద సా ప ద ప । గ పా రి గ రి । స రీ గ ప ద ॥
ఘ నా ఘన యమునా ప్రి య ద ర్శ న అ ఘ హ రణా శ ర ణు

3. పా ద ప గ రి గా ప గ రి స । రి గ పా పా । దా ప గ ప ద ॥
మంద ర గి రిసుంద రము ఖ ధ ర గో విం దా ము ర హ ర

పా దా స స రి రి గ గ రి రి । స సా రి స ద ప పా గ ప ద ॥
బృందా ర క ని వ స న బ హు పు రా ణ పు రు ష రా ధ ను త
4. సా ; రి స దస ప ద గ ప । దా ; స ద । ప గ రి గ ప ద ॥
సా . మజ భయ హరము ర ళీ . ధ ర స దయ హృదయ
స రి గా రి స ద స రీ స ద । ప ద సా సా । ద ద ప గ ప ద ॥
వ ర వెంక ట గురు పూజి త ప ర మా ర్థా ప్ర కృతి ర హి త
గ రి రి గ స స రి ద ద స ప ప । ద గ గ ప రిరి । గ స రి గ ప ద ॥
అ మరా . ప ద అ చ లా.జ డ । అ స మా. నఘ। అసు ర హర ణ ॥

**26. బొమ్మరాజు సీతారామదాసు** :

28.06.1879 సం॥లో ప్రకాశం జిల్లా నిదుమానూరు గ్రామంలో పద్మనాభయ్య, సీతమ్మ దంపతులకు శ్రీ సీతారామదాసు జన్మించారు. సంస్కృతాంధ్రాలలో పండితులు, అనేక గ్రంథాలు రచించారు. పురాణాలు బాగా చదివారు. నాటకాలలో భక్తి పాత్రలు వేసేవారు. హరికథలు చెప్పేవారు. నారాయణ తీర్థ తరంగాలు చక్కగా పాడేవారు. ఆకాశవాణి విజయవాడ, హైదరాబాదు, కడప కేంద్రాల ద్వారా వీరి పాటలు ప్రసారమయ్యేవి. భజన సంప్రదాయంలో కీర్తనలు సుమారు 54 పైన రచించారు. 1947 సం॥ ఏప్రియల్ 2వ తేదీన "పూరయ మమకామం" అనే నారాయణ తీర్థ తరంగాన్ని పాడుతూ అసువులు బాశారు.

**నీలాంబరి – ఆదితాళం**

**ప.** అలుక ఏలరా అయోధ్యరామా పిలచిన నాతో పలుకవదేమి

**అ.ప :** కలకాలము నీవిలలోన నాకుల దైవమని కోరియున్న నాపై ॥అలుకేలరా॥

చ1. శరణాగత రక్షణ శాలివని వరియించి నిన్నే మరగియున్న నాపై ॥ అలుక ఏలరా॥

చ2. ధరమునంతము నీపదములందు మోపి భరతాగ్రజనిన్ భజయించి నాపై॥ అలు॥

చ3. అతిదయాపరుండవని నమ్మి సదామతిలోన నిన్నే మరువకున్న నాపై ॥అలుక॥

చ4. నీ వాడనను కావుమయ వేడి భవార్పణంబు భక్తి సల్పు నాపై ॥అలుక॥

చ5. ప్రేమ మీర సీతారామదాసునకు కామితార్థములు కలుగ జేయుసామి

॥అలుక ఏలరా॥

**27. శ్రీ పేరి రామ్మూర్తి శాస్త్రి గారు :**

వీరు 1886 వ సం॥ లో జన్మించారు. కలువరాయి గ్రామ నివాసి. కట్టు

సూరన్నగారి వద్ద వీణాభ్యాసం చేశారు. 1919 వ సం॥ నుంచి విజయ రామ గాన పాఠశాలలో వీణాచార్యులుగా పనిచేశారు. అక్కడే రాధాకృష్ణ భజన మందిరాన్ని నెలకొల్పారు. 1939 వ సం॥ వరకు అధ్యాపకత్వాన్ని నిర్వహించి పలువురు శిష్యులను తయారు చేశారు. అనేక తిల్లానాలు, కృతులు, తాన వర్ణాలు, జావళీలు రాశారు. రామమూర్తి శాస్త్రిగారు గాన వేద పీఠి అనే బిరుదు పొందారు.

**బ్రోవవేగరా - ధన్యాసి - ఆది - పేరి రామ్మూర్తి**

| | | |
|---|---|---|
| ప॥ | బ్రోవవేగరా సీతారామ నన్ను | ॥బ్రోవ॥ |
| అ.ప॥ | నీవుగాక వేరెవరున్నారురా | |
| | నీ వాడననునే నిరసించకురా | ॥బ్రోవ॥ |
| చ॥ | కన్నతండ్రివని నిన్ను వేడితిరా | |
| | నన్ను గావనిదే సమయమురా | |
| | నిన్ను చాల నమ్మియున్న వాడనురా | |
| | సన్నుతాంగ నాపై కోపముంచకురా | ॥బ్రోవ॥ |
| 2. | సారెసారెకును నీ నామమే | |
| | స్మరణ జేయుచుంటిరా కరుణ జూడరా | |
| | సారసాక్ష నిను కోరియున్నవాడ | |
| | పేరిరామనుత పేరు నీదేగాద | ॥బ్రోవ॥ |

## 28. శ్రీ పిరాట్ల శంకర శాస్త్రి :

వీరు 1881 వ సం॥ లో నందిగామ తాలూకా జయంతి పురం అగ్రహారంలో జన్మించారు. తండ్రి శ్రీశైల శాస్త్రి ఆంధ్ర గీర్వాణ విద్యా పారంగతులు. శంకర శాస్త్రి గారు బ్రహ్మ వేత్త, నిరాడంబరులు, శివ పూజా దురంధరుడు, సంగీత, సాహిత్య చతురుడు,శ్రీవామ దేవ తీర్థ స్వాములవారి శుశ్రూష చేసి వేదాంత శాస్త్రంలో మంచి ఉపజ్ఞను, లోకానుభవాన్ని గడించారు. వీరుశ్రీసాపట్ల లక్ష్మీకాంతం గారి వద్ద, మద్రాసులో ముత్యాలపేట తిరువత్తియూర్ త్యాగయ్య గారివద్ద సంగీతాన్ని అభ్యసించారు. విజయ నగరం, గద్వాల, వనపర్తి, ఆత్మకూరు, ముత్యాల సంస్థానాలలో సంగీత కచేరీలు చేసి గౌరవ పారితోషికాలు పొందారు. గాత్రం కంచు గంట వలే ఉండేది. కొన్నాళ్ళపాటు గుంటూరు నివాసంగా చేసుకొని శిష్యులకు విద్యాదానం చేశారు. ముక్త్యాల ఆస్థాన విద్వాంసులుగా ఉండేవారు. మద్రాసు సంగీత అకాడమీ విద్వత్సభ్యులుగా ఉండి అనేక

క్లిష్టమైన విషయాలను చర్చించారు. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు సభ్యులుగా ఎన్నుకోబడిన వారిలో ప్రముఖులు వీరు. సంగీత రత్నాకరం, సంగీత పారిజాతం వంటి లక్షణ గ్రంథాలలో సూక్ష్మ విషయాలను గ్రహించి వాటిని సదస్సులలో చర్చించేవారు. వీరు గాత్రజ్ఞులే కాక వీణ, వైలిన్, మృదంగాలలో కూడా ప్రావీణ్యత సంపాదించారు. ద్వితీయ సంగీత కళా పరిషత్తుకు అధ్యక్ష పదవినలంకరించారు. ముఖ్య శిష్యులలో శ్రీవింజమూరి వరదరాజయంగార్ ముఖ్యులు. అనేక సంగీత రచనలు చేసి ఆంధ్ర వాగ్గేయకారులలో ఒకరుగా కీర్తినార్జించారు. వీరి రచనలలో కామ వర్ధిని, షణ్ముఖ ప్రియ, భైరవి, సింహేంద్ర మద్యమ రాగాలు ముఖ్యమైనవి. పై రాగాలలో కీర్తనలు రచించటమే కాక ఆరాగ లక్షణాలను కూడా క్రోడీకరించి వివరించారు.

**29. కాశీనాధుని భైరవమూర్తి :**

శ్రీ భైరవ మూర్తిగారు 1882వ సం॥లో జన్మించి 1945వ సం॥ వరకు జీవించిన వాగ్గేయకారులు. ఆంధ్ర గీర్వాణ భాషాకోవిధులు. మద్రాస్ థియాసాఫికల్ కాలేజీలో అధ్యాపకులుగా పనిచేశారు. పేరుగాంచిన హార్మోనిష్టు వీరు. భారతి పత్రికలో వీరి వ్యాసాలు కొన్ని ప్రచురితమయ్యాయి. వీరు శైవులు కనుక శివపరంగా కొన్ని గీతాలు, కీర్తనలు రచించారు.

**30. శ్రీ దుడ్డు సీతారామ శాస్త్రి :**

పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు దగ్గర 'వెలగదుర్రు' గ్రామంలోశ్రీదుడ్డు కామశాస్త్రి, సుబ్బమ్మ దంపతులకు 1883వ సం॥ అక్టోబరు 15వ తేదీనశ్రీసీతారామ శాస్త్రిగారు మూడవ సంతానంగా జన్మించారు. వీరి తండ్రి కామయ్యగారు జంత్ర, గాత్ర విద్వాంసులు. యక్షగానం చేస్తూ మృత్యుంజయ విలాసం, తరంగాలు, అష్టపదులు, ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు వినిపించేవారు. సంస్కృత, తెలుగు భాషలలో ప్రావీణ్యత కలవారు. సీతారామ శాస్త్రిగారు చిన్ననాటి నుండి సంగీతం పట్ల అభిరుచి కలిగి తన తండ్రివద్ద సంగీతం నేర్చుకుంటూ అన్నగారైన సుబ్బయ్య గారితోపాటు సంస్కృతాంధ్ర భాషలు నేర్చుకున్నారు. గాత్రం, వాయులీన వాద్యాలపై పట్టు సాధించారు. తండ్రితోపాటు ప్రదర్శనలలో పాడతూ వైలిన్‌పై సహరించేవారు. అందువల్ల చిన్నతనం నుండే చక్కని స్వరజ్ఞానం అలవడింది. అనంతరం దేశాటన చేస్తు మూడేళ్ళపాటు అనేక మంది గురువులవద్ద సంగీతాభ్యాసం చేస్తూ గొప్ప విద్వాంసులయ్యారు. వీరు సంగీత విద్యలోనేకాక కవిత్వం, గణిత శాస్త్రాలలో కూడా విశేష ప్రతిభ కనబరిచేవారు. ఫిడేలు, వీణ, మృదంగం, సన్నాయి, హార్మోనియం మొదలైన వాద్యాలలో మంచి

ప్రవీణ్యత ఉండేది. అంతేకాక అష్టావధానం ప్రదర్శనలు కూడా చేసేవారు. వీరు త్యాగరాజ స్వామివారి ప్రశిష్యులు, సద్గురువరేణ్యులైనశ్రీసుసర్ల దక్షిణామూర్తి గారివద్ద తర్వాతశ్రీగబ్బిట యజ్ఞనారాయణ,శ్రీధర్మపురి సుబ్బరాయలు,శ్రీతిరువత్తియూర్ త్యాగయ్య గార్ల వద్ద సంగీతం అభ్యసించారు. మేళకర్తలు, రాగాలు, తాళాలు, లయ అక్షరం మొదలైన విషయాలలో వీరికి అపార ప్రజ్ఞాపాటవాలు ఉన్నాయి. జంత్ర, గాత్రాలలో రక్తిగా కచేరీలు చేయడమేకాక షట్కాల పల్లవులను పాడడం, వాయించడంలో కూడా ప్రావీణ్యత సంపాదించారు. శాస్త్రిగారు 34,848 రాగాల్లో ఏ సంఖ్య అడిగినా ఆ సంఖ్య గల రాగం, అది దేని జన్యం, దాని మూర్ఛన సులువుగా చెప్పగల సమర్థులు. శ్రీయుతులు మహేంద్రవాడ బాపన్న శాస్త్రి, దుడ్డు రామకృష్ణ శాస్త్రి, దుడ్డు సుర్యనారాయణ శాస్త్రి, దుడ్డు దక్షిణామూర్తి, వేదుల సుబ్బకవి, పేరయ్యశాస్త్రి, శ్రీమతి హనుమంతమ్మ తదితరులు వీరి శిష్యులలో ముఖ్యులు.

శాస్త్రిగారు సంగీత గణిత అష్టావధానం అనే ప్రక్రియకు కావలసిన అమితమైన మేధాశక్తి, సంగీతం, గణితం, కవిత్వం మొదలైన విషయాలలో అపారమైన జ్ఞానం కలవారు. అష్టావధానంవంటి వైవిధ్యమైన ఎనిమిది ప్రక్రియలను ఒకేసారి చేయడం అనేది సాహిత్య ప్రక్రియగా మాత్రమే ఉండేది. అయితే సంగీత, గణిత అష్టావధానం అనే ప్రక్రియ ఉన్నదనే విషయం సీతారామ శాస్రిగారి ద్వారానే లోకానికి తెలిసింది. వీరు మూడు విధాల సంగీతావధానం చేసేవారు. 1. వేదమూల అష్టావధానం, 2. గణితాష్టావధానం, 3. సంగీతావధానం.

**వీరి సంగీతాష్టావధానంలోని కొన్ని ప్రత్యేకతలు:**

1. సాహిత్య ప్రక్రియగా మాత్రమే ఉన్న అష్టావధానానికి సంగీతాన్ని జోడించి తన ప్రత్యేకతను చాటుకున్నారు. 2. సంగీతావధానంలో రాగ, తాళ, కాల, గతి, జాగా, జాతి భేదాలతో పాడుతూ వైలిన్ వాయించడం. 3. ఏ రాగం కోరితే ఆ రాగం వాయించడం, పాడడం. 4. కోరిన జాగాలో షట్కాలాలలో రెండు చేతులతో రెండు భిన్న తాళాలు వేసి కాలం మార్చి పాడడం. 5. పద, పద్య కవితలలో సమస్యలను పూరించడం. 6. వీపు మీద వేస్తున్న పూలను స్పర్శ మాత్రంతో లెక్కించుకుంటూ, చివరకు జ్ఞాపక శక్తితో వాటి సంఖ్యను చెప్పడం. 7. సమస్యాపూరణం, వ్యస్తాక్షరి, ఘంటావధానం, అష్టావధానాలతో చదరంగం ఆడడం. 8. 300 సం॥లోపు తారీఖు చెప్తే వారమేకాక, తిథి, నక్షత్రం కూడా చెప్పడం. 9.కోట్లకొలదీ సంఖ్యలతో బాగారాదులు చెప్పడం. 10. ఎన్ని స్థానములు గల సంఖ్యలకైనా సంకలన, వ్యవకలన, గుణాకార, భాగాహారాలను మనసులోనే లెక్కించి ఫలితాలు చెప్పడం. 11. సంఖ్యలకు స్క్వేర్

రూట్, క్యూబ్ రూట్‌లను చెప్పడం వంటి అసామాన్యమైన ప్రక్రియలను శాస్త్రిగారు అవలీలగా చేయగల సమర్థులు. వీరి అఖండ ప్రజ్ఞకు ముగ్ధులై అనేకమంది సంస్థానాధీశులు వీరిని తమ ఆస్థానానికి ఆహ్వానించి గౌరవించారు. మహా మహోపాధ్యాయ బిరుదును పొందారు. ఇంకా అనేక గౌరవాలు దక్కించుకున్నారు. శ్రీసీతారామ శాస్త్రిగారు వాగ్గేయకారులుగా కూడా ప్రసిద్ధులు. వీరు వర్ణాలు, పదాలు. జావళీలు రచించారు. భగవత్పరంగా, శృంగారాత్మకంగా కూడా రచనలు చేశారు. వీరు శ్లోకాలు, పద్యాలు కూడా రచించారు.

### దుడ్డు సీతారామ శాస్త్రి గారి రచనలు

### సామి రాదేమి (వర్ణము)

**రాగం: శంకరాభరణం** **ఆరోహణ: స రి గ మ ప ద ని స**

**తాళం: ఆది** **అవరోహణ: స ని ద ప మ గ రి స**

**పల్లవి:**

సా, స ని ద ప ద ని స ద ప మ గ గా ।
సా. మి . . రా . . . దే . . . మి
మ ద ప ప మ గ రి గ । స రి గ మ పా ద ని ॥
నే . . నె . . ట్లో . ర్తు . . . నే . .
స రి గ ని స రి స ని ద ప ద ని స రి స ని ।
ఏ . . మం . . టి . . నే . . . . . .
సా ప ద ప మ పా । ప మ గ మా ప ద ని ॥
. ఏ . . . మి పా . . ప మా . యె

**అను పల్లవి:**

స ని ద పా మ ద ప మ గ ప మ గ మ రి గ ।
ఏ . . మా . య . . . లా . . . . .
మ ద ప ప మ ప గ మ । రి గ మ ప ద ని సా ॥
డి . . పా . . లా . యె . . . . . .
ద ని స ని రి స ని స రి గ మ గ రి స ని రి ।
సా . . మి . . వే . . . ఖ . . . గో .
స నీ స ద ని స ప । ద మ ప గ మ ప ద ని ।
. పా . లు . . డు . మ . ర . చె . .

**ముక్తాయి:**

స రి ని స ద ని ప ద ని స ద ప మ గ రి గ ।
మ ప గ మ రి గ స రి । ని స రి గ మ ప ద ని ॥
గ మ గ ప మ ద ప ని ద స ని రి స గ రి గ ।
మ గ రి స ని ద ప మ । గ రి గ మ పా ద ని ॥

**చరణం:** పా ; ; మ ప గ మ రి గ స రి గ మ ।
నా . . సా . . . . . మి . . .
గా ; ; మ గ । గ రి స ని స రి గ మ ॥
ని . . తో . . . డి తే . . . .

**చరణ స్వరాలు:**

1) గా ; ; రీ ; సా ; నీ । సా ; రీ ; । ; గా ; మా ॥

2) గా ,మ గ రి గ మ గ రి స గ రి స ని రి ।
సా , ని రి స ని స । ద ని స గ రి మ గ మ ॥

3) మ ప ద మ ప గ మ ప రి గ మ ప స రి గ మ ।
ప మ ద ప మ గ రి గ । మ ప మ ప గ మ రి గ ॥
స ని స రి గ రి మ గ మ ప గ మ ప ద ని ద ।
ని స ని స రి స స ద । ని ప ప గ మ రి గ మ ॥

**31. వారణాసి రామసుబ్బయ్య :**

ఆంధ్ర గాయన వాచస్పతిగా పేరగాంచిన శ్రీ వారణాసి రామ సుబ్బయ్యగారు 1882 సం.॥ కార్తీక శుద్ధ పాడ్యమి రోజున పొన్నూరు గ్రామంలో శ్రీ వారణాసి రామకోటయ్య, లక్ష్మీదేవి దంపతులకు జన్మించారు. ప్రాథమిక సంగీత విద్య తండ్రివద్ద పూర్తి చేసి శ్రీరాజనాల వెంకటప్పయ్యగారి వద్ద తాన వర్ణాలు, కృతులు నేర్చుకున్నారు. అపూర్వ పండితులను మెప్పించగలిగేవారు. మహా విద్వాంసులైన శ్రీయుతులు తమరాడ సంగమేశ్వర శాస్త్రి, నందిగాన వెంకన్నగారి వంటి వారితో గౌరవింపబడ్డారు. ఒకసారి కదన కుతూహల రాగంలో విషమ పల్లవినిచ్చి పాడమనగా అతి చాతుర్యంతో పాడి మెప్పించారు. దక్షిణాది యాత్రలు చేసి అక్కడి అతిరధ మహారథులను సమ్మోహనులను చేశారు. కలకత్తా గాహతె భవనంలో వైలెన్‌పై బిలహరి రాగం వాయించి మహారాజా జితేంద్ర మోహన్ టాగూర్ వంటి వారిచే సత్కరిపంబడ్డారు. ఈయన జంత్రగాత్రజ్ఞులు. తమ గాత్రాన్ని రికార్డుల ద్వారా కూడా వినిపించారు. పొన్నూరు భావనారాయణ దేవాలయంలో స్వస్తి వాచకం పలికే ఉద్యోగంలో ఉండేవారు. అనేక లక్ష్యలక్షణ గ్రంథాలను చదివారు. రుద్రప్రియ, అభోగి, చారుకేశి, వీణాధరి, జగన్మోహిని రాగాలలో కృతులను

కల్యాణి రాగంలో ఆదితాళ, అటతాళ వర్ణాలే కాక గీతాలు, ఖడ్గ బంధాలు, నాగ బంధాలు, అనేక సంగీత సంబంధ వ్యాసాలు రాసి వాగ్గేయకారుల కోవలో చేరారు.

**32. హరినాగ భూషణం :**

సంప్రదాయ వైదిక కుటుంబీకులైన నరసింహశాస్త్రి కుమారులుగా లోక రీతిని తెలుసుకొని అపార సంగీత సాహిత్యాలను జన సామాన్యానికి వెదజల్లిన గొప్ప సంగీతజ్ఞులు. వీరు బందరు వాస్తవ్యులు. జంత్ర గాత్రాలలో పాండిత్యం కలిగిన విద్వాంసులై అనేక కీర్తనలను సంగీత సాహిత్య ఆధ్యాత్మిక సంబంధముగా కృతి భావమును తెలియజేశారు. వాగ్గేయకార రత్న బిరుదు కలిగి సుమారు 50 కీర్తనలను భైరవి, మలయ మారుతం, ఆనంద భైరవి, కల్యాణి, మాధవ మనోహరి, శంకరాభరణం, రీతిగౌళ రాగాలలో రాగ భావాన్ని తెలియచేశారు. బరోడాలో అఖిల భారత సంగీత సమావేశంలో 22 శృతులను ప్రస్థావించారు. అనేక సత్కారాలు పొందినప్పటికీ వీరు లౌకిక భావంతో శిష్యులకు తన కీర్తనలను స్వారస్యంగా నేర్పారు. పలు హరికథలు రాశారు. వాగ్గేయకారుల సాహిత్యాన్ని ప్రకాశింపచేశారు. వీరి ప్రసిద్ధ కృతులు : “మాధవ ప్రియే”.

**33. శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ :**

శర్మగారు 1893 వ సం॥లో జనవరి 23 వ తేదీన అనంతపూర్ జిల్లాలోని ‘కంబదూరు’ గ్రామంలో జన్మించారు. తల్లితండ్రులు కర్ణ మదకల కృష్ణమాచార్యులు, అలమేలుమంగమ్మ. శర్మగారు తెలుగు సంస్కృత భాషలు తల్లితండ్రులవద్ద నేర్చుకున్నారు. 1904 వ సం॥ లో మైసూర్ వెళ్ళి బ్రహ్మతంత్ర పరకాల మఠం నందు కొంతకాలం ఉన్నారు. అక్కడి మత గురువు శ్రీ శ్రీ కృష్ణ బ్రహ్మ తంత్ర స్వామి శర్మగారి విద్వత్ కౌశలాన్ని చూసి వీరికి మఠంయొక్క బాధ్యతలు అప్పగించారు. రాజ గురువుగారివద్ద సాహిత్యానికి సంబంధించిన విషయాలు, సంస్కృత గురువు పండిత్ రామ శాస్త్రిగారి వద్ద సంస్కృత సాహిత్యాలను నేర్చుకున్నారు. 1910 వ సం॥ లో మైసూర్ మహారాజా కాలేజీ లెక్చరర్‌గా వున్న శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి వద్ద తెలుగు, హిస్టరీ, ఫిలాసఫీ, ఇంగ్లీషు భాషలను అభ్యసించారు. శర్మగారు తమ అక్కగారైన యాదగిరమ్మగారివద్ద సంస్కృత, తెలుగు, కన్నడ, తమిళ, మరాఠీ భాషలలో అనేక పాటలను నేర్చుకున్నారు.

వీరు మొదట తల్లిగారివద్ద సంగీతాభ్యాసం చేశారు. తరువాత మహా విద్వాంసులైన వీణ శేషన్న, సుబ్బన్న, కరిగిరిరావు, మైసూర్ వాసుదేవాచార్య, బిడారం

కిట్టప్ప, చిక్కా రామ రాయ గార్ల సంగీతానికి ప్రేరేపితులైయ్యారు. ఐదు సంవత్సరాలు శ్రీ బిడారం కిట్టప్పగారివద్ద సంగీతాధ్యయనం చేశారు. శాస్త్రిగారు 1912 వ సం॥నుండి 1949 వ సం॥ వరకు మైసూర్ మహారాజా కాలేజీలో పండితులుగా విధులు నిర్వహించి తరువాత తిరుపతిలో కర్ణాటక సంగీత రీసెర్చ్ స్కాలర్‌గా అన్నమాచార్య సంకీర్తనా పరిశోధకులుగా శ్రీ వెంకటేశ్వర రీసెర్చ్ సెంటరునందు 1950 వ సం॥ నుండి 1958 వ సం॥ వరకు విధులు నిర్వహించారు. వీరి శిష్యులలో ముఖ్యులు శ్రీమతి సరోజమ్మ, టి.ఎస్. తాతాచారి, బుక్కపట్నం రామాచారి, వి. వి భానగిరి లక్ష్మి, నరసింహాచారి, శ్రీమతి నాగమణి, ప్రభావతి, హరిణి, రాళ్ళపల్లి అనంత ఫణి సాయి, శ్రీమతి ఊర్మిళా, సురభి తదితరులు.

ఆనంద భారతి అనే సంస్కృత పత్రిక, మీరాబాయి అనే ఖండకావ్యం 1911వ సం॥ లో, తారాదేవి 1911వ సం॥ లో, వేమన. నాటకోపన్యాసములు 1928 వ సం॥ లో, శాలివాహన గాథా సప్త శతి సారము తెలుగు అనువాదము 1932 వ సం॥ లో, సారస్వతా లోకము 1954 వ సం॥ లో, జాయపసేనాని 'నృత్త రత్నావళి' తెలుగులో అనువాదము 1969 వ సం॥ లో, ఆర్య సంస్కృత కావ్యం సుందర పాండ్య తెలుగులో అనువాదం 1970 వ సం॥ లో రాశారు. వీరికి 1979 వ సం॥ లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా, 1974 వ సం॥ లో సంగీత కళానిధి, అదే సం॥ లో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వారి డాక్టరేటు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంగీత నాటక అకాడమీ వారి కళా ప్రపూర్ణ, బెంగుళూరులోని గాయక సమాజంవారి సంగీత కళారత్న గౌరవాలు లభించాయి.

వీరు అనేక గీతాలు, వర్ణాలు, తిల్లానాలు అపూర్వ రాగాలలో రచించారు.సుమారు 300 ల అన్నమయ్య సంకీర్తనలకు స్వర రచన చేశారు. వాటిలో 100 సంకీర్తనలు ప్రచురించారు.

**మోహన సురుచిర -సుద్ధ సమంతిని - ఆదితాళం**

ప॥ సద సరిగ రిరిస॥ సరిగరి రిససధ సా; , ॥
మో.హనసురుచిర॥ రూ... . . . .ప . . ॥
సధ సరి దపమగ రిస। సరిగరి రిససధ సా , స ॥
మో.హన సు.రు.చిర । రూ. . . . . . ప .వి ॥
సరి గగమమ మమ। రి, , గ మా మగపమ గరిసరి॥
మో.చితభవ భయ । తా . . ప . . . . . . . ॥
సరి గమ పపపప । పాపమగమ పదపమ గరిసరి॥

మో.చిత భవభయ। తా. . . .  ప . . . . . . . ॥

అ॥ పామ గా గగమ। పదసరి సా; స॥
శ్రీనాథ వికల। చి.త్తదు రా.:..ప

2. పామ పమగా గగమ।పదసస సరిగరిరిససా।
శ్రీనాథ . . వికల। చి .త్త దు రా....ప

3. పామ పమగా గగమ। పదసరి గాపమ॥
శ్రీనాథ . . . వికల । చిత్తుదు. రావ.॥
గారిసరి దస పదపద। సా; గమ దదపమ గరిసరి॥
శీలధీ . ర . చే . . . ల. మణి దీ. . . ప . . ॥

చ॥ గా ,పమ గా,రి సరి। గా, దసరిగమ॥
శ్రీనా . . . ; . । ధ సతతవర॥
పాగమ పదపమ గా రిసస। సరి గరిస దసస॥
మా . . . నం దమయ । మయివిహరసదయ॥
భానుచంద్ర బింబాంత విహర
భావదూరయామయచారా॥

చిట్టస్వరం
సరి సగ రిగ దసరి సమగ గరిసరి। సా,దాసా, దప దపమ గమ॥
సరిగమపద మపదస పదదస సరి। సరిగ సరిస దమ పదపమ గరిసరి॥

### 34. శ్రీ పట్రాయని సీతారామ శాస్త్రిగారు :

సీతారామ శాస్త్రి గారు వికారినామ సం॥ ఫాల్గుణ శుద్ధ విదియ నాడు 1900 సం॥ మార్చి 17వ తేదీన విజయ నగరం జిల్లా బొబ్బిలికి దగ్గరగా ఉన్న గుడివాడలో జన్మించారు. వీరు ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు చక్కగా పాడేవారు. తండ్రి శ్రీ నరసింహ శాస్త్రి గారు పేరు పొందిన గొప్ప విద్వాంసులు. అందువల్ల భక్తి, సంగీతం శాస్త్రిగారికి జన్మతః అబ్బాయి. వీరి తండ్రి దక్షిణాదికి చెందిన నంజుడయ్యగారితో కలసి ఆంధ్ర దేశంలో ఎన్నో కచేరీలు చేశారు. నరసింహ శాస్త్రి గారి వద్ద శ్రీ నంజుడయ్య గారు రాగం, తానం, పల్లవి ప్రస్తారం ఇంకా ఎన్నో మెళకువలు నేర్చుకున్నారు. నంజుడయ్యర్ గారివద్ద శాస్త్రిగారు ఎన్నో కృతులు నేర్చుకున్నారు. అటువంటి గొప్ప

విద్యాంసుని పుత్రులు శ్రీ సీతారామ శాస్త్రి గారు. వీరి మొదటి గురువు తంజావూరులో అభ్యాసం చేసిన శ్రీ మధునాపంతుల పేరయ్య శాస్త్రి గారు. శాస్త్రి గారి ఇంటి పేరు పూర్వం 'ధానం'. వీరి పూర్వీకులు ఒకరు సైనిక విభాగంలో 'పట్రాయుడు' అనే హోదాలో ఉండేవారట. అందుచేత పట్రాయనిగా వీరి ఇంటిపేరు స్థిరపడింది. బాల్యం నుండే ఏకసంతాగ్రాహి ఐన వీరు ఆడుతూపాడుతూనే తాతగారి వద్ద అక్షర స్వీకారం చేసి బాల రామాయణం కంఠస్థం చేశారు. దేశాటనం చేస్తూ సంగీత యాత్రలో అనేక జమీందారుల సన్మానాలు పొందుతూ, బరంపురంలో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. తన తండ్రి వద్ద 10వ ఏటనుండి సంగీత శిక్షణ ప్రారంభించి తండ్రితో కలసి పాఠాలు చెప్పేవారు. అందరూ నరసింహ శాస్త్రిగారిని పెద్ద గురువులని, సీతారామ శాస్త్రి గారిని చిన్న గురువులని అనేవారు. సరస్వతి కటాక్షం పరిపూర్ణంగా పొందిన వీరు తన 16వ ఏట బరంపురంలో మొదట కచేరీ చేసి స్వర్ణ పతకం బహుమానంగా పొందారు. అప్పటికే పద్యాలు వ్రాయడం, సంగీత రచనలు చేయడంలో సిద్ధహస్తులయ్యారు. వీరికి భూములు బొబ్బిలిలో ఉండడం వలన, సాలూరులో సంగీత విద్యాభిలాషులు ఎక్కువ మంది ఉండడంవల్ల సాలూరు వాస్తవ్యులయ్యారు. కుటుంబ పోషనార్థం మాత్రమే ధనార్జన చేస్తు విద్యార్థులకు ఉచితంగా సంగీత పాఠాలు చెప్పేవారు. చిన్న వయస్సులోనే వైరాగ్య ప్రవృత్తి కలిగి జీవితాన్ని సంగీతానికి అంకితం చేశారు. 1932వ సం॥లో సాలూరు పౌరులు వీరి కోసం ఒక సంగీత పాఠశాలను నిర్మించారు. కొన్నాళ్ళకు విజయ నగరంలో విజయ రామ సంగీత పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరి విజయ నగర వాస్తవ్యులయ్యారు. వీరివద్ద సంగీతం నేర్చుకున్నవారిలో ముఖ్యులు ఘంటసాల వెంకటేశ్వర రావు, సరస్వతుల వెంకటరావు, తంపెళ్ళ సత్యన్నారాయణ, బురిడి లక్ష్మీనాయుడు, పెమ్మరాజు గోపాలరావు, శాస్త్రిగారి కుమారులైన సంగీతరావు, నారాయణ మూర్తి, ప్రభాకరరావు గార్లు ముఖ్యులు. శాస్త్రిగారికి 'సంగీత భూషణ' అనే బిరుదు కలదు. 1947 వ సం॥లో 'అమృత వాణి' అనే పత్రికలో వీరు రాసిన 'పోతనామాత్యుడు', 'త్యాగబ్రహ్మ' అనే వ్యాసాలు ప్రచురించబడ్డాయి. సంగీత, సాహిత్య సమ్మేళనం అనే శీర్షికలో తాను సంగీత లక్ష్య, లక్షణ విశేషాలతో రచించిన వర్ణాలు, స్వర జతులు, కృతులు, గేయాలు ప్రచురించారు. ఈయన రచించిన కృతులు తెలుగు, సంస్కృత భాషల్లో స్వర యుక్తంగా ఉన్నాయి. కొన్ని భక్తి రంజని ద్వారా ప్రసారమయ్యాయి. 22వ మేళకర్త ఖరహర ప్రియ జన్యమైన 'స్మృతి' అనే భాషాంగ రాగాన్ని సృష్టించి గానం చేశారు. వీరి శాస్త్ర పాండిత్యానికి ఇది ఒక మచ్చు తునక. శాస్త్రిగారు రాగాలాపనలో రాగ, లయ, తాళ గతుల్లో శ్రవణ పేయమైన విన్యాసాలు, గానంలో భావోద్దీపన

ప్పుష్కలంగా ఉండేవి. వీరు కీర్తి కోసం పాటుపడని నిష్కామ కర్మ యోగి. శాస్త్రిగారిని గురించి సంగీత సాహిత్య ఉభయ భాషా ప్రవీణులైన కీ.శే. లక్ష్మీ నారాయణ శాస్త్రి గారు ఇలా అన్నారు.

'నాదబ్రహ్మను గొల్చి, తన్మయ రసాతభావంబు సాధించి
న్మాధుర్య స్వర,రాగ, భావముల రామస్వామిసర్చించి
న్మోదమ్మున్ సులభ క్రియన్ రసికులన్ రప్పించి మెప్పించి యా
త్రీదేవోత్తమ సీతా రామ గురు వర్ణింపంగ శక్తుండనే'.

వీరు మృదుభాషి, వ్యుత్పత్తి కన్న ప్రతిభ, ప్రతిభ కన్న వ్యక్తిత్వము వీటన్నిటి కలగలపు శ్రీ శాస్త్రి గారు.

**35. మునుగంటి వెంకట్రావు పంతులు :**

తండ్రి శ్రీరామ్మూర్తి గారి వద్ద ఉత్తమమైన శిక్షణ పొంది స్వర లిపి రాయడం నేర్చారు. ఈ ప్రకరణంలో విన్నది చురుకుడా, సాంకేతిక పరిజ్ఞానం అలవడింది. రాగం, స్వరం, నెరుపు, విన్న వెంటనే నేర్చుగా పాడటం వెన్నతో పెట్టిన విద్య అయింది. క్షేత్రయ్య పదాలు అనేకం నేర్చి రాగాత్మను తెలిసికొనడం సులువైంది. వీరి శిష్యులలో ఓలేటి వెంకటేశ్వర్లు, వింజమూరి సీత అనుసూయ, రామశాస్త్రి ప్రధానులు. హిందూస్థానీ సంగీత లక్షణాలు తెలుసుకొని రెండు సంప్రదాయాల్లో కచేరీ నిర్వహించిన పెద్ద విద్వాంసులు. సంప్రదాయంగా శ్రీరామ గాన సభను ప్రారంభించి అనేకులకు శాస్త్రీయ సంగీత అవగాహన పెంచారు. మునుగంటి వారి పాటలో భావం, రసావేశం ముఖ్యమైనవి. వీరికి కచేరీ చేయడం కంటే శిష్యులకు నేర్పడంలో ఉత్సాహం మెండుగా ఉండేది. తెలుగు వారి గాన శైలిని స్థాపించిన ప్రసిద్ధ విద్వాంసులు. ఆయన గాన శైలి సంప్రదాయం మనోధర్మాంశాలు కొన్ని ఓలేటి గారి గాత్రంలో గమనించవచ్చు. అనేక రచనలు, వర్ణాలు, కీర్తనలు రాశారు. అందులో 'నీవేగతి' అనే ప్రవృత్తి రాగంలో (28 జన్యం) గమపదనిస, సనిసమగస) ఆది

ప     నీవే గతి భవానీ పతి భవమందు పాపములు బాపవే ॥
అ     భావజారి నీ పాద పద్మముల సేవింతుర చెలిమిచూపురా ॥
చ     దేవ దేవ భూ దేవ దేవమని భావ మందిరా పరమ సుందరా
భావిసుర తా కీనమహిమ ఏ విధాన వర్ణింప నేర్తురా ॥

**36. ధేనువకొండ సుబ్బారావు :**

శ్రీ సద్గురు త్యాగరాజ స్వామిని సందర్శించిన మహాభక్తులు. ధేనువకొండ వీరి స్వగ్రామం. తండ్రి చిన్నయ పంతులు త్యాగరాజ స్వామి ప్రశిష్యులు. 12 ఏళ్ళ

శుశ్రూషచేసి సంగీతం నేర్చుకుని వాగ్గేయకారులుగా ప్రసిద్ధి చెందారు. 21-4-1903 నుండి 1970 సం॥ మధ్య జీవించారు. అనేక కీర్తనలు రాసినప్పటికీ ఆకాశవాణి విజయవాడ కేంద్రం 25కీర్తనలను భద్రపరిచింది. ప్రసిద్ధ నటులు. శ్రీపాద కృష్ణమూర్తి, కాశీ కృష్ణమాచార్యులవంటివారి మెప్పుపొందారు. మహావైద్యనాథయ్యంగార్ మేళరాగమాలికను మొదట వీరే పాడినట్లు తెలుస్తుంది. సంగీత విద్వాంసులైన పద్మావతీ సాలగ్రాం వీరియొక్క సంగీత ప్రతిభను, దర్వకత్వమును గౌరవించారు. చదలవాడ సుబ్బయ్య, రామానుజసూరిగార్ల ప్రక్కవాద్యాలతో అనేక కచేరీలు చేశారు. వీరి శిష్యులలో ప్రథములు పోరూరి లక్ష్మీ నరసింహారావు, పోలంరాజు సీతారామయ్య. చదలవాడ శ్రీ రఘునాయక స్వామి క్షేత్ర దైవము మరియు ధేనువకొండ వేణు గోపాల స్వామిపై పలు కీర్తనలు రాశారు. ముఖ్యమైన రచనలు 'దైవలలామా శ్రీరామా' అనే తిల్లంగ్ రాగకృతి సారంగ తరంగిణి రాగంలో 'రాముని భజనకురారె', 'నిన్నాదుకున్న' శుద్ధ సావేరి, 'మధుసూదన' హంసానంది రాగంలోనిది. ముఖ్యంగా ఆరభి రాగ వర్ణం చాలా ప్రసిద్ధమైనది. వీరు 'పుష్కరిణి' అనే సగమదనిస – సనిదపమగాస, 20వ మేళమూర్ఛనకి వాడారు. వీరు ఆరువేల నియోగులు.

**37. శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తుల వెంకట నారాయణాచార్యులు :**

నారాయణాచార్యులుగారు 1902 సం.లో తూర్పు తక్కెళ్ళపాడు అగ్రహారంలో జన్మించారు. వీరి తండ్రి మహా పండితులు. నారాయణాచార్యులు తన తండ్రివద్దే వేదము, సంస్కృతం అభ్యసించారు. తర్వాత తిరుమల నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యుల వద్ద సంగీతం ప్రారంభించి, అసమాన ప్రజ్ఞ గడించడంతో వీరి గురువుల వీరికి తన వీణను ఇచ్చి ఆశీర్వదించారు. తర్వాత గుంటూరు వచ్చి అక్కడ స్థిరపడ్డారు. తర్వాత ప్రముఖ విద్వాంసుల వాద్యములు విని, అందులోని విశేషాలను గ్రహించాలనే ఉద్దేశ్యంతో, ఆశయంతో దేవ పర్యటన ప్రారంభించి, వీణా వాద్యంలో ప్రముఖులైన వీణ శేషన్న, ధనమ్మాళ్, కారైకుడి సాంబశివన్ మున్నగు వారి దగ్గరకు వెళ్ళి, వారి వాద్యాలలోని విశేషాలను గ్రహించారు. శాస్త్రి గారు వీరిని కాకినాడ తీసుకుని వెళ్ళి, సరస్వతి గాన సభాధిపతులైన శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణ మూర్తి గారికి పరిచయం చేశారు. నారాయణాచార్యులవారి వీణావాద్యానికి ముగ్ధులై ప్రతి సంవత్సరం ఆచార్యులవారు కచేరీని ఏర్పాటు చేసేవారు. ఆచార్యులుగారు ఒక సంవత్సరం సభాధ్యక్షులుగా కూడా నియమితులయ్యారు. వీణా వాద్యంలో దేశాటన చేసి అఖండ ఖ్యాతినార్జించారు. ఆచార్యులవారి వాద్యం ఎంత విన్నా ఎప్పటికప్పుడు కొత్తదనం, కొత్త పోకడతోకూడి మనస్సుకు ఆనందాన్ని కలిగించేది. ఉపాసనాపరులు. ఆంధ్రదేశంలో అనేకచోట్ల కచేరీలు చేసి ప్రశంసలందారు. వీరి వాద్యం మద్రాసులో శ్రీ టైగర్ వరదాచార్యులవారు విని

ఎంతో ప్రశంసించి సన్మానించారు. ఆచార్యులవారికి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఏకాంత సేవా సందర్భంలో నలుబది రోజులు వీణా వాదన చేసే అవకాశం కలిగింది.

ఆంధ్ర యూనివర్సిటి బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబరుగా, మద్రాస్ మ్యూజిక్ అకాడమీ సభ్యులుగా, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఎక్స్‌పర్ట్ కమిటీ సభ్యులుగానేకాక ఇంకా ఎన్నో ఉన్నత పదవులనలంకరించారు. సంగీత శాస్త్ర ప్రవీణ, గాంధర్వ కళానిధి, వైణిక శిరోమణి, వీణాచార్య మొదలైన బిరుదులు లభించాయి. ఆచార్యులవారికి పరిశోధనలపై కుతూహలంతో వీణల విషయమై చాలాకాలం పరిశోధనలు చేసి, ఇరవై ఒక్క తంత్రులతో 'మత్త కోకిల' అనే వీణను తయారుచేసి, అన్ని తంత్రుల ఉపయోగాన్ని సప్రమాణంగా ప్రదర్శించి ప్రొ.పి.సాంబమూర్తి గారివంటి సంగీతజ్ఞుల మన్ననలను పొందారు. గొప్ప వాగ్గేయకారులు. చాలా విశేషమైన రచనలను చేశారు. 'జాతిబేధ సప్తతాళ సమిత శతరాగరత్నమాలిక' అనే సర్వోత్తమమైన కీర్తన గ్రంథాన్ని రచించారు. 'సరిగమపాదసని' పంచ రత్నాలు, 'పద్మావతీ రాగ నక్షత్ర మాలిక', 'బంధ స్వరావళి', 'గాంధర్వ వేదామృతం', తల్పగిరి రంగనాథుని కీర్తనలు', అన్నమాచార్య సంకీర్తన కుసుమాంజలి' అనే వివిధ గ్రంథాలు రాశారు నారాయణా చార్యులవారి రచనలు అన్నీ కూడా ఉన్నత ప్రమాణాలు కలిగి సంగీత విద్వత్‌లోకం ప్రశంసలందుకున్నాయి.

### తల్పగిరి రంగ నాథుని కీర్తనలు

### పూర్వ కళ్యాణి రాగము - చ. రూపక తాళము

ప॥ నిన్ను పొగడవచ్చి వాడ - నిఖిలలోకాధార రంగా.

అ॥ మున్ను శేష శైల వాసు - నెన్నో విధముల బొగడి
తిన్నగాను తల్పగిరిపై - నున్న మిన్నయైన దేవ॥

చ॥ అన్ని దేవులకును నీవు - ఆదిదేవుడనుచు
విన్న నీ కథలు ఎన్నో - ఉన్నవయ్య పద్మనాభ
కన్నతండ్రివలెను నన్ను - కనికరముతో కాపాడు
నిన్నె నెరనమ్మినాడ - నిజముగ నారాయణా ॥

### సావేరిరాగము - ఆదితాళము

స - కలియుగదైవమౌ కమలానాభునికాంత! -
పలువిధములనిన్ను భజించించెదనమ్మ
ఆ- నిలవరముగ పద్మపురమునందుండి - కలకలమను ముఖకళలతో నిండియున్న
ద - ఆసచే నీ పురవాసముజేయువారి - వేసట లెల్లదీర్చి బ్రోతునని నిన్ను

భూసురకాంతలు భువనమందు చాట- ఆసమించి నారాయణీ ! వచ్చితివమ్మ

**38. శొంఠి సీతారామయ్య : .**

సీతా రామయ్యగారు 1903వ సం॥లో జన్మించారు. సంగీత విద్వాంసులైన వీరి తండ్రి శ్రీ శొంఠి లచ్చయ్య శాస్త్రిగారు పిఠాపురం వాస్తవ్యులు. వీరు సుప్రసిద్ధ శొంఠి వెంకట రమణయ్యగారి వంశానికి చెందినవారు. సీతారామయ్య గారు తన తండ్రివద్దే సంగీతాన్నభ్యసించారు. వీరు గొప్ప వాగ్గేయకారులు. రామాయణ, భాగవత గాథల ఘట్టాలనుండి వందలకొద్ది కీర్తనలు రచించారు. భగవద్గీత 18 అధ్యాయాలలో నుంచి 186 కృతులు, రామాయణం బాలకాండ, అయోధ్య కాండలనుండి 186 కృతులు రాసి స్వయంగా స్వరపరిచారు. శ్రీ కృష్ణ జననానికి సంబంధించి 25 కృతులు రాశారు. 50 తాన వర్ణాలు రచించారు. ఆంధ్ర గీర్వాణ భాషల్లో సుమారు 600 కృతుల వరకు రచించారు. ఆధునిక వాగ్గేయకారుల్లో ఇంత బాహుళ్యమైన రచనలను ఎవ్వరూ చేయలేదు. తెలుగు, సంస్కృత భాషల్లో వీరు రచించిన తాన వర్ణాలు, కృతులు గొప్ప స్థాయి కలిగిన రచనలు.' సీతారామ' ముద్రను వీరి రచనలలో చూడవచ్చు.

**39. మహేంద్రవాడ బాపన్న శాస్త్రి :**

శ్రీ బాపన్న శాస్త్రి గారు 1904వ సం॥లో తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకాలోని ఇంజర గ్రామంలో సూరమాంబ, కామయార్య దంపతులకు జన్మించారు. తండ్రి గాత్ర విద్యలో ప్రావీణ్యం 0కలిగి గంభీరమైన గాత్రంతో ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలను గానం చేసేవారు. కవిత్వంలో కూడా నిష్ణాతులు. వీరు 'వ్యాసేశ్వర శతకము'ను రచించారు. బాపన్న శాస్త్రిగారు చిన్నప్పటి నుండి సంగీతాభిరుచి కలిగి, శ్రీ రేగిళ్ళ జగన్నాథ శాస్త్రి తర్వాత శ్రీమాన్ శృంగారం అలహ సింగరాచార్యులవారి శిక్షణలో ఉత్తీర్ణులయ్యారు. వీరు అనేక చోట్ల కచేరీలు చేసి అఖండ ఖ్యాతినార్జించారు. చక్కని గాత్ర సంపద కల వీరి పాటను 1934వ సం॥లో కొలంబియా కంపెనీవారు రికార్డు చేశారు. శారీరక, మానసిక దౌర్భల్యం ఏర్పడినప్పటికీ లెక్క చేయకుండా అనేక సంగీత రచనలు చేశారు. వీరు సుమారు 150 కీర్తనలను, 30 తాన వర్ణాలను, 15 జావళీలను రచించారు. వాటినుండి 50 కృతులు, 10 తాన వర్ణాలు, 10 జావళీలు కలిపి 'హరిహర కృతి మంజరి' అనే పేరుతో ప్రచురించారు. వీరు తన సొంత కీర్తనలను సుమారు 5 సం॥ల పాటు ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి వినిపించారు. 'నవ రచనలు' అనే శీర్షికతో 10 కీర్తనలను రేడియోవారు రికార్డు చేశారు. శాస్త్రిగారి ముఖ్య శిష్యులలో ముఖ్యులు సర్వశ్రీ శ్రీ పాద రామమూర్తి, మహేంద్రవాడ కామేశ్వర రావు, షేక్ మదీనా, కొడమర్తి సాంబశివరావు, తాతపూడి సుబ్బరాయ శాస్త్రి, శ్రీమతి నాయుడు సత్యవతి తదితరులు.

## 40. శ్రీమతి జాగర్లమూడి జానకమ్మ :

జానకమ్మ గారు సుమారు నూటయాభై సంవత్సరాల క్రితం తెనాలి ప్రాంతానికి చెందిన సద్వంశంలో జన్మించిన స్త్రీ. వివాహానంతరం భర్త శ్రీ వెంకట రామయ్య గారి రైల్వే ఉద్యోగ రీత్యా తమిళనాడులో తిరుచినాపల్లిలో స్థిరపడ్డారు. అతి సామాన్య గృహిణిగా సంసార జీవితాన్ని గడుపుతూ భగవత్ చింతనతో జీవితాన్ని గడిపిన సాధ్వీమణి. సంగీతంలో చిన్నప్పటి నుంచే ప్రవేశం ఉండటం వలన ప్రతీరోజూ భర్త ఉద్యోగానికి వెళ్ళాక తిరుచినాపల్లి కొండపై నెలవున్న విచ్చిపిళ్ళైయార్ (గణపతి) గుడి వద్ద కూర్చుని గుడి తలుపులు మూసే వరకు తనకు వచ్చిన, తోచిన పాటలు పాడేవారు. తన కుమార్తెలలో ఇద్దరు కుమార్తెలకు (బాలంబ, సుగంధి) సంగీతం నేర్పించి ప్రతీ ఏటా మైసూర్ ఉత్సవాలలో పాడించేవారు. వారిలో ఒకరైన బాలాంబ తరువాతి కాలంలో ఈ నాటి సంగీత భీష్మాచార్యులు డా॥ శ్రీ పాద పినాక పాణి గారి సతీమణి. జానకమ్మ గారు కృష్ణ భక్తురాలు. అనుక్షణం తనకు కలిగిన ఆనందం గాని జీవితంలో పడుతున్న కష్టాలు గాని ఆ పరమాత్మునికి పాటల రూపంలో నివేదించుకునేవారు. వారి రచనలో యక్షగానాలు, గేయ నాటికలుగా ప్రదర్శించే విధంగా ఉంటాయి. ఇతరత్రా మంగళ హారతులు, దేవతా ప్రార్థనలు, వర్ణనలు, సంవాదాలు, పద్యాలు అనేక విధాలైన రచనలు ఉన్నాయి. ఒక కుమార్తెకు వివాహం చేసి ఆ కాలంలో మలేషియా దేశం పంపుతూ సముద్రపు ఒడ్డున మాతృ హృదయం దుఃఖం తట్టుకోలేక 'కావ మహానుభావ, కరుణతో ఈ దంపతులను' అని పాటగా ప్రార్థించింది. రామాయణ కథను రాగ మాలికగా రాయాలని సంకల్పించి ఉయ్యాల బల్లపై కూర్చుని మొదలు పెట్టి ఆ తర్వాత ఆలోచన రాక అలా ఉయ్యాల బల్లపై తలవాల్చి కునుకు తీశారు. ఆ సమయంలో ఒక చిన్న బాలుడు స్వప్నంలో వచ్చి నోటినిండా పాలు పుక్కిలించి ఈవిడ ముఖంపై ఉమ్మిగా ఆ చిందువులన్ని అక్షరాలుగా కనిపించి వెంటనే లేచికూర్చుని రాగమాలిక పూర్తి చేశారు. ఈమెకు రెండు సార్లు యముడు కలలో కనిపించగా నాకు కుమార్తెల వివాహ బాధ్యత ఉంది. ఇప్పుడు రానని రెండు సార్లు చెప్పినట్లు వారి వివాహం అయ్యాక మూడవ మారు కనిపించగా అప్పటికి ఇంకో కుమార్తె వివాహం ఉన్నప్పటికీ నా అవసరం లేదు నేను వచ్చేస్తానని చెప్పినట్లు, ఆ తరువాత కొద్ది కాలానికే పరమపదించారు. సంస్కృతంలో కూడా వీరి రచనలు ఉన్నాయి. సాహిత్యంలో కూడా జానకమ్మ గారికి ప్రవేశం ఉందనడానికి వీరి రచనలలో కనిపించే భావం.

హంసానంది - ఆది

ప॥ నటనమాడుచురారా నా హృదయ విహార। నళిన మృదుశరీర ॥

అ॥ కుటిలకుంతలము నిటులంబుపై నాడ। నీటగుకన్నులు నిగనిగలాడ

చ॥ మందగమనసుందరవయ్యారా బృందావన రాధావిహారా। నందగోపకుమార రారా చందన సీతల ముఖ సుకుమారా ॥ నటన॥

**41. శ్రీ దొక్కా శ్రీ రామమూర్తి :**

1907వ సం॥ సెంబరు 31వ తేదీన అనంతపురం తాలూకా వక్కలంక గ్రామంలో శ్రీమతి సుందరమ్మ, శ్రీ సోమనాథ శాస్త్రి దంపతులకు శ్రీ రామమూర్తిగారు జన్మించారు. తండ్రి గొప్ప సాహితీవేత్త. జ్యోతిష, ఆధ్యాత్మిక రంగాల్లో ప్రవేశం కలవారు. వీరి కుటుంబంలోని వారంతా కర్ణాటక సంగీతాన్ని ఊపిరిగా చేసుకుని జీవించినవారే. చిన్నతనంలో తన నానమ్మ గారివద్ద రామదాసు కీర్తనలు, ఎడ్ల రామదాసు, తూము నరసింహదాసు గారి కృతులు నేర్చుకుని దేవాలయాల్లో జరిగే భజన కార్యక్రమాల్లో పాడి పలువురి ప్రశంసలందుకున్నారు. వీ పిఠాపురంలో బ్రహ్మ శ్రీ సంగమేశ్వర శాస్త్రి, శ్రీ వేమాన దొర గారు, బ్రహ్మ శ్రీ రేగిళ్ళ బుచ్చయ్య శాస్త్రుల గారివద్ద సంగీతాన్ని అభ్యసించారు. శ్రీయుతులు దుడ్డు సుబ్బయ్యగారి వద్ద, చేవలి సోమయాజులుగారి వద్ద, కొచ్చెర్ల కోట రామరాజుగారివద్ద తాన వర్ణాలు నేర్చుకున్నారు. కొంతకాలం మైసూర్ లక్ష్మణ రావుగారి వద్ద కూడా సంగీతాన్ని అభ్యసించారు. 1929వ సం॥లో చిదంబరంలో శ్రీ రాజా అన్నామలై చిట్టియర్ మ్యూజిక్ కాలేజీలో ఆంధ్ర దేశం నుండి వచ్చిన ప్రప్రథమ విద్యార్థిగా చేరి అక్కడ త్రిమూర్తుల బాణీని ఆకళింపు చేసుకున్న శ్రీ టి. ఎస్. సబేసయ్యర్, శ్రీ కె. పొన్నయ్య పిళ్ళై గార్లవద్ద అపూర్వ రాగాల్లో కొన్ని వందల కృతులు నేర్చుకున్నారు. అక్కడే శ్రీదేశ మంగళం సుబ్రహ్మణ్యయ్యర్ వద్ద వీణా వాదాన్ని నేర్చుకున్నారు. సుమారు ఒకటిన్నర సం॥ కాలంపాటు శ్రీ త్యాగరాజ కళా నిలయంలో సంగీతోపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహించి, అనంతరం విశాఖ పట్నంలో 1942వ సం॥ వరకు అక్కడే ఉన్నారు. 1937వ సం॥లో ఆడిషన్ అవసరం లేకుండానే మద్రాసు, తిరుచినాపల్లి, హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రాలలో పలు కచేరీలు చేశారు. వీరు సుమారు 25 సం॥లు మద్రాస్ మ్యూజిక్ అకాడమీ సంగీత సభల్లో, ప్రముఖ విద్వాంసుల సమక్షంలో అనేక కచేరీలు చేశారు. లక్ష్య, లక్షణ సంగీత గోష్ఠులలో పాల్గొన్నారు. 1948వ సం॥ నుండి విజయ నగరం మహారాజా కాలేజీలో అధ్యాపకునిగా, అనంతరం ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. వీరు ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ మెంబరుగా, ఆంధ్రా యూనివర్సిటి బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబరుగా పనిచేశారు.

శ్రీ రామ్మూర్తిగారు అష్టోత్తర శత రాగాంగాది వర్ణమాల అనే గ్రంథాన్ని 1978వ సం॥లో రాశారు. ఇది 1982వ సం॥లో ముద్రించబడింది. ఇందులో 72 మేళ రాగాల్లో రచనలు, 36 జన్య రాగాల్లో చేసిన రచనలు ఉన్నాయి. ముందు శ్రీ రాగాది పంచ ఘన రాగమాలికా వర్ణం అటతాళంలో చేసి, దీనిలోని చిట్ట స్వరాలన్నిటిని పంచ ఘన రాగాల్లో చేశారు. ఈ రచన ఆధారంగానే మిగిలిన 108 వర్ణాలు కూడా రచించి 4 భాగాలుగా చేశారు. మొదటి భాగంలో 36 శుద్ధమధ్యమ మేళ రాగ వర్ణాలు, రెండవ భాగంలో 36 ప్రతి మధ్యమ మేళ రాగ వర్ణాలు, మూడవ భాగంలో శుద్ధ మధ్యమ మేళ జన్య రాగ తాన వర్ణాలు 18, నాల్గవ భాగంలో ప్రతి మధ్యమ మేళ జన్య రాగ తాన వర్ణాలు 18 రాశారు. ఈ వర్ణాల సాహిత్యం దైవ పరంగాను, ప్రతి వర్ణంలో ఆయా రాగ ముద్ర, స్వరకర్త ముద్ర (స్వనామ ముద్ర) వాడారు. ఈ రచనలలో సమారు 35 తాళాలను ఉపయోగించారు. ఇదేకాక వీరు శాస్త్రీయ సంగీత దర్పణం అనే గ్రంథాన్ని రచించారు. ఇది 1986లో ప్రచురించబడింది. వీరి రచనలలో ఎక్కువగా ఆది తాళం ఉపయోగించబడింది. ఈ రచనల శైలి కొన్ని కృతులను, కొన్ని కీర్తనలను పోలి ఉన్నాయి.

**నామరూపములేే - వనస్పతి రాగం - త్రిశ్రజాతి త్రిపుట తాళం**

ప॥ ;మపదా. పమగామా ॥ పాదానీ–దా– పదనిస ॥
;నా. . . మ . . రూ ॥ ప . ము.లు. లే. . . ॥
నీ;నిస – దాని – నిదపా॥ దనిసా; – నిదరీస – నిదపా॥
నీ;నా. – ద . – ప . . ॥ రా. . ; –గి . . . – ని. . ॥

2) దనిదపనిద – మదపమ – గారిస॥
నా. .ప. . – రూ. . . – ప . .॥
స రిరిమమా – పదనిద – నిసరీస॥
ము.లులు . – లే . . . – ని ... ॥
రీరీసరీ – సనిదా – మపదప ॥ నీదానీ – పదదప – మా;॥
. .నా. – గ . . – ప . . . ॥ రా . . – గి . . . – నీ ;॥
మా;దప – పమగా – రీసా ॥ సరిమగమా – గమపమ – మపదా॥
ఏ ; మ. – ని . . – ని ను॥ నా. . . . – ఎ . . . – ద . . ॥
పాదానిస . రీ ; – నిసనిద ॥ పదమదపమ – గామా – పా ; ॥
ద ల తు. . నే . –మా.. . ॥ యు.. . . . – . . – మా ॥ నిలుపు

అ.ప॥ ;నీ - దా - నీ॥ పదనిదనీ - దనిసా - నిసనిద ॥
;కా- మా- క్షి ॥ వై. . . . - క . . - చి . . . ॥
పనిదపమమప - గా . రీ సా ॥ సరిమపదా - దానీ - దా ; ॥
. . . . . మీ. - నా . క్షి . ॥ వై . . . . - మ ధు . ర ; ॥
నిసరిసనిస - నిదదని - సా సా ॥ రీ . రీ .- రీససరీ - మరీమా ॥
నా.. .మ. - . .రూ. - . ప ॥ ము . . - ల.తో. - . . . ॥
గమగమపమ - గాగారీసా ॥ దానీరీస - సనినీ - నిదదా ॥
అ . . . . . - మ్మా.వే . ॥ చే . సి . - నా.. - వా. . ॥

నామరూపము - 2వ సంగతి పాడి నిలుపునది

చరణములు :

1) ; పాదా - దపమా - మా ॥ గమమపపమ - గాగరి - రిససా ॥
; కా . - మి . . - చి ॥ గొ. లి . . . - చే . . - వా . . ॥
సనిదనిసని - దానీ - పాదా ॥ దనిసా ; - సరి - గమ ॥
రి. . . . . - కా . - మిత ॥ ము.ల ; - నీ. - . యు॥
మపమ - పద - నీ ॥ దనిసారీసరీమా - గరిసా ॥
కా . . - మా. - క్షి ॥ వై . . .క . . - చి . . ॥
దనిసరిసరి - నిసనిద - పదదమ॥
కా. . .చి. - . . . . . - యు...॥
సరిరిపమగ - గరిరిస - సరిమరి ॥ మప, దపమ - మదపమ॥
టి.వా. . . - త. . . - ల్లి . . . ॥ . . . . . - నా . మ.॥

**42. దంపూరి సుబ్బారావు :**

19వ శతాబ్దానికి చెందిన శ్రీ సుబ్బారావు నెల్లూరు మండలం దంపూరు గ్రామ వాస్తవ్యులు. శైవ బ్రాహ్మణులు. సంగీతంలో, సంస్కృతాంధ్ర భాషలలో మిక్కిలి పట్టు సాధించారు. నెల్లూరు పట్టణంలో కొలువున్న శ్రీరంగనాధునిపై 'సింహపురి', 'తల్పగిరి' ముద్రలతో అనేక జావళీలు, పదాలు, తాన వర్ణాలు రాశారు. క్షేత్రయ్య పదాలు, సారంగపాణి పదాలు అని ప్రసిద్ధి చెందినట్లు వీరి పదాలకు 'సింహపురి పదాలు' సింహపురి జావళీలు అని ప్రసిద్ధి కలదు.

శహనరాగం - మిశ్రచాపుతాళం

ప॥ అకటా మరుపాయె ఔరా మరుపాయె
అక్కర తెలిసి రావైతి వదేమాయె

అ॥ ప్రక్క బాసి పోవు వేళలో నెక్కడికి యని చెట్టబట్టన
నిక్కముగ నిదొ వత్తునని చని నిన్నపొద్దున నుండి గానవు

చ॥ ఏడాది పండువ నేడని యెంచి మేడ శృంగారించితి
జలకములాడి వాడి చల్వ ధరించితి
కస్తూరి బొట్టు తీరుగా నొనరించితి
నాడు నాటికి వేడుకల్ బల్ పాడమిగ జేయుదామని యా
వాడవాడల చేడేలంపిన లేదు లేదని మరలి వచ్చిరి

## 43. కొమాండూరి అనంతాచార్యులు

1907 సం॥లో ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలో వైష్ణవ సంప్రదాయానికి చెందిన శ్రీమతి శేషమ్మ, శ్రీ సింగరాచార్య దంపతులకు శ్రీ అనంతాచార్యులు జన్మించారు. త్యాగరాజ శిస్యపరంపరకు చెందినవారు. త్యాగరాజ స్వామి శిష్యులైన తిరుక్కన్ద్యూర్ వీర రాఘవాచార్యుల వద్ద గురుకుల పద్ధతిలో వీణ, గాత్రం, వైలిన్ నేర్చుకున్నారు. అనేక సంగీత వాద్యాలు, ముఖ్యంగా వీణ తయారీలో ప్రసిద్ధులు. గద్వాల్, నూజివీడు, పిఠాపురం జమీందారులచే గౌరవించబడి వారి ఆస్థానాలలో సంగీత ప్రదర్శనలిచ్చారు. అనంతాచార్యులవారు గురుకుల విద్యపై అపారమైన గౌరవం కలిగినవారు. వీరు శిష్యులలో ముఖ్యులు సోదరులు వైణిక విద్వాన్ కొమాండూరి తిరుమలాచార్యులు, శ్రీ పోవూరి శంకర శర్మ, శ్రీమతి వి. అనసూయ, శ్రీమతి కల్లూరి రోజ, శ్రీమతి జగదీశ్వరి, శ్రీమతి కె. పద్మావతి(కుమార్తె), శ్రీమతి హేమలత(యూ. ఎస్. ఏ). వీణ మేళం చేయడంలో మంచి ప్రావీణ్యత కలిగినవారు, మరియు సంగీత బోధనలో కూడా ఆశక్తి కలిగినవారు. వీరు తన తోటివారితో చాలా ఆదరంగా ప్రశాంతంగా ప్రవర్తించేవారు. గొప్ప వైణికుడుగా ప్రఖ్యాతి పొందడమేకాక శ్రీయుతులు ద్వారం వెంకటస్వామి నాయుడు, సాంబమూర్తి, టి. వి. సుబ్బారావు, పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగార్లవంటి మహానుభావుల ఆశీస్సులు పొందారు. ప్రఖ్యాత వైణికులు శ్రీ ఎస్. బాలచందర్ వీరిని ప్రథమ శ్రేణి వైణికులుగా అభివర్ణించారు.

1930 సం॥లో అనంతాచార్యులవారు గుంటూరులో త్యాగరాజ సంగీత నిలయాన్ని స్థాపించి చివరి క్షణం వరకు సేవచేశారు. అనంతాచార్యులవారి కుమారులు శ్రీయుతులు రంగరాజన్, శేషాద్రిగారలు, కుమార్తె శ్రీమతి పద్మావతి వీరి శిష్యులలో ముఖ్యులు. అనంతాచార్యులవారి శతజయంతి ఉత్సవాలు ఆంధ్రదేశమంతా వారి కుమారులు, మనుమలు, శిష్యులు నిర్వహిస్తున్నారు. పద సాహిత్య పరిషత్, సాహిత్య సౌరభం అనే సంస్థలు కలిసి ఉత్సవాలు హైదరాబాదులో నిర్వహిస్తున్నాయి. అనంతాచార్యులవారు గొప్ప వైణికులు, సంగీత గురువు. వీరు మంచి వాగ్గేయకారులు కూడా. రచనలు తక్కువ చేసినప్పటికి ఉన్నత స్థాయికి చెందిన రచనలు చేశారు. 'ఎంతనినేవేడుకొందురా' హరికాంభోజి,ఆది తాళంలోని కృతి ప్రసిద్ధి పొందింది. భావపూర్ణమైన వాదన, సాహిత్యానుకూలమైన మీటు, జనసామాన్యుల నుంచి విద్వాంసుల వరకు ఆకర్షించే విధంగా ప్రదర్శన ఉండేది. సుందరమైన నాదము, లెక్కాచారములేని వాద్య శైలి. కల్యాణి రాగంలో 'ఏలబ్రోవ సమయమురా, ఎంతటివాడను' ఆది తాళం, చౌకం ప్రఖ్యాతిగాంచింది. గద్వాల ఆస్థానంలో పరీక్షాధికారిగా ఉండేవారు. 18-5-1958నాడు పరమపదించారు.

## 44. శ్రీ ఓగిరాల వీరరాఘవశర్మ :

వీర రాఘవ శర్మ గారు ఒంగోలు తాలూకా దేనువ కొండ గ్రామంలో జన్మించారు. వీరి తండ్రి బ్రహ్మ శ్రీ రామ శాస్త్రి. శర్మ గారికి 16వ ఏటనే శ్రీ జ్ఞానానంద స్వామి ఉపదేశం చేశారు. వీరి ఆధ్యాత్మిక గురువు శ్రీ నాదానంద తీర్థులవారు. శర్మగారు తండ్రి వద్ద కొంతవరకు సంగీత విద్యనభ్యసించారు. తర్వాత మేనమామ శ్రీ కుందుర్తి రామ్మూర్తి భగవతార్ వద్ద, అనంతరం వారి శిష్యులు శ్రీ కంతేటి ఆంజనేయ శాస్త్రి గారివద్ద సంగీత శిక్షణ కొనసాగించారు. తర్వాత బందరులో వాగ్గేయకారరత్న బ్రహ్మశ్రీ హరినాగ భూషణంగారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. తర్వాత శ్రీ చిట్టి పెద రామచంద్ర మూర్తి గారివద్ద కొన్ని కీర్తనలు నేర్చుకున్నారు. దేవీ ఉపాశకులైన వీరు సుమారు 100 వరకు దేవీ పరమైన కృతులను తెలుగు, సంస్కృత భాషల్లో రచించారు. ఈ కృతులు అన్నీ స్వర సహితంగా తెలుగు, తమిళ భాషల్లో మూడు భాగాలుగా ముద్రించబడ్డాయి. భక్తి రస పూరితాలుగా ఉన్న ఈ రచనలను పరిశీలిస్తే శ్రీ శర్మ గారి దేవీ భక్తి తత్పరత వెల్లడవుతుంది. వీరి దేవీ గాన సుధ రెండవ భాగం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సంగీత కళానిధి శ్రీ టి.ఎల్. వెంకట్రామయ్యర్‌కు అంకితమిచ్చారు. ఈ కృతుల్లో వలజి రాగం, ఆది తాళంలో 'శ్రీ గాయత్రి' అనే కృతి, ప్రణవ రాగం, ఆది తాళంలో 'పదార విందములే గతియని' అనే కృతి బహుళ ప్రచారం పొందాయి.

## వలజి రాగం - ఆది తాళం

పల్లవి :

1. గా పా , ద దా ।ప ద ని ద। పా గ స।
శ్రీ గా , య త్రీ । దే . వి స। నా త ని।

2. గా పా , ద దా । దా , ని సా స ని। నీ ద ప।
శ్రీ గా , య త్రీ । దే , . వి స . । నా త ని।
నీ స గ స స సా । నీ ని ద దా । పా గ ప గ స।
సే వ క జ న సు । శ్రే యో . . । దా యి . ని . ॥ శ్రీ ॥

అ॥: వాగధి పతి సురేంద్ర పూజితే - వరదాయకి పంచవదనె సువాసిని॥ శ్రీ॥

చ॥ రాగ ద్వేష రహితాంతరం గహితే - రత్న ఖచిత మణిహార మండితే -
రసహిత సంగీత మోదితే - రాఘువాది భక్త రక్షణ చరితే ॥ శ్రీ ॥

## ప్రణవ ప్రియ రాగము- ఆది తాళము

ప॥ ప పా ప నీ ; । స రి సా । ని ని ప మ।
ప దా ర విం . । ద ము లే । గ తి య ని।
దపా మ గ రీ స రి సా సా। రి మా ప ।మ ప నీ ప మ మా ।
స దా న . . మ్మి . తి ని । క దా స । నా. . త ని నీ ।

2. ప పా ప మ ప నీ నీ నీ । స రి సా । సా స ని పా మా ।
ప దా ర విం . . . . । ద ము లే । గ తి . య ని ।

3. ప పా ప మ ప ని స రి గారి । స రి సా । సాస ని పా ప మ ।
ప దా ర విం . . . . . . । ద ము లే । గ తి . య ని . ।
మా మాప మ గ రి రీ ; గ రి సా సా ।రి మా ద ।మ ప నీ ని ప ప మ
స దా . . . . . . . . .న మ్మి తి ని। క దాస ।నా . . . త త ని

అ॥ మదాసురగణవిదారిణి వై న నీ క థా సుధా రసము ధాత్రి చవిగొని ॥
॥పదార॥

చ॥ పురాణినాయడ పరాకు సేయక । మొరాలించికదు బిరానబ్రోవను
నిరాదరణ జేసితే నాకెవరు । వరాలొసగువారు రాఘువార్చిత ॥
॥పదార॥

**45. డా ॥ శ్రీ పాద పినాకపాణి :**

పినాకపాణిగారు 1913 వ సం॥ ఆగష్టు 3 వ తేదీన శ్రీకాకుళం ప్రియాగ్రహారం గ్రామంలో శ్రీపాద కామేశ్వరరావు, జోగమ్మ దంపతులకు జన్మించారు. ప్రస్తుతము నూరవ సం ॥ లో అడుగిడి సంగీత భీష్మాచార్యునివలె కర్నూల్ పట్టణంలో సంగీత ప్రపంచంలోనే జీవితాన్ని గడుపుతున్నారు. తండ్రి కామేశ్వరరావు ఆంగ్ల, సంస్కృత, ఆంధ్ర, బెంగాలీ భాషలలో ప్రవీణులు మరియూ నాటక రంగంలో కూడా ప్రవేశము కలిగి మరాఠీ, బెంగాలీ భాషలనుండి అనేక నాటకాలను తెలుగులోకి లనువదించారు. సోదరులు రామ కృష్ణారావుగారు, గోపాలకృష్ణమూర్తిగారు, జగన్నాధరావులు కూడా నటులుగా చిత్రకారులుగా విద్యావేత్తలుగా ఉన్నత ప్రమాణాలను అందుకున్న వ్యక్తులు. పినాకపాణిగారికి తండ్రి, అన్నలు నాటక పద్యాలు పాడుతూ ఉండడంవల్ల ఆ పద్యాల రాగాలను గుర్తించడం, కూడా పాడడంతో సంగీతంలో ప్రవేశం కలిగింది. సోదరికూడా శ్రీ బి.వి లక్ష్మణరావు గారివద్ద సంగీతం నేర్చుకోవడంతో వీరు తమ నాల్గవ ఏటనుంచే అక్కగారితో సంగీత క్లాసులకు కూడా వెళ్ళడం వినడం, పాడడటం మొదలై వారి వద్ద ప్రాధమిక శిక్షణ మొదలై సుమారు 20 వర్ణాలు, 85 కృతులవరకు నేర్చుకున్నారు. వీరు 1932 వ సం॥ లో శ్రీ ద్వారం వెంకట స్వామి నాయుడు గారివద్ద సంగీతం ఉన్నత శిక్షణకై చేరారు. అప్పటినుంచి వీరు అనేక కొత్త కృతుల సేకరణ ప్రారంభించారు. పాణిగారి సంగీతాభివృద్ధి ఎక్కుగా స్వయంకృషివల్లనే జరిగినది. ఎక్కడ సంగీత కచేరీలు విన్నా గొప్ప విద్వాంసులను కలసి వారి నుండి సంగీత రచనలు సేకరించి స్వరయుక్తంగా రాసుకోవడం, ఆవిధంగా అసంఖ్యాకంగా కృతులు అనుస్వర సహితంగా రాయటం పాణిగారికి వెన్నతో పెట్టిన విద్య అయింది. వృత్తి రీత్యా డాక్టరుగా కర్నూల్ జనరల్ హాస్పటల్ సూపరెండెంట్‌గా రిటైరు అయ్యాక పూర్తిగా సంగీతారాధనలోనే నిమగ్నమయ్యారు. పాణిగారు వృత్తిరీత్యా ఎన్ని వత్తిడులుఉన్నా సంగీత బోదనకుకూడా ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చేవారు. వీరి సంగీత శిక్షణలో శ్రీయుతులు ఓలేటి వెంకటేశ్వరులుగారు, నూకల చిన సత్యన్నారాయణగారు, నేదునూరి కృష్ణమూర్తిగారు, కుమారి శ్రీరంగం గోపాలరత్నం వంటి మహా విద్వాంసులు తయారయ్యారు. శ్రీమతులు శిష్ట్లా వసుంధరా దేవి, మేదూరి సుబ్బలక్ష్మి, జయలక్ష్మీ శేఖర్, ఈ గ్రంథ రచయిత్రి ఇంకా అనేక మంది . వీరేకాక శ్రీ మల్లాది సూరిబాబు, శ్రీ మల్లాది సోదరులు కూడా ఈనాటికీ వచ్చి నేర్చుకుంటున్నారు. పాణిగారు క్షేత్రయ్య పదాలు పాడడంలో సిద్ధహస్తులు. తంజావూరు బాణీని ఆంధ్రదేశంలో ప్రచారం చెయ్యాలనే దీక్షతో అవిశ్రాంతంగా కృషి చేసి తను నేర్చుకున్న కీర్తనలను చక్కటి స్వర లిపితో తయారుచేసి సుమారు 1200

రచనలకుపైగా సంగీత సౌరభం పేరుతో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా వెలువరించారు. ఈ గ్రంథాలు ప్రపంచవ్యాప్తంగా సంగీత విద్యార్థులు, రసికులు, సంగీతజ్ఞులు, ఉపయోగించుకుంటూ పరోక్షంగా పాణిగారి శిష్యులయ్యారు. 'నా సంగీత యాత్ర' పేరుతో తన సంగీత ప్రస్థానం గురించి గ్రంథ రూపంలో వెలువరించారు. తను విన్న, నేర్చుకున్న 'గతిబేధ' మొదలైన నూట అరవైకి పైన వివిద రకాల పల్లవులను 'పల్లవి గాన సుధ' పేరున వెలువరించారు. మహా వైద్యనాథయ్యర్ రాసిన మేళ రా మాలికను స్వరయుక్తముగా ప్రచురించారు. జిల్లెళ్లమూడి అమ్మమీద రాసిన పాటలను నూరుకు పైన స్వర పరిచారు. దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి రాసిన 108 భజనలను చక్కని బాణీలో స్వర పరిచారు. స్పెన్సర్ చైర్మన్ శ్రీ ఆర్. వేణుగోపాల్ గారు రాసిన సుమారు 76 కృతులను విని ఆ సంగీతం పదిమందికి ఉపయోగపడాలనే తపనతో వాటికి తాళబద్ధంగా స్వర లిపి తయారు చేశారు. తను స్వయంగా 108 అన్నమయ్య కీర్తనలను స్వరపరిచారు. ఇంతటి నిరంతర సంగీత తపస్వి అయిన పాణి గారు వాగ్గేయ కారునిగాకూడా తనవంతు కృషి చేశారు. తమ కుల దేవత అయిన 'కామేశ్వరీ' అమ్మవారిమీద హిందోళ, వరాళి, రీతిగౌళ, కల్యాణి, ఖరహర ప్రియ రాగాల్లో, మలహరి రాగంలో, గణపతి మీద అద్భుతమైన వర్ణాలు రచించారు. సంగీత కచేరీలలో కీర్తన పాడి స్వర కల్పన పాడే ప్రక్రియలో భాగంగా చివర ముక్తాయి పాడడం అనేది ఒక సంప్రదాయం. ఆ విధంగా ముక్తాయిలు సులువుగా విద్వాంసులకి, విద్యార్థులకి అందుబాటులో ఉండడానికి సుమారు 1000 ముక్తాయిలు తయారుచేసి ప్రస్తుతం ఈ నూరు సంవత్సరాల సంగీత మహర్షి వాటిని ప్రచురించి సంగీత లోకానికి అందించాలనే తపనతో కృషి చేస్తున్నారు.

## హిందోళ రాగం - ఆది తాళ వర్ణం

**పల్లవి:**

మా గా సా ని స ధా ని ని సా ; । ని గ స ధా ని స మ । గ సా ధ ని స గ గ ॥
మ న సి . . జ . . కొ . టి . . లా . . . . వ ణ్య . నా . .

మగమ సగస దమద గమగ మనిదని । సగనిసాని దని । , ద మదా మగస॥
మ . . న . . సె . . రి . . గి . . . బ్రో. .వ . రా. . . వ . మ్మ. .

**అనుపల్లవి:**

సాని దమ దసని సదా నిద మగమ । దమగస నిదమగ । స సా నిదమదని॥
గా . స . ర . . .సో . . ల్లా . . సి . . . ని . . . . శ్రీ . . . . .

సగగమ సమగసాగ నిగసదాని । సమగ స ని దనిస । , స నిదమగస గ ॥
కా. . . . . . మే . శ్వ. .రి . క . రు . ణా . . . . సా . . . గరి .

**ముక్తాయి స్వరము:**

మమగస నిదనిని సమగస నిసదని । సగ సమ గమదని । గమనిద సనిదమ ॥
గమగసా నిదసనిదా గమనిదని । సగగసనిద నిస । సనిదమ దనిసా ॥
మగదమ నిదసని గసాని దమదని । సగమ మగస నిస । గనిగస దానిస ॥
మగసని దనిసా నిదమ గమాగస । ససానిదమ గమ । గస నిధా నిసగ ॥

**చరణం:**

సా, సనిదమ దమగస గ సధాని । సా, మగమా ద । మదా గ మనిదని ॥
నీ . పా. . . ద . . . యు . గ .। ము నె . ర న । . . మ్మి . తి .ని॥

**ఎత్తుగడ స్వరం:**

1) సా, నీదా గామా నీ, దా । మా గాసా గా । , మా దా, నీ ॥ నీపాద
2) దానిమదని మమదదని గమనిదని । సగమదని సామ । గ దమ నిద సని గ ॥
నీపాద
3) మగసగమ సగనిసదనిస గసమగ । మ సమగమ దనిస । మదనిస గమదని ॥
స మగమనిద మనిదని మదనిస గస । నిదని సనిదమ గ । మగస మగమదని॥
నీపాదు॥
4) సా ; ; సనిస దాని మదనిస । దా ; ;నిని । దమగస గమదని ॥
సానిద మదనిని సానిదమ మగస । మగ దమ నిద సని । గసాని దమదని ॥
ససనిదా, మద సనిదమా, గమ । దదమా నినిదమ । , సానిదమదని ॥
సమమగ సనిద నిససనిద మదనిని । ససానిదమ గమ । గస మగామదని ॥
నీపాదు॥

## 46. శ్రీ పుటపర్తి నారాయణాచార్యులు :

శ్రీ నారాయణాచార్యులు 28.3.1914 తేదీన శ్రీనివాసాచార్యులు, మెండమ్మ దంపతులకు జన్మించారు. వీరు మహా కవి, సరస్వతీ పుత్రులు. వీరు 14 భాషలలో అనర్ఘమైన కావ్యాలు చదివి తత్త్వ చింతన చేసి అనువాదాలు చేసిన బహు భాషాకోవిదులు.మేదస్సు కలిగిన సద్య స్ఫూర్తితో అనేక కావ్యాలు రచించారు. సంగీత విమర్శకులుగా ఉత్తమ స్థాయికి చెందినవారై వాగ్గేయకారుల సంగీత శైలిని ఉదాత్తంగా ప్రస్తావించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్తగా పలు సంగీత రచనలు చేసిన వాగ్గేయకారులు.

రంజని, ధన్యాసి, కల్యాణి, మోహన, వరాళి, హరికాంభోజి మున్నగు రాగాలలో రసోచితమైన కీర్తనలు చేశారు. వీరి శ్రీమతి కనకమ్మగారు మంచి కవయిత్రి. ఆమె కూడా పలు కీర్తనలు రచించారు. సంగీత సాహిత్యములయందు విశేష పాండిత్యము కలిగిన వీరు శివ తాండవం అను ప్రబంధమునందు పరమ శివుని తాండవ హేలను భక్తి భావముతో రచించారు. 'ఏమానందము భూమి తలమ్మున శివ తాండవమట, శివలాస్యంబట". అని ఉధృత వైరి లయ బిగింపుతో చిత్ర విచిత్ర గతులతో రచించారు. దీనిని దేశ భాషీయులు చాలా గౌరవించి వీరికి జయ జయ ధ్వానాలు పలికారు. అనేక సాహిత్య, సంగీత గోష్ఠులు వీరిని సత్కరించాయి. ఒక మళయాళేతర వ్యక్తిగా మళయాళ భాషా నిఘంటువుకు సంపాదకత్వం వహించడం వీరి భాషా వైభవాన్ని తెలియజేస్తుంది.

**47. వింజమూరి వరదరాజయ్యంగార్ :**

20వ శతాబ్దానికి చెందిన వరద రాజయ్యం గారు గుంటూరు వాస్తవ్యులు. తండ్రి భావనాచార్యులు ప్రముఖ న్యాయవాది. వీరిది సంగీత విద్వత్ కుటుంబం. వరద రాజయ్యగారి సోదరులతో అనంతాచార్యులు గారు వైణికులు, శ్రీనివాసాచార్యులు గారు వేణుగాన విశారదులు, పార్థ సారథి గారు వైలెన్ వాద్య నిపుణులు. వరద రాజయ్యంగార్ గాత్రంలో ప్రసిద్ధి చెందారు. శ్రీ పిరాట్ల శంకర శాస్త్రి గారి వద్ద ఉన్నత విద్యనభ్యసించారు. అనంతరం మద్రాసులో శ్రీ టైగర్ వరదాచారి గారి వద్ద ఉన్నత విద్యనభ్యసించి దక్షిణాది రాష్ట్రాలలో అఖండ ఖ్యాతిని గడించారు. ఆంగ్లభాషలో పట్టభద్రులై ఆకాశవాణిలో కర్ణాటక సంగీత ప్రొడ్యూసరుగా కార్యనిర్వహణ చేశారు. వీరు చక్కని బాణిలో కొన్ని తాన వర్ణాలు, కీర్తనలు రచించి వాగ్గేయకాకునిగా కూడా గుర్తించబడ్డారు. గాన కళానిధి, గాన విద్యావిశారద, గాయక రత్న అనే బిరుదులు పొందారు.

**నాదిరిదిధీం – తిల్లాన**

**రాగం : శంకరి (శంకరాభరణ జన్యం)** | **తాళం : ఆది**

**ఆరో : సగ పనిస** | **అవ : స ని ప గ స**

ప॥ నాదిరిదిధీం ధీరనా తనధిరనా।
తాకిట తజ్ఝమి తకనకతకఝణు దిద్రికిట దిద్రికిట తకిట తదిగిణతోం॥

అ.ప॥ తతకిట ఝుంతరి తోంకిట ద్రిద్రిద్రిద్రి తకఝణుదిరుగుడు।
ధ్రిధ్రిత – కు కుం ఝు రి॥
దిర్ తిల్లానాతఝుం తకనక తోంకిట తాకిట ఝుం తకఝుం తకిటఝుం

ద్రిద్రికిటతోం ద్రిగుడు తకజణుత ధీందిర॥
చ॥ నీదుచరణ ంకజముల నమ్మితి నీరజాక్ష కంచివరద రాజా॥
నీఖిలలోక పాలన నిరంజన నిగుమసార నిర్వికార నిర్గుణ॥

## 48. శ్రీ తాడేపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి

శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రిగారు 1918 సం॥లో అక్టోబరు 2వ తేదీన పెరవలి గ్రామంలో శ్రీ కేశవ శాస్త్రి, ఉదయ సుందరమ్మ దంపతులకు జన్మించారు. విజయవాడలో బి.ఎ సంగీతం కోర్సు చేశారు. అలాగే బి.ఎ లెక్కలు, ఇంగ్లీషు కూడా ఉత్తీర్ణులయ్యారు. బేసిక్ ఎడ్యుకేషన్ ఇన్ బి.ఇడి చేసి బంగారు పతకాన్ని సాధించారు. గాయక సార్వభౌమ శ్రీ పారుపూడి చలమయ్య గారి శిష్యులైన శ్రీ చిలకలపూడి వేంకటేశ్వర శర్మగారివద్ద సంగీత శిక్షణగావించారు. ఆకాశవాణి బి.హై గ్రేడు కళాకురునిగా సంగీత కచేరీలు చేసేవారు. గవర్నమెంటు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 1965 వరకు స్కూల్ ఇన్స్‌పెక్టరుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేశాక కొన్నాళ్ళు బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో కూడా పనిచేశారు. గాంధేయ వాదిగా గాంధీత్వంతో ప్రథమిక విద్యలో పరిశోధన చేసి పాటలు, పద్యాలు, సాహిత్యం రాశారు. క్రింద తరగతులకు సంబంధించి లెక్కలు, పాఠ్య గ్రంథాలు రాశారు. మెహబూబ్ నగర్‌లో సేవానికేతన్, శాంతిగ్రామ్ అనే సంగీత, సాహిత్య, సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేశారు. వీరిలోని అతి ముఖ్యమైన కోణం ఆధ్యాత్మికత, దేవీ ఉపాసనతో ఒక సంవత్సరం పాటు ఆది శంకరుల 'దేవిమానసికపూజ' నిత్యపారాయణం చేసి ఆ వాగ్దేవి బాసర సరస్వతీ దేవి అనుగ్రహాన్ని మంత్రోపదేశం ద్వారా సహజ కవితా శక్తిని పొంది అద్భుతమైన రచనలు సహస్రాధికంగా చేశారు. భక్తి, కర్మ, జ్ఞాన, మోక్ష సిద్ధాంతపరమైన మార్గంతో 'కుమార గీత' అనే కావ్యం రాశారు. లలితా సహస్రనామం ఒక్కొక్క నామానికి ఒక్కొక్క కీర్తన చొప్పున వెయ్యి కీర్తనలు రాశారు. అవి స్వరయుక్తంగా ప్రచురించారు.

### శ్రీమత్‌సింహాసనేశ్వరీ – సింహ వాహిని – రూపకం

ప॥ శ్రీమత్‌సింహాసనేశ్వరీ సింహవాహినీస్వరూప

అ॥ శ్రీం. హ్రీం.క్లీం.ఐం.స్తౌ ప్రణవాధిరోహ మంత్రరూప

చ॥ భూతప్రేతముఖకలామ యాదిగ్రృణవాసనాధి
నేత రుద్రశక్తిసముద్భూత మహాకాళిరూప ॥

2. పంచవృత్తరూపపరాత్పర తల్యానశ్రీకలా

పంచాననయంత్ర మధిష్ఠించిన మహిషాసురఘ్ని ॥

3. శ్రీమత్ సృష్టికిమూలం సింహాసన స్థితికిబలం
ఈశ్వరి విలయాలవాలం ఆదిశక్తి గుణజాలం ॥

4. హృత్పద్మాసనాసీన తత్పర నిఖిలాంతరాత్మ
హృత్పంజరకీర భక్తహృదయసంచార పరా ॥

5. బందమోక్ష తిరోధాన వరద పరాంబిక త్రిపుర
సుందరి లలితాదేవి వసుప్రద పుకుమారహృదయ ॥

## 49. శిష్టా సత్య రాజశేఖరం :

'గాంధీజీ' యొక్క అడుగు జాడలలో నడచి 'హేరామా' కథా గానం చేసిన స్వాతంత్ర సమర యోధుడు శ్రీ శిష్టా రాజశేఖరం గారు. ఆచార్య వినోభాభావే స్ఫూర్తితో తనకున్న వ్యవసాయ భూమిని పేద ప్రజలకు ధారాదత్తం చేశారు. 'గాంధీజీ' ఆశయాలకు తలొగ్గి ఆ సిద్ధాంతాలనే రూపుగా మలచుకొని హరికథా గానం చేసిన సాత్విక రూపుడు, మార్గదర్శకుడు శ్రీ శిష్టా సత్య రాజశేఖరం. బాల్యాదిగా నృత్య సంగీతాల నైపుణ్యాన్ని పొంది గేయ కల్పన చేశారు.

వీరు పారుపల్లి వారి గురు కులంలో కొంతకాలముండి ఆ సంప్రదాయాన్ని వంటపట్టించుకొని కృతి రచన చేసిన కల్పనా దక్షులు. వీరు 1920 - 1980 వరకు జీవించిన వ్యక్తి. వీరు ప్రధానంగా యక్షగానాలు, అంబేత్కర్ జీవనం, హేరామ కథా గానం, శ్రీ ఆండాళ్ వైభవం(రాగమాలిక) మున్నగునవి ప్రసిద్ధాలు. వీరి రచనలలో రాగత్వం సాహిత్య భావం సమ పాళ్ళలో ఉండి శ్రోతలను ఉద్దీపింప చేయును. సంగీత విద్వాంసులలో సుబ్రహ్మణ్య భారతి, గరిమెళ్ళ సత్యన్నారాయణ వలె జీవితం సాంఘీక విలువలకు అర్పించిన సంగీత సాహిత్య వేత్త.

## 50. వట్టిపల్లి కృష్ణమూర్తి మరియు ఉప్పలపాటి అంకయ్య

కృష్ణమూర్తిగారు 15-4-1921 సం॥లో వీరేశ్వర శాస్త్రి, శేషమ్మగార్లకు జన్మించారు. కాశీనాథశాస్త్రిగారి మనుమలు. సాంప్రదాయక కుటుంబం కావడంవల్ల సంగీత సాహిత్యాలలో పట్టు ఏర్పడింది. సంగీత గాయకులుగా ప్రసిద్ధిచెందారు. భగవాన్ రమణుల ఆశీస్సులచే స్వయంకృషితో కృతులను రచించారు. ప్రభుత్వోద్యోగి అవడంవల్ల, నిలకడ లేకుండా ఉండడం వలన కీర్తనలను ప్రచారం చేయలేదు. ఒకపరి ఉప్పలపాటి అంకయ్యగారి కచేరీని విని వారియందు ఆకర్షితులైయ్యారు. వీరి సాహిత్యమునకు అంకయ్యగారు సంగీతాన్ని అందించారు. కృష్ణమూర్తిగారు సుమారు 6000 కీర్తనలు

రాశారు. మద్రాసు మ్యూజికల్ అకాడమీలో కూడా వీరి కృతులు గానం చేయబడ్డాయి.

అంకయ్యగారు 15-3-1914 సం॥లో రామలక్ష్మి, వెంకట సుబ్బయ్య దంపతులకు జన్మించారు. వీరి విద్యా గురువు పినతండ్రి వీరాస్వామిగారు మృదంగం, డోలు వాద్యాలలో మహోన్నత కృషిసల్పినవారు. లయలో దిట్ట అవడంవల్ల అనేక అపూర్వ తాళ పల్లవులు అవలీలగా పాడేవారు. పల్లవి నిష్ణాతులుగా పేరుగాంచారు. పంచమణి తాళాల్లో పల్లవులు, 108 తాళాల్లో అపార పాండిత్యంకలవారు. వినాయక, మహారుద్ర తాళాల్లో పల్లవి గానంచేసి అకాడమీలోసైతం ప్రశంశలందుకున్నారు. ప్రభుత్వ కళాశాల హైదరాబాదులో సంగీతం టీచరుగా 14 సం॥లు పనిచేశారు. హిందుస్థానీ కర్ణాటక సంగీత సమ్మేళనాలలో పాల్గొని జాతీయ సమగ్రతను నిలిపారు. తెనాలి, పాలకొల్లు, కాకినాడ, హైదరాబాదు పట్టణాలలో పలు సన్మానాలు అందుకున్నారు. వట్టిపల్లి కృష్ణ మూర్తిగారి సాహిత్యానికి సంగీతాన్ని సమకూర్చిన మహావిద్వాంసులు కృష్ణవేణి, విశారద, హంస భ్రమరి, ఓంకార ఘోషిణి.

**అపచారముల నోపు - బిలహరి - త్రిశ్ర రూపకం - వట్టిపల్లి కృష్ణమూర్తి**

ప॥ అపచారముల నోపు ట న్యాయమేనా

అ॥ప॥ తపసినై ననుగాను తప్పుదారు ల విడచి
అపకార ములవీడి యానంద ముగనుండ॥

చ॥ ఏకాగ్ర చిత్తమున కేకాంత మును గోరి
చీకాకు పడుచుందు చెంత సం తడి గనక
నేకాల మున తెలియు నిది యశా శ్వతమనుచు
లోకసా క్షీకాశి నాథుడొన రించేటి॥

## 51. శ్రీ ఈమని శంకరశాస్త్రి(1922 - 1987):

శ్రీ శంకర శాస్త్రిగారు 1922వ సం॥ సెప్టెంబరు 23వ తేదీన ద్రాక్షారామంలో జన్మించారు. తండ్రి శ్రీ అచ్యుత రామ శాస్త్రిగారు కూడా గొప్ప వైణికులు. శంకర శాస్త్రిగారు చిన్నతనం నుండి తన తండ్రి వద్ద వీణ నేర్చుకుని వారి బాణీని, మాధుర్యాన్ని తన వీణా వాదనయందు అలవరచుకున్నారు. వీరు ఉత్తర, దక్షిణ భారత దేశాల్లో కచేరీలు ఇవ్వడమేకాక అత్యుత్తమ విశిష్టాత్మకమైన తాన్‌సేన్, విష్ణు దిగంబర్ ఉత్సవాలలో కూడా వీణావాద్య ప్రదర్శనలిచ్చారు. హిందుస్థానీ విద్వాంసులైన ఉస్తాద్ అబ్దుల్ హలీమ్ జాఫర్ ఖాన్, పండిత్ రవిశంకర్, పండిత్ గోపాల కృష్ణన్(విచిత్ర వీణ) గార్లతో యుగళ కచేరీలు చేశారు. చెన్నైలో జెమిని స్టూడియోస్‌లో 10 సం॥ సంగీత దర్శకులుగా పనిచేశారు. అనేక చిత్రాలకు తన విశిష్ట బాణీలను అందించారు. వీరు 1959వ సం॥

నుండి ఆకాశవాణి మద్రాస్ కేంద్రంలో సంగీత దర్శకులుగా, ఆర్కెస్ట్రాకు చీఫ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. అనేక జానపద బాణీలను సమకూర్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసునిగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ మెంబరుగా, మద్రాస్ మ్యూజిక్ అకాడమీ విశిష్ట సలహాదారునిగా అనుక పదవులు నిర్వహించారు. వైణిక శిఖామణి, మహా మహోపాధ్యాయ, వీణ విద్వత్ చక్రవర్తి మొదలైన అనేక బిరుదులు పొందారు. 'సంగీత నాటక అకాడమీ' అవార్డు, 1973వ సం॥లో 'పద్మశ్రీ' అవార్డు, ఆంధ్రా యూనివర్సిటీ 'డాక్టరేటు', శంకరాభరణ రాగాన్ని వీణపై వాయించినందుకుగాను 1973వ సం॥లో 'ఏషియన్ రోష్ట్రమ్ అవార్డు' లభించాయి. శ్రీయుతులు చిట్టిబాబు, పాలగుమ్మి విశ్వనాథం గార్లు వీరి శిష్యులలో ప్రముఖులు. వీరు అనేక ప్రయోగాత్మకమైన ప్రక్రియలను వీణలోనేకాక ఇతర వాద్యాలతో 'ఆదర్శ శిఖరారోహణం', 'స్వర తరంగిణి' రాగం తానం పల్లవి, 'ఇందు', 'భారత జ్యోతి' మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. వీరు చేసిన శిఖరారోహణం, పార్వతీ తపస్సు, గౌరీ కల్యాణం, కుమార సంభవం, భ్రమర విన్యాసం మున్నగు స్వర చిత్ర సృజనలు యావత్ సంగీతరసజ్ఞులను సమ్మోహనపరిచాయి. ఇంతటి విశిష్టమైన వాద్య పటిమగల శ్రీ శంకర శాస్త్రిగారు వాగ్గేయకారునిగా కూడా ప్రసిద్ధులు. వీరు అనేక కీర్తనలను రాశారు.

**నీతిమతి - రూపకం - నీరజాక్ష**

| | | |
|---|---|---|
| ప॥ | నీరజాక్ష నీ ముద్దుమోము జూపరా | ॥నీరజాక్ష॥ |
| అ॥ | భారమా నను బ్రోచుటకింకెవరున్నారు | ॥నీరజాక్ష॥ |

### 52. నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు :

వీరు 1924వ సం॥లో కృష్ణా జిల్లా జగ్గయ్యపేట అనే గ్రామంలో శ్రీమాన్ జగన్నాధ తిరు వెంకటాచార్యులు, శ్రీమతి వెంకట రమణమ్మ దంపతులకు జన్మించారు. తండ్రిగారు తెలుగు, సంస్కృత భాషలలో శాస్త్రాలు చదివిన పండితులు. కృష్ణమాచార్యులు గారు వారి తండ్రిగారివద్ద తెలుగు, సంస్కృత భాషలతోపాటు శాస్త్రాలుకూడా నేర్చుకొని గొప్ప పండితులయ్యారు. వీరి తండ్రిగారు గొప్ప హరికథ ప్రదర్శకు కూడా అవ్వడంతో వీరికి ఆ విద్య అబ్బింది. వీరు సంగీతంపట్ల ఆకర్షితులై మేనమామ కేశవాచారివద్ద సంగీతం నేర్చుకున్నారు. ఏక సంతాగ్రహి అవ్వడం వల్ల అనతికాలంలోనే సంగీత విద్యా ప్రావీణ్యులయ్యారు. మూడు నెలల కాలంలోనే సహకార వాద్యం అందించే

స్థితికి వచ్చారు. మహా మహుల వైలిన్ వాద్యం విని ఉత్తేజితులయ్యారు. వీరు ఉన్నత శిక్షణకై గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామ కృష్ణయ్య పంతులుగారివద్ద చేరి సుశిక్షితులయ్యారు. 1948 వ సం॥ లో ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో చేరారు. వీరు సహ వాద్యమే కాక వైలిన్‌పై సోలో ప్రదర్శనలు కూడా ఇచ్చిరు. వీరు ప్రముఖ విద్వాంసులందరికీ వైలిన్‌పై సహకారమందించారు. ఆకాశవాణి ద్వారా ఆచార్యులవారు అనేక లలిత గీతాలకు స్వర రచన చేశారు. అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. వీరు నిర్వహించిన 'సూక్తి ముక్తావళి' అనే కార్యక్రమం బహుళ ప్రజాదరణ పొందింది. వీరు ఆకాశవాణిలో చేరక ముందు నుంచే రచనా వ్యాసాంగం ప్రారంభించారు. తండ్రి ఆదర్శంతో హరికథలు రాయటం మొదలుపెట్టారు. అనేక యక్షగానాలు రాశారు. హరికథా గానానికి ఉపయోగించే కృతులు సుమారు 500 వరకు రాశారు. వివిధ సందర్భాలలో ఆయా సందర్భానుసారం ప్రముఖుల కోరికననుసరించి ఆశువుగా అనేక కృతులను రాశారు. వీరి రచనలు సంగీత, సాహిత్యాలతోపాటు లయ ప్రధానమైనవిగా ఉండేవి. వీరి రచనలు చాలావరకు సంస్కృతంలో ఉన్నాయి. వీరు రాసిన గర్భ కృతులు పాండితీ ప్రకర్షకి ఒక పరాకాష్ట. ముకుందమాల స్తోత్రాన్ని తెలుగులోకి అనువదించారు. శ్రీ త్యాగరాజస్వామి మీద అష్టోత్తర శతనామావళి రాశారు. సంగీత లక్షణానికి సంబంధించి కూడా అనేక వ్యాసాలు మరియు 'స్వర రాగ సుధ' అనే గ్రంథంగా రూపొందించారు. త్యాగరాజ స్వామి కృతులకు విశేషార్థాలతో 'త్యాగరాజ గేయార్థకుంచిక' అనే గ్రంథంగా ప్రచురించారు. ఆచార్యులవారు రాసిన 'రాగ దర్శిని' అనే గ్రంథంలో వివిధ రాగాలకు లక్షణాలు సంచారాలు రాశారు. పంచరత్న కృతులకు స్వరార్థాలను పొందుపరచి ప్రచురించారు. సంగీత కళానిధి శ్రీ నేదునూరి కృష్ణమూర్తి గారు స్వరపరచిన 108 అన్నమయ్య కీర్తనలకు 'అన్నమయ్య పదార్థ ప్రకాశిక" అన్న పేరుతో పూర్తి అర్థాలతో ప్రచురించారు. 'త్యాగరాజ చరితం' అనే పద్య కావ్యాన్ని రాశారు. అనేక సోదాహరణోపన్యాసాలు ఇచ్చారు. రాసిన వివిధ రకాల రచనలు, కావ్యాలు పరిసీలిస్తే వీరి బహుముఖ ప్రజ్ఞాశీలత అవగతమవుతుంది. వివిధ రకాల సంగీత రచనలేకాక అనేక సాహిత్యపరమైన కావ్యాలు కూడా రాశారు.

### ఏహి సన్నిధే - హంసేని - ఆదితాళం

ప॥ సా;పా;;;నిదమా।పనిదనిసా;।;;నిదదమ॥
ఏ.హిస......న్ని।ధే.... .హి। ప...రి.॥
పా;సనిసాపపా;పనిదప।గా;మామద।పా,మగరిగస॥

పా హి. . . .మ.మ.।దే. హి క . ।రా.వల ంబ ॥
సా;పా;నిదమాపనిదని।సారీగరిసా;।;;నిదదమ॥
మే.హి .స.న్నిధే... । హి. . . . ।..ప. రి . ॥
పదనిస రీగరి సారిస నిదపాపనిదప। మగమనిదనిపద।పమపమగరిగస॥
పా. . . హి. . . . . . . . మ .మ । దే . . హి . క .।. రా .వ లం. బ ॥
॥మేహి॥

అ॥ సా;పా;పదనీ నిదమా।పనిదనిసా;।రిమగరిసా;
ఆ.హు.స్వాం.ప . ర ।దే . . .వీ.। మా.. .ర్యే
పా ; రీగరిసా రిసనిద మా;।పసనిస పనిదప।మాగపమగరిగస॥
మో. హ . .న వీ . . . ణా .।వా . . . ద .స .। ధు . . .ర్యే . . .॥

## 53. కొమాండూరి తిరుమలాచార్యులు :

1924 సం.లో ఉరవపాడు సమీపంలో కృష్ణాపురం గ్రామంలో శేషమ్మ, సింగరాచార్యులకు జన్మించారు. అన్నగారైన వైణిక శిరోమణి అనంతాచార్యుల వద్ద గాత్రం, వీణ వైలెన్ అభ్యసించారు. 1948 సం॥ నుంచి ఆకాశవాణి హైదరాబాదునుంచి 58 నుంచి విజయవాడలో వీణ కార్యక్రమాలిచ్చారు. స్పష్టమైన పలుకు, సాహిత్యానుభవ వాద్యము. వీణా తంత్రము తెలిసినవారు. వీరు శిష్యులలో ప్రధానులు మంగళగిరి ప్రమీలాదేవి, పులిపాక పూర్ణచందర్, కొమాండూరి రంగరాజన్ శేషాద్రి కుమారులైన అనంతశయనం శేషశయనం అద్దండి మార్తాండ మాణిక్యశర్మ ముఖ్యులు. వీరు 15 వర్ణాలు రాశారు. అనేక కీర్తనలకు స్వరాలను కల్పించారు. "సామీ నాతో పల్కుము" అనే అమృత వర్షిణి రాగ వర్ణం ప్రసిద్ధి.

## 54. శ్రీ అన్నవరపు రామస్వామి

1926 వ సం॥మార్చి 23 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకా సోమవరప్పాడు గ్రామంలో శ్రీ రామస్వామి గారు జన్మించారు. శ్రీ అన్నవరపు పెద్దయ్య, లక్ష్మీ దేవి గార్లకు వీరు 8 వ సంతానం. అన్నగారైన శ్రీ అన్నవరపు గోపాలం గారి ప్రోద్బలంతో వీరి స్వగ్రామంలోవున్న వైలిన్ విద్వాంసులు శ్రీ మాగంటి జగన్నాధ చౌదరి గారి వద్ద 8 వ ఏట సంగీతాభ్యాసం ప్రారంభించారు. అనంతరం నాదస్వర విద్వాంసులైన శ్రీ దాలిపర్తి పిచ్చి హరిగారివద్ద కొన్నాళ్ళు సంగీతం నేర్చుకున్నారు. వీరికిగల సంగీతాభిలాష చూసి గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారివద్ద సంగీత శిక్షణకై చేర్పించారు. ఆవిధంగా వీ 8 సం॥ లపాటు

గురుకుల వాసం చేస్తూ పంతులుగారివద్ద ఉన్నత సంగీత సంగీత శిక్షణ పొందిన ఉన్నత శ్రేణి వైలిన్ విద్వాంసులు. గురువుగారిని ఆదర్శంగా తీసుకొని ఆదర్శ గురువుగా అనేకమంది విద్యార్థులను తయారు చేశారు. ఆంధ్ర దేశము, తమిళదేశంలో ఆనాటి, ఈనాటి మేటి విద్వాంసులందరికీ వైలిన్ సహకారమందించారు. వైలిన్ పై సోలో ప్రదర్శనలు అసంఖ్యాకంగా ఇచ్చారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో సుమారు 38 సం॥ లు నిలయ విద్వాంసులుగా పనిచేశారు. వీరు విధ్యార్థులకు ఉచితంగా విద్యనందించారు. వీరిశిష్యులలో శ్రీయుతులు ప్రపంచం సీతారాం, ఎ.వీ.యస్ కృష్ణారావు, మోదుమూడి సుధాకర్, దుర్గాప్రసాద్, సతీష్ బాబు, పి. నందకుమార్, శ్రీమతి పాటిబండ్ల జానకి, శ్రీమతి తులసి విశ్వనాధ్, దుర్గాభవానీ మొదలైనవారు ప్రముఖులు. వీరి శిష్యులందరూ ఈనాడు ప్రముఖ విద్వాంసులుగా ఖ్యాతినొందారు. రామస్వామి గారు గాత్రం, వీణ, వయోలా, క్లారినెట్, ఫ్లూట్‌లలో కూడా శిక్షణనిచ్చేవారు. వీరికి కేంద్ర సంగీత నాటక అకాడమి, ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ, హంస దత్తపీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ప్రతిభ మొదలైన అవార్డులు, సప్తగిరి సంగీత దర్శిని, నాదనిధి, నాద సుధార్ణవ, సంగీత కళాసాగర మొదలైన బిరుదులు, విజయవాడ, హైదరాబాదు నగరాలలో స్వర్ణాభిషేకం, ఘంటా కంకణ ప్రధానాలు జరిగాయి. వీరు విశ్వ విద్యాలయాలలో సంగీత విద్యామండలి సభ్యులుగానూ, ఆకాశవాణి సలహా సంఘం సభ్యులుగా వివిధ దేవస్థానాలకు ఆస్థాన విద్వాంసులుగా వున్నారు. ప్రముఖ హిందుస్థానీ విద్వాంసులకు కూడా వాయిద్య సహకారాన్నందించారు. అనేక దేశాలలో ప్రదర్శనలిచ్చారు. వీరు తమ గురువుగారిపై అమితమైన భక్తితో హిందోళ, సరస్వతీ, ధన్యాసి ఇత్యాది రాగాలలో ఆశువుగా గురుస్మరణ చేస్తూ కీర్తనలు చేశారు. వీరు శ్రీ దుర్గ, వందన వంటి కొత్త రాగాలలో వర్ణాలు, కృతులు రచించి మంచి వాగ్గేయకారులుగా కూడా పేరు గడించారు.

### గురుని పొగడ - ధన్యాసి - రూపకం అన్నవరపువారి వర్ణం

ప॥ గమప పమగారిస ॥ సారిని సా సా ॥
గరుని పొ. గ .డ ॥ తర . మాస ॥

2) సగమా పపపప ॥ పదపద పా మగరిస ॥
ద్గు.రుని .పొగడ ॥త. ర. మా స. . . ॥

3) సగమా పపపప ॥ పాదని దప మగరిస ॥
ద్గు.రుని.పొగడ ॥ త. ర. మా స. . . ॥

4) సగమా పపపప ॥ పని సనిదపమగరిస ॥

ద్గు.రుని.పొగడ ॥ తర మా.. .న . . . ॥
మపసనిదప మపదప మగరిస॥
ద్గా.రు .ని . పొ. .గ . డ . .॥ తమ॥
మపసనిదప మపదప మగరిస ॥ పనినిస నిసరిస దప మగరిస ॥
ద్గా.రు .ని . పొ. . . గ . .డ ॥ త .ర .మా. . . . స . . . ॥
ద్గురుని పొగడ ॥

అ.ప॥ గమాపనీ నిని । పనిసని రిస॥
పరమా. త్ముని । దరిజే. రిన॥
గమాపనీ నిని । పనిరిసనిద ॥
పరమా. త్ముని ।దరిజే .రిన ॥
పనిని సరిసనిదప ॥ గమపని సనిదప మగరిస॥
పరమ పు.రు. షు. ॥ లు. . . మా. .. స . . .॥ ద్గురుని॥

చ॥ ; పా;పపాప ॥ మప పమగామప॥
రా.మకృష్ణ ॥ గురు దే . . వుని॥
; గా ;మ పనిదపమగ ॥ పమగారిసా నిస ॥
నా మ మే. . .ద . ॥ లం . చు . చు. ॥
; గా ;మ పనిదపమగ ॥ పమగారిసా నిస ॥ మపమ పనిపాని పమగా మప॥
నా మ మే. . .ద .॥ లం . చు .చు.॥ గు.రు . . . . దే . . వుని॥

అ॥వ॥ నామమే దలంచుచు పామరుండైన రామ ॥
స్వామిని ప్రేమతో బ్రోచిన॥ గురుని పొగడతరమా

**55. శ్రీ నూకల చిన సత్యన్నారాయణ :**

శ్రీ నూకల చిన సత్యనారాయణగారు 1927 వ సం॥ ఆగష్టు 4 వ తేదీన అనకాపలి గ్రామంలో శ్రీమతి యజ్ఞ చయనమ్మ, అన్నపూర్ణేశ్వరరావులకు జన్మించారు. ప్రాధమిక విద్య అనకాపల్లి, కాకినాడ, పాలకొల్లు పట్టణాలలో చదివి అనంతరం ప్రధమ గురువైన తల్లి ఆశీస్సులు, ప్రోద్బలంతో సంగీతం నేర్చుకోవడం ప్రారంభించారు. చిన్నతనం నుంచి నాటక రంగంలో చిన్న చిన్న పాత్రలు పోషిస్తున్నపుడు వీరి గాత్రానికి మంచి గుర్తింపు వచ్చింది. కొన్నాళ్ళు శ్రీ జిడ్డు రామ స్వామి వద్ద, శ్రీ కంభంపాటి అక్కాజీరావుగారివద్ద, అనంతరం శ్రీ మంగళంపల్లి పఠాభి రామయ్యగారివద్ద సంగీతం నేర్చుకున్నారు. తరువాత శ్రీ ద్వారం వెంకట స్వామి నాయుడు గారి వైలిన్ వైభవానికి

ఆకర్షితులై వారివద్ద వైలిన్ అభ్యసించారు. ద్వారం వెంకట స్వామి నాయుడు గారు నూకల చిన సత్యన్నారాయణ గారిని చాలా ప్రోత్సహించి వారితో భారత దేశమంతటా కచేరీలు చేసే సంధర్భంలో డా॥ శ్రీపాద పినాకపాణిగారితో పరిచయం ఏర్పడింది. అనంతరం నూకలవారు పాణిగారి శిష్యరికంలో అనేక మెళుకవులు నేర్చుకొని దేశములోనే అత్యుత్తమ సంగీతజ్ఞులుగా ప్రసిద్ధి చెందారు. నూకలవారు కర్ణాటక సంగీతములో బహుముఖ ప్రజ్ఞాశాలి. సంప్రదాయ సంగీతానికి విలువనిచ్చే శాస్త్రీయ సంగీత కారులు. 'మహా మహోపాధ్యాయ' అనే బిరుదుకు తగినట్లు సంగీతబోధనలో ఉత్తమ గురువుగా పేరు గాంచారు. గొప్ప సంగీతజ్ఞులేకాక సంగీత శాస్త్రంలోకూడా పట్టు సాధించి దేశ విదేశాలలో అనేక విశ్వ విద్యాలయాలలో సంగీతోపన్యాసాలిచ్చారు. తమ విద్యా బోధనలో విద్యార్థులకు సులభంగా అర్ధమయే విధంగా అనేక సూక్ష్మాలతో కొత్త విదానం అవలంభించారు. నిరంతరం సంగీత భోదన, శోధనలో జీవితాన్ని గడుపుతున్న పద్మ భూషణులు. సంగీత విద్యాత్మక రంగంలో వివిధ పదవులు నిర్వహించారు. సంగీత కళాశాలల అధ్యాపకులు, ప్రధానోపాద్యాయులుగా పదవీ విరమణ అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీలో సంగీతశాఖలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఎం.ఏ స్థాయి వరకు వరకు విద్యార్థులకు సంగీత లక్ష్య లక్షణాలను బోధించారు. వివిధ విశ్వ విద్యాలయాలలో సంగీత సంస్థలలో మెంబరుగా వున్నారు. వీరిని సంగీత కళాచార్య, పద్మభూషణ్, నాద నిధి, విద్యానిధి, సంగీత నాటక అకాడమీ అవార్డు, వంటి అనేక అవార్డులు,గౌరవాలు, బిరుదులు వరించాయి. తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్‌లభించింది. వివిధ దేవస్థానాలు, పీఠాలు ఆస్థాన విద్వాంసులుగా గౌరవించాయి. వీరు వందలాది శిష్యులను తయారుచేశారు. టాప్ గ్రేడ్ కళాకారులుగా సుమారు ఆరు దశాబ్దాలుగా ఆకాశవాణిలో కచేరీలు చేస్తున్నారు. 'సంగీత సుద', 'రాగలక్షణ సంగ్రహం', 'త్యాగరాజ పంచరత్న కృతుల మోనోగ్రాఫ్', దీక్షుతులవారి నవగ్రహ, నవావర్ణ కృతుల వివరణ, త్యాగరాజ సారస్వత సర్వ స్వం, సంగీత శాస్త్ర సుధార్ణవం, వాగ్గేయ కృతి సాగరం వంటి గ్రంథాలు వెలువరించారు. లక్ష్య లక్షణ పరంగా ఇంతటి ఉదాత్తమైన కృషి సల్పిన శ్రీ నూకల చిన సత్యన్నారాయణ గారు వాగ్గేయకారులుగా అనేక రచనలు చేశారు.

### మధువంతి - ఆది తాళం

ప. ;నిసానిదాపా; దపమగ। ; మదామపా । గాసారీ; సా ॥
రా.మకథా .సు.థా . । . ర స ర సి । క హృద య ॥
;గమా పనీసా; సనీస । గరిసా ; రిరి । సనిదా; వమగ॥

;ధీ. మం. తా. బలవం ।త . హ. । ను.మం .తా.॥
మపనిసరి నీ సదాని పదమప సని దపమా । గా
. .రా .. మ .క . థా... సు. ధా . . । . రసరసిక॥

అ॥ ; గా,మపానీ నీనీనీ। సనిసానిదా, । పా, మ దాపా॥
రామనా .మమణి।మా. . లా. । లం . కృత॥
;గా,మరిరిససనీనీనీ। నీ;సరీనీ।సాదపాదపా॥
రామ నీ...మమగ।మలా.లా.।లం..కృత॥
;పనీసగరి సా,నిదాపా । ;మపమాగా; । ;గమపని సగ॥
రమణీ ..యాం చిత । గా . . త్రా । సీ. . . తా.॥
రిగసనిసానీదాపా॥
.. రా.మా. కథ ॥ సుధా

చ॥ ; మపామగా గరిరిససాసా॥, నిసాదపా । సానీగరిసా।
రా . మా. య.ణ.మున॥ .నీ . స్సుం.। ద్దర క.థ॥
; సగా గమా పామాపా;॥;పనీసదా;పమదాపా॥
పా. రా . యణమే .॥.పతితపా.వ .నము॥
;గా,మపానీనీ;పా॥సని సాగరిసా। నీసాదాపా॥
సత్యరూ . ప.సా॥మ.గా . .న। కో .విద॥
;పనీసగరి సా నీ దా ;॥ పామపమగా,।రీ గమపనిసగరిగ॥
మృ.త్యుంజయమాం॥ . పా . .ల ।యశ్రీ . . . ర.ఘు.॥ రామకథా

**56. గరిమెళ్ల నరసింహారావు :**

శ్రీ గరిమెళ్ళ నరసింహారావు 1927 సం.లో మెదక్‌లో శ్రీ గరిమెళ్ల పాండురంగారావు, రంగ మణమ్మ దంపతులకు శ్రీ నరసింహారావు జన్మించారు. సంగీతం ప్రాథమిక శిక్షణ శ్రీ నలవేలి నరసింహాచార్యులగారివద్ద పూర్తి చేసుకొని అన్నగారి వద్ద హార్మోనియం నేర్చుకున్నారు. రాజమండ్రిలో ఉంటూ మద్రాసువారి హైయర్ పరీక్ష పాసయ్యారు. సంగీతం వృత్తిగా చేసుకుని కె.వి.కె. హైస్కూల్‌లో సంగీతం టీచరుగా పని చేశారు. లలిత సంగీత గాయకురాలు శ్రీమతి ఆర్. ఛాయాదేవి, శ్రీమతి రామలక్ష్మీ రంగాచారి, కుమారుడు ప్రముఖ గాయకులు అయిన శ్రీ బాలకృష్ణ ప్రసాద్‌గారలు వీరి శిష్యులలో ముఖ్యులు. నరసింహారావుగారు పినపాల, శ్రీరాములు, శ్రీ కోలంక వెంకటరాజుగార్ల వద్ద మృదంగ వాద్యాఇన్న కూడా అభ్యసించారు. వైలెన్ వాద్యంలో

కూడా డిప్లమా పాసైనారు. సంగీత గురువుగానేకాక శ్రీ నరసింహారావుగారు వాగ్గేయకారునిగా కూడా ప్రసిద్దులు వీరు సుమారు 80 కీర్తనలు 10 వర్ణాలు, 5 తిల్లానాలు, 2 జావళీలు రాశారు. ఈ రచనలు మంచి సాహిత్య పటిమ కలిగి ఉన్నాయి. వీటిని 1965 సం.లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ కలసి "సంగీత స్వర సాహిత్య సంపుటి" పేరుతో రెండు భాగాలుగా ప్రాచురించారు.

**రఘువర నన్ను బ్రోవరా - మోహన రాగం - రూపక తాళం**

ప॥ రఘువర నన్ను బ్రోవరా నా అఘములెల్ల పారద్రోలరా॥

అ॥ప॥ సుగుణాకర సుప్రకాశ సురవరనుత శ్రీరామా॥ రఘువర॥

ఇంకా వీరి రచనలలో భైరవి రాగంలో ఇలలో కలదా మోక్షము మనసా" మొదలైనవి ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

## 57. శ్రీ ఎమ్.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ :

బాల సుబ్రహ్మణ్య శర్మ 17-9-1929వ సం॥లో శ్రీమతి సోదెమ్మ, కొండయ్య దంపతులకు రాజమండ్రిలో జన్మించారు. వీరు చిన్నతనంలోనే నాదస్వర విద్వాంసులు. శ్రీ జి.పైడి స్వామి గారివద్ద గాత్ర శుశ్రూష చేసి, ఏకసంతాగ్రాహియై స్వల్ప కాలంలో సంగీత విద్యను గ్రహించి, స్వశక్తితో సాధన చేసి కీర్తి గడించారు. తిరుచినాపల్లి, మద్రాసు, విజయవాడ రేడియోల ద్వారా తమ సంగీతాన్ని వినిపించారు. లయలో అసమాన ప్రజ్ఞ గడించారు. మద్రాసు రేడియోలో నాల్గు స్టేషన్లు రిలే చేసే కార్యక్రమంలో నలభై క్రియలు గల 'రంగ ప్రదీప' అనే తాళంలో రాగం, తానం, పల్లవి పాడి రసికులను సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తారు. హిందుస్తాని, కర్ణాటక రాగాల్లో ఉండే సన్నిహిత రాగాలైన మద్మ సారంగ, మధ్యమావతి రాగాలు హిందుస్థాని గాయకులతో కలసి అద్భుతంగా ప్రదర్శించారు. ఆంధ్ర దేశంలోని ముఖ్యమైన ప్రదేశాలలోనేకాక ఇతర రాష్ట్రాలలో కూడా అత్యంత ప్రతిష్టాత్మకమైన సభలలో వీరు తన విద్వత్ప్రదర్శనగావించి శ్రోతల, పండితుల, విద్వాంసుల మన్ననలను, ఆశీస్సులను పొందారు. ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారిచే ఏర్పాటు చేసిన గాన సభలలో గానం చేసి ఉన్నత పదవులలో ఉన్న వారిచే గౌరవింపబడ్డారు. తమిళనాట మహా విద్వాంసులచే ప్రశంసలందుకుని అనేక బంగారు పతకాలను పొందారు. వీరి ప్రతిభకు రాజమండ్రిలో సంగీత విద్వన్మండలి వారు 1954వ సం॥లో సువర్ణ ఘంటా

కంకణాన్ని బహుకరించారు. ఆనాటి ఆస్థాన కవి శ్రీపాద కృష్ణమూర్తిగారిచే 'ప్రౌఢ గాయక శిఖామణి' అనే బిరుదు, అతి చిన్న వయస్సులోనే తిరుపతి వెంకట కవులచే 'ఆంధ్ర బాల గాయక రత్న' బిరుదు, శ్రీ క్రోవి సత్యన్నారాయణ గారిచే' మధుర గాయన' బిరుదును పొందారు. సుప్రసిద్ధులైన ఆంధ్ర దేశపు వయొలిన్, మృదంగ విద్వాంసులేకాక దక్షిణాది విద్వాంసులు కూడా వీరికి సహకార వాద్యాన్నందించారు. గతిబేధ పల్లవులు, వక్ర రాగాలలో, వివాది రాగాలలో, అపురూప రాగాలలో రచనలు పాడడం, క్లిష్టమైన వరుసలలో సంగతులు వేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. హిందుస్థాని రాగాలు కూడా అవలీలగా పాడేవారు. వీరు మృదంగంలో కూడా ప్రవేశం ఉండడంవల్ల లయలో మంచి పట్టు సాధించి 'లయబ్రహ్మ' అనిపించుకున్నారు. వీరు మానవత్వం కలిగిన మంచి మనిషి. అనేక మందికి ఉచితంగా సంగీత శిక్షణనిస్తూ మంచి శిష్యులను తయారు చేశారు. సంగీత సినీ గాయకి జానకి, పిప్పళ్ళ మీరాదాసు, ఎ.పి.కోమల, పెమ్మరాజు సూర్యారావు, సురేష్ రావు, వైజాగ్ వెంకటరాణి పలువురు వీరి శిష్యులలో ముఖ్యులు. వాగ్గేయకారునిగా ప్రసిద్ధులు. అపూర్వ రాగాల్లో కృతులు, నాల్గు తిల్లానాలు, వర్ణాలు, 15 కీర్తనలు రచించారు. ఒక్కోసారి రసిక జనులు కూడా ఉద్వేగంతో వీరి కచేరీని వినేవారు. అంతటి అఖండ ధారతో తానం, స్వర ప్రస్తారాలను అనాయాసంగా సంకల్పిస్తూ ప్రదర్శించేవారు. సుమారు 4,5 గంటలు తక్కువ కాకుండా అలసటలేనివిధంగా వారి పాట నిత్య నూతనంగా భాసించేది.

ఉదా: సరస్వతి -సరస్వతిరాగం - రూపక తాళం.

**58. శ్రీ కొళ్ళెగాళ్ ఆర్.సుబ్రహ్మణ్యం:**

శ్రీ సుబ్రహ్మణ్యం గారు 1929వ సం॥ సెప్టెంబరు 11వ తేదీన కర్ణాటక రాష్ట్రంలో కొళ్ళెగాళ్ అనే గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు శ్రీ.వి. రామచంద్ర శాస్త్రి, శ్రీమతి వెంకటలక్ష్మి. శ్రీ బేలకావడి వరదరాజయ్యంగార్ వద్ద గురుకులవాసంతో సంగీత విద్య నేర్చుకున్నారు. సుబ్రహ్మణ్యంగారు త్యాగరాజ స్వామిపై అపార భక్తితో 1970 సం॥లో బ్రహ్మశ్రీ పుదుక్కోటై గోపాల కృష్ణ భాగవతార్‌వద్ద ఉంఛవృత్తి దీక్ష తీసుకున్నారు. వీరు శ్రీవిద్యాదీక్షాపరులు. హైదరాబాదు నగరంలో శ్రీ త్యాగరాజస్వామి గుడి కట్టించి సుమారు 25 సం॥గా మహావైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు, ఇతర వాగ్గేయకారుల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. త్యాగరాజ వేషధారిగా ఉంఛవృత్తిచేసి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంగీతజ్ఞునిగా సంగీత గురువుగా అపారమైన సంగీత సేవ చేస్తున్నారు. అనేకమంది శిష్యలను తయారుచేస్తున్నారు. సుబ్రహ్మణ్యంగారు గొప్ప

వాగ్గేయకారులు. చాలా గ్రంథాలు రాశారు. అసంఖ్యాకంగా రచనలు చేశారు. ఉప ఘనరాగాలలో త్యాగరాజ స్తుతి పంచరత్నము "శ్రీ నాదోపాసనయా శ్రీ విద్యా" అనే గ్రంథంలో దేవీ పరమైన 41 కృతులు, "శ్రీ శంకర విజయమ్"అనే గ్రంథంలో శంకరునిపై 32 కృతులు ద్విసప్తదశ మేళకర్తరాగ దేవీకృతికుసుమాదయా: అనే గ్రంతంలో వివిధ దేవీ మూర్తులపై కృతులు రాశారు. ఇవికాక సుమారు 40పైన వెంకటేశ్వరునిపై కృతులు రాశారు. శ్రీ సుబ్రహంమణ్యంగారు తమ రచనలలో మంత్ర సంబంధిత బీజాక్షరాలతోపాటు భక్తిపరమైన సాహిత్యంతో అపూర్వ రాగాల్లో, ప్రసిద్ధ రాగాల్లో చేశారు. వీరి రచనలు తెలుగులో, సంస్కృతంలో ఉన్నాయి.

**కీరవాణి- ఆదితాళం**

ప॥ ఆనంద నిలయ నివాసం సచ్చిదానందగాత్రం పరమ పవిత్రం

అ॥ భానుకోటి సంకాశం సనకాది సేవితం
వాసవాదినుతం కమనీయగాత్రం

చ॥ పన్నగాద్రి విహారం పన్నగాభరణధరం
పున్నాగాది మాలాలంకృతం రత్నఖచిత సుబ్రమణ్యావరదం.

## 59. శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ :

1930వ సం॥ జులై 6వ తేదీన తూర్పు గోదావరి జిల్లాలోని 'శంకర గుప్తం' అనే గ్రామంలో జన్మించారు. తండ్రి శ్రీ పట్టాభి రామయ్య గొప్ప గాత్రజ్ఞులేకాక ఫ్లూటు, వైలిన్, వీణా వాద్యాలలో కూడా ప్రసిద్ధులు. తల్లి కూడా వైణికులు. అతిచిన్న వయస్సునుండే సంగీతం పట్ల మక్కువ గమనించిన తండ్రి వీరిని శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి వద్ద సంగీత శిక్షణకై చేర్పించారు. తన 8 ఏళ్ళ వయస్సులో మొట్ట మొదటి కచేరీ త్యాగరాజ ఆరాధన సందర్భంగా విజయవాడలో చేశారు. ఆ కార్యక్రమానికి ప్రసిద్ధ హరికథా భాగవతార్ శ్రీ ముసునూరి సుబ్రహ్మణ్య భాగవతార్ విచ్చేసి, వీరి ప్రతిభను ఎంతో కొనియాడి బాల ౯ ే పేరును వీరి పేరు ముందు చేర్చారు. ఆ విధంగా బాల మురళీకృష్ణ అని స్థిరపడిపోయింది. అసామాన్య ప్రతిభతో గాత్ర కచేరీలేకాక వైలిన్, వయోలా, మృదంగం, కంజీరయందు కూడా అనేక ప్రదర్శనలు ఇచ్చారు. ఇప్పటికి సుమారు 25,000కు పైగా కచేరీలు చేశారు. హిందుస్థాని సంగీత విద్వాంసులైన 'పండిత్ భీమ్‌సేన్ జోషి' గారికి సహకార వాద్యాన్నందించారు. అంతేకాక 'పండిట్ హరి ప్రసాద్ చౌరాసియా', 'కిశోరీ అమోన్‌కర్'లతో జుగల్‌బందీ ప్రదర్శనలు

ఇచ్చారు. కేవలం తెలుగు భాషలోనే కాక కన్నడ, సంస్కృతం, తమిళం, మళయాళం, హిందీ, పంజాబి, బెంగాలి భాషలలో కూడా గానం చేశారు. శ్రీ బాల మురళీ గారు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో తన గాన మాధుర్యంతో రసికులను ఆనంద సాగరంలో ముంచెత్తారు. 1967వ సం॥లో ఎ.వి.ఎమ్ వారి భక్త ప్రహ్లాద చిత్రంలో నటించారు. వీరికి మద్రాస్ మ్యూజిక్ అకాడమీవారు "సంగీత కళానిధి" భారత ప్రభుత్వ వారి "పద్మవిభూషణ్", ఫ్రెంచ్ ప్రభుత్వం వారి "షెవలియర్" వివిధ విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు, సప్తగిరి సంగీత విద్వన్మణి, 'నాదయోగి', 'సంగీత విద్యానిధి' తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్యాంసులు ఈ విధంగా అనేక గౌరవాలు, బిరుదులు ఈగాన గంధర్వుని వరించాయి. దేశంలోని అనేక పీఠాలకు వీరు ఆస్థాన విద్వాంసులు బాలమురళీగారు సుమారు 400 పైన తెలుగు, సంస్కృత, తమిళ భాషల్లో రచనలు చేశారు. వీటిలో వర్ణాలు, కృతులు, జావళీలు, తిల్లానాలు ఉన్నాయి. అతి చిన్న వయస్సులో 72 మేళకర్తలలో కీర్తనలు రచించి గొప్ప వాగ్గేయకారునిగా కూడా కీర్తిగడించారు. గణపతి, సర్వశ్రీ, మహతి, లవంగి మొ॥ రాగాలను సృష్టించారు, 'లవంగి, ఓంకారి, సర్వశ్రీ, గణపతి రాగాలకు ఆరోహణ, అవరోహణల యందు మూడు స్వరాలతో మాత్రమే మూర్ఛనను చేశారు. మహతి, సిద్ధి, సుముఖం రాగాలకు నాల్గు స్వరాలతో మూర్ఛనలు చేశారు. నాల్గు స్వరాలున్న రాగాల్ని స్వరాంతరం అంటారు. కనీసం అయిదు స్వరాలు ఉంటేగాని రాగ స్వరూపం ఏర్పడదని పెద్దలు అంటారు. కాని బాలమురళీగారు తన అపార ప్రజ్ఞతో మూడు, నాల్గు స్వరాలతో కూడా రాగా భావం తెలిసేలా రచనలు చేశారు. ఇవి వారి అసామాన్య ప్రజ్ఞకు నిదర్శనాలు. అలాగే తాళప్రక్రియతో ఓ 'సశబ్ద క్రియ' యందు గతి భేదాన్ని చేసి నూతన ప్రక్రియ సృష్టించారు. త్రిముఖి, పంచముఖి, సప్తముఖి, నవముఖి అనే ప్రక్రియలను తాళపద్ధతి యందు ప్రవేశపెట్టారు. తిల్లానాలలో వీరు చేసిన సంగతులు ఎంతో ప్రఖ్యాతి గాంచాయి. అలాగే వీరు త్యాగరాజస్వామివారి 'నగుమోముగనలేని' అనే కృతియందలి సంగతులు ఎంతో అపురూపంగా పాడారు. వీరు మానవ జన్మ ఎత్తిన అపర గంధర్వునిగా, కారణ జన్ములుగా సంగీత లోకం నీరాజనాలు ఇస్తుంది. వీరి వర్ణాలతో 'ఓంకార ప్రణవం' అనే షణ్ముఖ ప్రియ రాగంలోని పదవర్ణం వీరి వాగ్గేయకాత్వానికి ఒక గొప్ప ఉదాహరణం. ఒక్క వర్ణం పరిశోధనాంశంగా తీసుకుని పి. హెచ్.డి. పట్టికి సమర్పించారు. 72 మేళ కర్తలలోని కృతులు ఆరాగ సంచారాలు చాలా స్పష్టంగా స్వరూపాన్ని తెలియజేస్తూ అద్భుతమైన సాహిత్యా స్వరాక్షర ప్రయోగాలతో ఉన్నాయి. వీరి గాన మాధుర్యాన్ని, రచనా వైభవాన్ని ఎంత చెప్పినా తరగదు. ఆంధ్రదేశం గర్వించదగిన విద్వాంసులు

వీరు.

**సుముఖం-రూపక తాళం**

ప॥ సాసా నిసరీ సామా॥ రిమరిరి సానీసా;॥ ;సానిసరిసరీ; ॥
మహా నీ .. య న ॥మ . . . సుళివే.॥ .మన్నిం...చి.॥
;మా, రిసారిరిసా॥
.గై కొ నవే..॥
; సానిసరిససా;॥ నిసని మనిమరిమరి రిసని॥; సానిసరిసనిసరీ; ॥
మన్నిం...చి.॥ గై . . కో. . న . . వే. . ॥ మన్నిం.. చి . . ॥
నిసని మనిమ రిమరి రిసని॥
గై . . కొ. . న . . వె.. ॥మహానీయ

అ॥ సాసాసా; సాసా॥సని నీనీసా; సా। సనిరీసనిమానీనీ॥నిసనిమమారిమరిరిసా॥
ఇహబా ధ ల ॥నె. ల్ల. బా.పు ।తు.హినా. . చల॥జా . ..కు మా . ..ర॥

**చిట్టిస్వరం :**

సానిసరిసరీమరీస। మానిసని మారిమ రిరిస॥ సరిసరిమరిమానినిసా॥ సనిరీసనిమా సనిసా॥
రిమరిసరీ నిరిసనిమరి॥ మానిసరిమరిసనీనిస॥ నీమరీరిమరీరిసని॥

చ॥ ససారిసామా; మా॥రిసనిస మమరిరిసా;॥ సనిమా సానీరీరీ ॥ సా, రిమారీరీసా॥
సహనములే.మి ॥ చే ... రి.పు. లు .॥ స.. . జ్జనులను॥ హిం... సిం.ప॥
సాసాసనిమా నీనీ॥ సా,నిరిరిసా;;॥ నిసని మామ రిమరిరిసా॥
సాహ సిం. చిన॥ గా.నీ . . . ॥ సకల విఘ్న నా.శకుడై॥
రిసా మమనీసానిరిరి॥ సనిసా నిసని మనిమరిస॥
సదా మురళీగానసుము॥ఖుడనై జయద బిరుదుధర॥

## 60. శ్రీ ములుగు శివానందం :

శ్రీ ములుగు శివానందం 1930వ సం. నుండి 1970 సం. వరకు జీవించియున్నట్లు తెలుస్తుంది. జీవితమంతా పరమ శివుని తత్త్వసారం ప్రజలకు పంచడమే ధ్యేయంగా గడిపిన మహా వైణికులు ములుగు శివానందంగారు. ఈయన తెనాలిలో వైణికులుగా విద్యా బోధన చేస్తూ పరతత్వంపై అనేక కీర్తనలు రచించారు. త్యాగరాజ స్వామి గారిపై వీరికి ప్రీతి మెండు. కొంత కాలం వరంగల్లులో కూడా నివసించి ఒకవైపు ఆధ్యాత్మిక గోష్ఠులలో పాల్గొంటూ మరోవైపు సంగీతాధ్యాయన బోధనలో కాలము వినియోగించిన ఘనులు. శైవ మహాపీఠమందు కైంకర్యపరులు.

వీరి ప్రసిద్ధ కీర్తనలు 'త్యాగరాజ గురుదేవ' - ఆరభి.

స్వయంగా కవి సౌందర్యలహరిని పద్యానువాదం చేశారు.

**61. శ్రీ పప్పు సోమేశ్వరరావు :**

1934 వ సం.లో సంగీత కళా నిలయంగా ప్రసిద్ధి చెందిన విజయనగరంలో శ్రీ పప్పు సోమేశ్వరరావుగారు జన్మించారు తన బావగారైన శ్రీ అయ్యగారి సోమేశ్వరరావుగారి వద్ద శిష్యరికం చేసి విజయనగరం 'తానం'లో ప్రసిద్ధి పొందారు. వీణమీద అధికారం సంపాదించిన అతి కొద్ది మందిలో వీరు ఒకరు. ముఖ్యంగా రాగాలాపన, స్వర కల్పనలో దిట్ట. 'విజయనగరం తానం' అనే తనదైన ఒక ప్రత్యేకమైన శైలిని రూపొందించుకుని దానిలో అఖండ ప్రఖ్యాతి గాంచారు. తన 14వ ఏట నుండి ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి ప్రారంభించి దాదాపు అన్ని ప్రముఖ సంగీత సభలలో కచేరీలు చేశారు. ద్విపట్టభద్రులు. జాతీయ సంగీత సమ్మేళనాలలో పాల్గొన్నారు. శ్రీ సోమేశ్వరరావుగారు 'ఖండ, మిశ్ర, ఝంపె' తాళాల్లో 'రాగం, తానం, పల్లవి,' కార్యక్రమం ద్వారా ఆకాశవాణి హైదరాబాదు ప్రేక్షకులకు చిరపరిచితులు. దేశ విదేశాలలో అనేక మంది శిష్యులను తయారు చేశారు.

వీరు విజయనగరం మహారాజా కళాశాలలో 1954 వ సం. వరకు ఆంగ్ల బోధకునిగా పిదప ప్రభుత్వ సంగీత కళాశాలలో 1954వ సం. వరకు ఆంగ్ల బోధకునిగా ప్రభుత్వ సంగీత కళాశాలలో సంగీతాధ్యాపకునిగా పని చేశారు. వీరు తోడి, ఆనంద భైరవి, శహన, కేదార గౌళ, కాపీ, నీలాంబరి రాగాలలో తనదైన బాణీని బాగా కనబరిచేవారు. ఏ గ్రేడు కళాకారులైన వీరు వైణిక శిరోమణి బిరుదును పొందారు. వీరి కుటుంబం అంతా వైణికులే. కుమార్తె శ్రీమతి అయ్యగారి జయలక్ష్మి, అల్లుడు శ్రీ అయ్యగారి శ్యామ్ సుందర్, కుమారుడు శ్రీ పప్పు చంద్రశేఖర్ వీరంతా ప్రముఖ వైణికులే. సోమేశ్వరరావుగారు గొప్ప వైణికులేకాక గొప్ప వాగ్గేయకారులు కూడా. వీరు అనేక అద్భుతమైన రచనలు చేశారు.

**ధర్మవతి–ఆదితాళం**

ప॥ నమామి శ్రీ సూర్యనారాయణం నక్షత్ర గ్రహమండలాధిపతిం

అ॥ సప్తాశ్వర ధారూధాదిత్యం షడ్వర్గ దశానాథం సచిరవం
అష్టమాధిపత్య దోషరహితం మేషోచ్చతులానీచస్తయుతం

మిత్రం: గురుచంద్ర కుజమిత్రం దినకరం గురుగుహాది పూజితం చతురం

సకల చరామిత్రం సతతం మారుతి ప్రియభక్త కృతి సన్నుతం.

**62. ఎన్.సి.మూర్తి :**

శ్రీ నల్లాన్ చక్రవర్తి మూర్తి 1940 సంవత్సరం సెప్టెంబర్ 23వ తేదీన శ్రీమతి చూడామణి శ్రీనివాసా వెంకటాచార్యులు దంపతులకు జన్మించారు. తండ్రి శతావధాని, చిన్నతనంలో ప్రఖ్యాత వైలెన్ విద్వాంసులు, మాతామహులు అయిన శ్రీమాన్ కొదమసింహం లక్ష్మణాచార్యులు గారింట జగ్గయ్యపేటలో పెరగటంవల్ల సంగీతాపేక్ష కలిగి తల్లిగారైన శ్రీమతి చూడామణి వద్ద సంగీతంలో ఓనమాలు దిద్దుకున్నారు. తల్లి, అమ్మమ్మ పాడే ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు, రామదాసు కీర్తనలు మనసును బాగా ఆకట్టుకున్నాయి. శ్రీనూకల చిన సత్యనారాయణగారి వద్ద సంగీత కళాశాలలో విద్యార్థిగా చేరి వారి వద్ద కర్ణాటక సంగీతంలోని మెళకువలు నేర్చారు. కెమికల్ ఇంజనీరుగా ప్రవాసాంధ్రునిగా ఇతర రాష్ట్రాలలో 30 సం॥లు ఉన్న సమయంలో పలుమార్లు లలిత, భక్తి, శాస్త్రీయ గీతాలకు సంగీతం కూర్చి ప్రదర్శనలు ఇచ్చారు. 1999 సంవత్సరంలో సి.ఎస్.ఐ.ఆర్‌కు సంస్థాపరంగా జాతీయ గీతంగా నలభై కేంద్రాలనుంచి వచ్చిన గీతాలలో మూర్తిగారి గీతానికి జాతీయ స్థాయిలో బహుమతి వచ్చింది. 2000 సం.లో పదవీ విరమణ అనంతరం అజంతా ఆర్ట్స్ అకాడమీ అనే సంస్థను స్థాపించి దాని ద్వారా లలిత, శాస్త్రీయ ప్రదర్శనలకు నిర్దేశకత్వం చేస్తున్నారు. 2001. సం. నుంచి శ్రీ మూర్తి గారి రచనలు చేయాలనే సంకల్పం చిగురించి అది ఇంతింతై వటుడింతై అన్నట్లు చాలా అపురూప రచనలు చేసి వాగ్గేయకారులతో కోవలోకి చేరారు. 72 మేళకర్త రాగాలతో వర్ణాలు రచించారు. ఈ వర్ణాలలో సాహిత్యం సుస్పష్టంగా అర్థం అయే రీతిలో ఉండి రాజముద్ర, స్వనామ ముద్ర (మూర్తి) అని ఉంటుంది. రాగాలకు అనుగుణమైన ఇతి వృత్తంతో ఉన్నాయి. 'ఘనరాగవర్ణ పంచకం' అనే పేరుతో అయిదు ఘన రాగాలతో తాన వర్ణాలు రాశారు. 'నవ్య తానవర్ణాలు' అపూర్వ రాగాల్లో పది వర్ణాలు రాశారు. ఇందులో రెండు స్వరాంతరాలలో ఉన్నాయి. 'నూతన కీర్తన స్వరావళి' అని 100 కీర్తనలు అందరికి తెలిసిన రాగాలలో రాశారు. 'అపూర్వరాగ' కృతిమంజరి' అని ఇంతవరకు ఎవరు కృతి రచన చేయని రాగాలతో వీరు 100 కృతులు చేశారు. 'ద్వాదశ తిల్లాన హేల' అనే పేరుతో తిల్లానాలు రచించారు. ఇవి అన్నికూడా అపురూప రచనలు.

శ్రీ గణేశ్వరం - కనకాంగి-ఆది :

పః     పామా గమగా గారీసా; । గామా పాపా । మాగమపమగమ
శ్రీ . . . . గణే . . । . . . . ।శ్వ రం. . . . .
పాదా నీనీ నిదదా దపమా ।పమగా రీసా। పదనీ సా;
శ్రీ . వి . ఘ్న .. వి. . ।నా. . .యు। కం. . . .

అ॥     దాదా పాపమ పదపద నీ సా । రీరీ సనిసరి। గాగా గరిరీ
శ్రీ . గజా . . .స . నం. గౌ. రీ . ..।నం.ద.సం.
సరిపమగా పమగాగా రీ సా ।నినిరిరి నినిసస । పదనిద పమగమ
శ్రీ . ..శి వా . .త్మ జం. । వ .ర . సి . .ద్ధి । మూ...ర్తిం...
ము॥ పాద నీని సాస రీ స నిసరిస । రీ;;రిస ।రిసనినీదపమ
పాద నీ సరీపమగా రీసా ।రిరిసదదపపద ।పరిసా దపమా

చ॥     గగా మమా పపా దదారిసదప ।మా; ; పని ।దదపమ గారిస
సి. ద్ధి. బు. ద్ధి.దా..య । కం..చిం.। . . . తయా.మి

1.     నీ నీ; దాదా ; పాపా। ; మా మా; । గా రీ సా రీ

2.     నినీదపా దదాపమా పమగమ ।పపామగా మమ।, గరీ గరిసరి

3.     పదపప మపమమ గమగగరిరిసని ।రిరిస దదప పమ । పరిరిస దదపమ
పపదమ పపదని ససరిని ససరిస ।గగరిరి ససనిని । దదప ససదపమ

4.     మా; పామగా రీ; సారీస । మా,పా దపా । మా; గామాస
మా; పాదనీ సా; రీ సా ని ।మా; గారిసా ।నీ;దాపామ

5.     సా;;రిరిసా నీ దా పద । మా;;పమ । గామా పదాని
సారిస గారీ సానీ దాపద । నీద మమా పమ । పదాని సాసా
గగమ పాదమా పపద నీ సరీ । గగమ గారిసా। సనిసా రిసరీ
మామ గాగ పమగారిస నీసరి । గారిసా, దా । పమా, గారిస

**63. రేకపల్లి శ్రీనివాసమూర్తి :**

శ్రీనివాసమూర్తి గారు అమలాపురం తాలూకా గంగల కుర్రు గ్రామంలో 23.04.1943 తేదీన జన్మించారు. తల్లిదండ్రులు కామేశ్వరమ్మ, రామకృష్ణారావు 1964 సం॥ నుంచి అమలాపురంలో అడ్వకేటుగా పనిచేస్తున్న వీరికి సంగీత సాహిత్యాల పట్ల సమాన ప్రీతి. శ్రీ పేరి సుబ్బారావు గారి శిష్యులైన శ్రీ శిష్ట్లా వెంకట సోమయాజులు

గారి వద్ద, శ్రీ శ్రీపాద రామ్మూర్తిగా, శ్రీరాయప్రోలు వెంకటరమణల గారు వద్ద సంగీత శిక్షణ పొందారు. శ్రీయుతులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, నేదునూరి కృష్ణమూర్తి, ఎమ్.ఎస్.బాలసుబ్రహ్మణ్య శర్మ, డి.కె.జయరామన్ గారల వంటి మహావిద్వాంసుల వద్ద కూడా వీరు సంగీతంలోని మెళుకువలు నేర్చుకున్నట్లు చెపుతారు. శ్రీనివాస మూర్తిగారు నీతి, భక్తి, జ్ఞాన, వైరాగ్యాలు, సామాజిక సంబంధిత అంశాలపై సుమారు 30 శతకాలు వ్రాయగా. వాటిని విజయవాడ రేడియో ద్వారా ప్రసారం చేశారు. వీరు చాలా కీర్తనలను రచించారు. 'సంకీర్తన' పేరుతో 27 కీర్తనలు, 'స్వరార్చన' పేరుతో 16 కీర్తనలు ప్రచురించారు. మిగిలినవి ముద్రణలో ఉన్నాయి. 1987 సం॥ నుంచి'భారతీగానసభ' తో సంగీత సభకి ఫౌండరు సెక్రటరీగా ఉన్నారు. 30 సం॥లు 'సాహిత్యమండలి' అనే సాహిత్యసభకి ప్రెసిడెంటుగా ఉండి ఇటు సంగీతానికి అటు సాహిత్యానికి సమానంగా సేవ చేస్తున్నారు.

**నిన్ను బాసీ - కాంభోజి - మిశ్రచాపు - రేకపల్లి శ్రీనివాసమూర్తి**

ప॥ నిన్ను బాసీ నిముసమైనను
నిలువ జాలను శ్రీనివాసా! ॥నిన్ను॥

అ.ప॥ నన్ను బ్రోవక నటనమాడగ
న్యాయమగునా? నల్లనయ్యా! ॥నిన్ను॥

చ॥ తల్లి తండ్రియు గురువు నీవై
ఎల్లవేళల వేల్పు నీవై
కల్ల కపటము లెరుగనీ నా
ఉల్లమందున నిలిచిపోరా! ॥నిన్ను॥

**దేవాది దేవం - రంజని - ఆది - రేకపల్లి శ్రీనివాసమూర్తి**

ప॥ దేవాది దేవం! సుబ్రహ్మణ్యం! భావయామి సతతం! శ్రీ గురుగుహం!
అ.ప॥ శ్రీవల్లీ దేవ సేనాప్రియం! శివకుమారం! సుకుమారం! కుమారం!
చ॥ కరుణాసాగరం! కమనీయాననం! సురరిపు తారకమారకం! దీరం!
సురగణ సేవితం! సుందరషణ్ముఖం! వర శ్రీనివాస స్వర సంరంజితం!
మిశ్రం: సరస సంగీత శాస్త్ర కోవిదం! మరకతమణిమయ హారభాసురం!
అరుణార్కనిభ విరాజి దేహం! వర మయూరవాహం! శక్తిధరం!

**64. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ :**

శ్రీ బాలకృష్ణ ప్రసాద్ గారు 9.11.1948 సం.లో రాజమండ్రిలో శ్రీ నరసింహారావు శ్రీమతి కృష్ణవేణి దంపతులకు జన్మించారు. ప్రాథమిక సంగీతం తల్లి, పినతల్లి వద్ద 60 కీర్తనలు, 15 వర్ణాల వరకు నేర్చుకున్నారు. తల్లిగారు పంచ కావ్యాలు చదివారు. వారివద్ద సాహిత్యం తండ్రివద్ద మృదంగం నేర్చుకున్నారు. మాతామహులు శ్రీ శిష్టా శ్రీరామమూర్తిగారు బహు భాషాకోవిదులు, బాలాంజనేయ ఉపాసకులు. ఒక సంవత్సర కాలంలో బాలకృష్ణ ప్రసాద్‌గారి 108 కృతులు రాసి సత్యసాయిబాబాకి మానసికంగా అంకితమిచ్చారు. 108 వేరే కృతులు ఒకసారి, 3 వర్ణాలు రాసారు. సుందర రంజని అనే రాగాన్ని గౌరీ మనోహరి జన్యంగా వీరు వక్రమూర్ఛనతో తీసుకుని అందులో ఒక వర్ణం అన్నమయ్య జీవిత చరిత్ర వచ్చేలా చక్రవాకంలో ఒక పద వర్ణం రాసారు. ఆంజనేయ స్వామిపై 21 కీర్తనలు రాసి శ్రీ ఆంజనేయ కృతి మాల అనే పేరుతో ఒక రామునిపై కృతికూడా కలిపి ముద్రించారు. సుమారు 350,400 వరకు లలిత గేయాలు రాయగా అందులో 90 దాకా ముద్రితమయ్యాయి. కపిలేశ్వర స్వామిమీద 9 పాటలు రాసి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ముద్రించారు. శ్రీ బాలకృష్ణ ప్రసాద్‌గారు హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న సమయంలో శ్రీ నేదునూరివారితో పరిచయం గావడం అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టులో రెండు సంవత్సరాలు స్కాలర్‌షిప్‌తో చేరినపుడు ఒక సంవత్సరం శ్రీ నేదునూరిగారి వద్ద అన్నమయ్య కీర్తనలతోపాటు కర్ణాటక సంగీతం కూడా నేర్చుకున్నారు. రెండవ సంవత్సరంలో శ్రీ డి. పశుపతిగారి వద్ద నేర్చుకున్నారు. 1978 సం. నుంచి 2006 సం. వరకు అన్నమయ్య ప్రాజెక్టు కళాకారులుగా ఉండి సుమారు 700 కీర్తనలకు పైన అన్నమయ్య సంకీర్తనలు స్వరపర్చారు. వీటిలో 400 లు రికార్డులలో ఉన్నాయి. తెలుగు, తమిళం లో సుమారు 150 నుంచి 160 వరకు 9 గ్రంథాలుగా తిరుమల తిరుపతి దేవస్థానంవారు అచ్చు వేశారు. ఈ సంకీర్తనలలో శ్రీ బాలకృష్ణ ప్రసాద్‌గారు 150 రాగాలు వాడారు. వీరు స్వయంగా రచించిన కీర్తనలు వర్గీకరిస్తే అందులో 9 నవగ్రహాలపైన 60 వినాయకుని పైన, 21 ఆంజనేయస్వామిపైన ఉన్నాయి.

**వందనమయ్యా - రంజని - ఆది - గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్**

ప॥ వందనమయ్యా వర హనుమంత బంధ విమోచన బాహు బలవంతా॥

అ॥ అందరాని రవినంది చదువలను విందుగ నేర్చిన వీర హనుమంతా॥

చ॥ పంచానన త్రిపంచనయన కావించి నీ పదములు విడువక పట్టితి
ఎంచి చూడు మమ్మేల నీకన్న, మించి ఎవరు కలరిలను కృష్ణనుత॥

**65. శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి :**

1949 జనవరి 31వ తేదీన గుంటూరులో పారంపరీక విద్వద్వంశీయులైన వైణిక ప్రవీణ శ్రీ కొమాండూరి అనంతాచార్యులు, కనకమ్మ దంపతులకు శ్రీ శేషాద్రి గారు జన్మించారు. ఒకవైపు సంగీత సంప్రదాయము, మరొక వైపు శ్రీ వైష్ణవ సంప్రదాయ విలక్షణత బాల్యం నుంచే అలవడటం వలన పినతండ్రి గారు శ్రీ కొమాండూరి తిరుమాలాచార్యులు గారి వద్ద సంగీత విద్య ఆరంభించారు. మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఎ సంగీతం ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. వైదిక విద్వాన్ శ్రీ ఆర్. విశ్వేశ్వరన్ గారు వీరి గురువు గారు శ్రీ శేషాద్రిగారు ఆంధ్రదేశంలో సంగీతంలో మొట్టమొదటి ఎం.ఎ పట్టభద్రులు. 1962 సం॥ నుంచి చాలామంది ప్రముఖ విద్వాంసులకు తమ వైలెన్ సహకారాన్ని అందిస్తున్నారు. వైలెన్‌లో టాప్ గ్రేడు కళాకారులు మయోలెన్ వాద్యంలో కూడా నిపుణతను సాధించారు. శేషాద్రి గారు వీణ వాదనలో ప్రావీణ్యత కలిగిన జంత్రీగాత్ర నిపుణులు. ప్రభుత్వ సంగీత కళాశాలలో వైలెన్ అధ్యాపకులుగా అనంతరం కళాశాల ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఒక సంవత్సరం పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం సంగీత శాఖాధిపతిగా వ్యవహరించారు. 24 గంటల పాటు నిర్విరామంగా కచేరీ పాడిన ఘనత వీరిది. దేశంలో అనేక సభలలో అమెరికా, లండన్ దేశాలలో అనేక చోట్ల సంగీతోపన్యాసాలు ఇచ్చారు. త్యాగరాజాది వాగ్గేయకారుల కీర్తనలకు విలక్షణమైన విశ్లేషణ సంగీత సాహిత్య అనుశీలన చేయడంలో కడు సమర్థులు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అవార్డు, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్నతో పాటు అనేక ఇతర ప్రతిష్ఠాత్మకమైన గౌరవాలతో పాటు కంచి కామకోటి పీఠ ఆస్థాన విద్వాంసునిగా కూడా గౌరవం పొందారు. ఆంధ్రదేశంలో ఒకనాటి మహా విద్వాంసులలో వాగ్గేయ కారులుగా కూడా ప్రతిభ కలవారు చాలామంది ఉన్నారు. సుమారు 108కి పైన వాగ్గేయకారులను, వారి రచనలను సంగీత లోకానికి శేషాద్రిగారు అందించారు. లక్షణపరంగా గ్రహబేధ ప్రక్రియ, కృతి సాంకేతిక నిర్మాణం అవగాహన, మొదలైన అనేక అంశాలపై బోధన చేసి తమ సోదాహరణ ప్రసంగాలతో వివరించారు. అనేక వ్యాసాలు రాశారు. అపూర్వరాగాలలో, ద్విరాగ ద్వినడలలోనేకాక రాగమాలికా పల్లవులు, గర్భపల్లవులు పాడారు. లక్ష్య లక్షణాలలో అపారమైన పాండిత్యం, జంత్రగాత్ర ప్రావీణ్యత, సంగీత విద్యార్థులకు మంచి గురువుగా ఇన్ని ప్రతిభలతోపాటు శ్రీ శేషాద్రి గారికి రచనాచాతుర్యం కూడా ఉంది. గోప్రియ (62 మేళన్యం) వత్స (9వ మేళజన్యం) చంద్రహాసిత (28 మేళజన్యం) కల్యాణ వసంతం మున్నగు అనేక అపూర్వరాగాలతో వర్ణాలు, కృతులు, పదాలు రచించారు. గర్భ పద్యాలు, కృతులు ఆధారంగా గర్భ

పల్లవులు అనే నూతన అంశాన్ని గాన కళానిధి శ్రీ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యుల వారి స్ఫూర్తితో సంగీతంలో ప్రవేశపెట్టడం ఒక విశేషం. అంతేకాక శ్రీ శేషాద్రిగారు, తెలుగు, సంస్కృతం, కన్నడ, మళయాళ భాషలలో అనేక శతకాలు రచించారు.

**బేగడ రాగం**

ప॥ గరుడాచల నిలయా కరుణా సదయ
వరదా నత విబుధ సుమసుహృదయ తు
ధరసరస హృదయ సరసహృదయ రసహృదయ హృదయ

అ.ప॥ పరమ కల్యాణ గుణార్ణవ పాహి
సరస సంగీత రసామృత దేహి

చ॥ శరణాగతి చేసి తరింపగ
గిరి శృంగమును చేరితివి శోధింపక ॥
పన్నగశాయి అలెపెన్నక వేడిది
సంపన్నగగాచు ప్రసన్న వరద హరి॥

పల్లవులకు ఉదా :

రిషభప్రియ - ఖండ త్రిపుట
పర మాధవ రమాధవ మాధవ ధవ
ద్విరాగ పల్లవి - సావేరి, కానడ - ఖండ త్రిపుట
మనసావేరితరులను వేడను
మనకానడతలు తెలియవు మరి।

వీరి రచనలలో అపురూపమైన ఉదాహరణ బర్మింగ్ హమ్‌లోని బాలాజీపై రాసిన **మణి ప్రవాళకృతి రాగమాలిక - హుసేని రాగం : (తమిళం)**

బర్మింగ్ హేమిత అవతరిత్త
బాలాజీ భవ్యమా హ
ధర్మస్థాపనం సైదు
తాపంగళ్ తీర్కుం అరుళ్వాయ్
కర్మ బంధము తీర్చి కాపాడమేమమ్ము **రేవతి రాగం** (తెలుగు)
పేర్మిని అక్కున చేర్చు పెద్ద దైవమా

**అమీర్ కల్యాణి :** (మళయాళం)

వాదమిల్లాత్త వళియల్ వందుగూడి ఛంగియాయ్
వేదనంగళ్ ఎంగళిడమ్ విట్టుపోవు సీఘ్రమాయి

**సురటి :** వేదకాలదింద బంద విప్వమోద బందుపాలిసో (కన్నడ)
నాదార్చన మాడ డందేవు నంబికే పూర్ణ గుళిసో

**కల్యాణ వసంతం**

ప. పరమాత్మ నీపద సేవయే స్థిరమైన పెన్నిధి భువిలోన ॥
అ. కరుకైన కవలిమాయాజాలము స్త్రీ లోల నీవే తొలగించలేవా
చ. విమలమే నీ నామమే మరక సమ్మతీగ .. వాదమేమిరా
అమరుడైన పామరుడైన నామమే గతి భారతీ నుత ॥

## 66. కె.వి.ఎన్.శాస్త్రి :

శ్రీ కె.వి.ఎన్. శాస్త్రి గారు అనంతపురం జిల్లా హిందూపూర్ తాలూకా కోతిపల్లె గ్రామంలో శ్రీ చంద్రవల్లి వెంకట నారాయణప్ప, శ్రీమతి శేషమ్మ దంపతులకు జన్మించారు. శాస్త్రి గారు అన్నగారైన శ్రీ వెంకటాచలయ్యగారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. అనంతరం మైసూర్ ఆస్థాన విద్వాంసులైన వైలెన్ విద్వాంసులు శ్రీ తాయప్పగారి వద్ద వైలెన్ వాద్యంలోని మెళకువలను నేర్చుకున్నారు. తరువాత మద్రాసులో 1937 సం.లో వైలెన్ విద్వాంసులు శ్రీ టి.కె. జయరామయ్యగారి వద్ద మూడు సంవత్సరాలపాటు ఉన్నత శిక్షణ పొందారు. వీరికి శ్రీ యాదగిరి నరసింహస్వామి ఆస్థానంలోను, గద్వాల, వనపర్తి ఆస్థానాల్లో వార్షికాలు ఉండేవి. శ్రీ మన్యంకొండ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆస్థానంలో ఆస్థాన పండితులుగా పని చేశారు. వీరు సుమారు ముప్పై పైన కీర్తనలు రెండు వర్ణాలు రాశారు. అపూర్వ రాగాలలో కూడా కొన్ని రచనలు ఉన్నాయి. మంచి సాహిత్య భావంతో భక్తి స్ఫోరకంగా ఉండే ఈ రచనలన్నిటిని 'రాగాలాపన చంద్రిక' అనే గ్రంథంగా ముద్రించారు. ఈ గ్రంథంలో ముందుగా అభ్యాసగాన రచనలన్నిటిని అలంకారాలు రాగ భేదంతో రాసి ఆ తరువాత వారి రచనలతో కూర్చారు.

**శ్రీహనుమంతా – గౌరీ మనోహరి**

ప॥ శ్రీ హనుమంతా మహాబలవంతా
సాహసవంతా షడ్రిపు హంతా
అ॥ అహరహములో శ్రీహరిచింతా
ఇహపరములలో మహారామచింతా
చ॥ రామనామముచే సేతువు గట్టి

రాక్షసులనెల్ల హతము చేసితివి
నీ మహిమను నేనేమని తెల్పుదురా
కామరూప శ్రీకర శ్వాస్త్రీ వినుత

**67. ఆనంద గజపతి మహారాజు :**

19వ శతాబ్దానికి చెందిన విజయనగర సంస్థానాధీశులు వీరు. సకల విద్యాపారంగతులై 'విద్యల భోజుడనే' సార్థక నామధేయులు తన ఆస్థానంలో అన్ని విద్యలందు ఆరితేరిన విద్వాంసులను పోషిస్తూ, విద్వత్ గోష్ఠులు నిర్వహిస్తూ ఆనందపడేవారు. శ్రీదూర్వాసుల సూర్యనారాయణ సోమయాజులు గారి వ్ద సంగీత విద్యా మర్మాలను తెలుసుకొని, వీణావాద్యాన్ని అభ్యసించి అందులో మిక్కిలి కౌశలాన్ని సంపాదించిన సంగీత ప్రియుదు. తన ఆస్థాన విద్వాంసులతో సంగీత గోష్ఠులు నిర్వహిస్తూ వారికి కష్టమైన సమస్యల నిచ్చి వివరింపమని కోరేవారు. అలా ఒకనాడు సరిగమ పదనిస – సనిదపమగరిస – ఆరోహణ అవరోహణ క్రమంలో షట్కాలాలు చూపుతూ 35 తాళాలతో పూర్తి చేయమని కోరగా శ్రీ వెంకటరమణ దాసుగారు దానిని పూర్తి చేయగా వారిని మిక్కిలి గౌరవించారు. ఈ విధంగా విద్వాంసుల ప్రతిభను గుర్తించి వారిని గౌరవించే గొప్ప మనస్సు కలిగిన సంగీత రసికుడు. తన గురువు గారైన శ్రీ దుర్వాసుల సూర్యనారాయణ శాస్త్రి గారిపై మిక్కిలి గురుభక్తి కలిగి సంస్కృతాంధ్ర భాషలలో అనేక కీర్తనలు రచించి వాగ్గేయ కారునిగా కూడా మహారాజా శ్రీశ్రీ ఆనంద గజపతి పేరు ప్రఖ్యాతులు పొందారు.

**68. శ్రీ మునుగంటి పానకాలరావు :**

కాకినాడలో శ్రీరామ స్థాపకులైన శ్రీ మునుగంటి వెంకట శ్రీరాములు పంతులు గారి సోదరులు శ్రీ పానకాల రావుగారు సుమారు నూట యాభై సంవత్సరాల క్రితం జన్మించినవారు. ఈ సోదరులిద్దరు కలిసి 118 ఏళ్ళ క్రితం కాకినాడలో శ్రీరామ సమాజం పేరిట ఉచిత సంగీత కళాశాల స్థాపించారు. అది ఈరోజుకి అదేవిధంగా వారి ఆశయాలకు అనుగుణంగా నిర్వహించబడుతోంది. శ్రీ పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ గారి శిష్యులైన శ్రీ తంజావూరు కృష్ణయ్యర్ గారు ఉద్యోగ రీత్యా 20 సం॥ల పాటు కాకినాడలో ఉన్న సందర్భంగా వారి వద్ద ఈ సోదరులు సంగీతాభ్యాసం చేశారు. వీరు త్యాగరాజ స్వామి పరంపరలోని వారు. పానకాలరావు గారు సరస్వతీ గానసభలో నైనాపిళ్ళై వంటి మహా విద్వాంసుల సరసన సరస్వతీ గానసభలో కచేరీ చేశారు. బేండుమేళం తెలియని రోజులలో బొంబే నుంచి పిలిపించి, వారికి వాయించి చూపించి, ఉపాధి కల్పించి శిష్యులను తయారు చేశారు. ఆంధ్రదేశంలో అనేక సభలలో కచేరీలు

చేశారు. అనేక సంగీత రచనలు చేశారు. వాటిలో వర్ణాలు, కీర్తనలు, జావళీలే కాక ప్రాథమిక శిక్షణకు ఉపయోగించే రచనలు కూడా ఉన్నాయి. ఎంతో ఉదార స్వభావం గల వీరు తాము స్థాపించిన సంగీత కళాశాలకి వారి భవనాలన్నీ రాసి ఇచ్చారు. సంగీతజ్ఞులుగా, వాగ్గేయకారులుని సంగీత పోషకులుగా కూడా జన్మ సార్థకం చేస్తున్న మహనీయులు వీరు.

### 1. బిలహరి - ఆది తాళం

పల్లవి :

1) , , సా స ని ని ద ప ద । సా , సా , ప ద । స రి గా రి ॥
. . రా దా . . . నీ . ద . య .దా . . . శ ర

2) ప మ గ రి సా స రి గ ప మగ రిసనిద । సా , సా, ప ద । స రి గ మ గ రి గా॥
ధే . . . రా . . . . . దా . . . నీ . ద . య దా . . . శ . . . ర

3) పా , మ గ రి సరిగప దానిద పమగరి । సనిదసా , మగ । పదసరి గరిసని ॥
ధే . . . . రా. . . . దా . . . . నీ . ద . . య.దా . . . శ . . . ర .

4) దపా మగరి గాపమ మగగరి సని । దసారిగా పద । సరి గమ గరి సని ॥
ధే . . . . రా . . దా. . . నీ . ద. య . దా. . . శ. . . ర .
దపా మగరి సనిదప మగగరి సని । దాసా । , , , , ॥
ధే . . . . రా. . . దా . . . నీ . దయ . . . ॥రాదా॥

అ॥ప॥ ఖేదహరముగా కోరిన కోర్కెలు కొనసాగుటకు కృపసేయ ॥రాదా॥

చ॥ మొరలిడిన యెంతో మోమిటు జూప మనసేలరాదు మమ్మేలుసామీ
శరణాగత బిరుదుగల్గలేదా కరిరక్షక కార్వేటి నగరవాసా ॥రాదా॥

### 2. ఖరహరప్రియ - ఆది తాళం

ప॥ , మ గ రి రి గ మా । , గ మ పా మ । గ రి సా ॥
. త్యా . గ రా . జ . స్వా . . మి గు రు ని

2) , మ గ రి రి గ మా । , గ మ ప ద ప మ । గ రి సా ॥
. త్యా . గ రా . జ . స్వా . . . మి . గు రు ని

3) , మ గ రి రి గ మా ద ప । ప మ ప ద ని స ని ద । ప మ గ రి సా ॥
. త్యా . గ రా . జ . . . . . స్వా. . . మి . గు . రు . ని

4) , మ గ రి రి గ మ ప । మ ప ద ని స రి గ । రి స ని ద ప మ గ రి ॥

. త్యా . గ రా . జ . . స్వా . . . మి . గు . రు . ని . . . .
స రి గ మ గ రి సా । , సా రి స నీ ద । నీ స స ॥
. త ల తు నె పు డు . నా . . . దు ప్రే మ తో

5) స రి గ మ మా ద ప ప మ గ రి । స సా స । ని ద ప మ గ రి సా ॥
. త ల తు నె పు . డు . . . . నా దు ప్రే . . . మ . తో
స మ గ రి రి గ మా । , పా , మ ప । , , , , ॥
. త్యా . గ రా . జ . స్వా . . మి . . . . ॥త్యాగ॥

అ॥ప॥ భాగవతాగ్రేసరుడై పంచనదమున అవతరించిన ॥త్యాగ॥

చ॥ నారదాంశ సంభూతుడై నాదలీనము తెలిసి యెపుడు
ధీరుడై శ్రీరామభజన జేయుచును మరిపొగడుచున్న ॥త్యాగ॥

**69. శ్రీ గబ్బిట యజ్ఞన్న కవి:**

వీరు గుంటూరు మండల నివాసి అయిన వాగ్గేయకారుడు. 19వ శతాబ్దానికి చెందినవారు. సంస్కృతాంధ్రాలలో అసాధారణ పాండిత్యం సంపాదించిన మహారసికుడు. అతి మనోహరమైన సాహిత్యం గల కీర్తనలు, జావళీలు రాశారు. శంకరాభరణంలోనిటాయి. ' శ్రీ రామచంద్రానరేంద్రా' అనే కీర్తన ప్రఖ్యాతిగాంచింది. ఈ కృతిలోని యమకములు మిక్కిలి అందంగా ఉంటాయి.

**శంకరాభరణం – ఆది తాళం**

ప॥ శ్రీ రామచంద్రా నరేంద్రా! రక్షితామరేంద్రా

అ॥ కారుణ్యధామ, సార్వభౌమ! కాత్యాయనీశ వినుతనామ

చరణం: సదమల చరిత మృదుల పదయుగళ
లసన్ మణిమయహార నీరదాంగా
మదన జనక జనకజా మనోహర
మధుర గానలోలరిపువిఘాల

**70. ఎడ్ల రామదాసు:**

విజయ నగర సంస్థానానికి దగ్గరలో ఉన్న కలువ చర్ల గ్రామంలో శ్రీ ఎడ్ల అచ్చయ్య, మహా లక్ష్మమ్మ దంపతులకు రామదాసుగారు జన్మించారు. అక్షరాభ్యాసానంతరం కాకినాడలో ఉంటూ అక్కడి పాత రామాలయ ప్రాంతంలో నివసిస్తూ, చిన్ననాటి

నుండే వైరాగ్య చింతన అలవర్చుకుని తత్త్వ బోధనలు గానం చేస్తూ ఉండేవారు. ఒకసారి రామాలయంలో కూర్చుని నారాయణ తీర్థ తరంగాలు గానం చేస్తూ స్వయంకృషి ద్వారా అలవడిన నాట్యాన్ని తదనుగుణంగా అభినయిస్తూ, చేతచిరతలు ధరించి, నృత్యం చేస్తూ "నీలమేఘ శరీర నిత్యానందం దేహి, బాలా గోపాలకృష్ణ పాహి పాహి" అని తన్మయుడై ఉండగా, ఆ గుడికి శ్రీ మంతెన వెంకటాచార్యులవారు విచ్చేసి, వీరి గానానికి ముగ్ధులై, ముఖ వర్చస్సును గమనించి చాలా గొప్పవాడవుతాడని భావించి దాసు ఉపదేశ గురువైయ్యారు. అప్పుడు రామదాసు గారి వయస్సు 14 సం॥లు. గురూపదేశం పొందాక సాంఖ్య, తారకామనస్క రాజయోగములను అభ్యసించి ధన్యుడయ్యారు. 119 కీర్తనలతో సాంఖ్యతారకమనస్కయోగమును 'సుజ్ఞాన చంద్రిక' అనే గ్రంథాన్ని రచించారు. వీరే ఈ గ్రంథాన్ని ముద్రించారు. అయితే ఎడ్ల రామదాసుగారి శిష్యులు తాము రచించిన తత్త్వాలను కూడా జతపరచి 'ఎడ్ల రామదాసు చరిత్ర' అనే పేర ప్రచురించారు. ప్రస్తుతం ఈ గ్రంథం ఎక్కువ ప్రచారంలో ఉంది. ఈ గ్రంథంలో చూచి అప్పలదాసు, చిటూరి నారాయణ దాసు, విత్తనాల కొండయ్య దాసు, వెంకటదాసు, కంచుమర్తి ఎల్లయ్య దాసు మొదలైన అనేకమంది రచించిన రచనలు కూడా ఉన్నాయి. సుజ్ఞాన చరిత్రలో ఎడ్ల రామదాసుగారి రచనలు తత్త్వాలేకాక భజన పాటలు, మేలుకొలుపు పాటలు, మంగళ హారతులు, గురుశిష్య సంవాది గేయాలు, ఆంజనేయ దండకం, గోపీకృష్ణ సంవాదం మొదలైనవి సంకీర్తనల రూపంలోఉన్నాయి. ఈశ్వరుడు, తిపుర సుందరి, నారాయణుడు ఇలా అనేక సంబోధనలతో రచించారు. వీరి గొప్పతనాన్ని ఇటు విజయనగర ప్రాంతాల్లో, అటు కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఈనాటికీ చెప్పుకుంటారు. వీరు నిట్టల ప్రకాశ దాసువలె తత్త్వాలను ఊరూరా కోవెల చావడులలో గానం చేస్తూ కొన్ని మహిమలు కూడా చూపేవారు. రెండు గ్రామాలలో ఒకేసారి కనిపించడం, గోదావరి నీటిపై పద్మాసనం వేసుకుని నీట మునగకుండా గానం చేయడం, తేలుతూ ఆవలి ఒడ్డుకు చేరడంవంటివి ఎందరో ప్రత్యక్షంగా చూశారు. ఒకసారి సన్నిధి రామదాసనే ఒక భక్తుడు వీరిని దూషించగా ఆనాటి సాయంత్రం ఆపదలో ఉ ండి అమ్మా అని అరవగా అతనికి ఎవరో చేయి అందించారు. తల ఎత్తి చూస్తే స్త్రీ రూపం, ముఖం మాత్రం ఎడ్ల రామదాసుగారిది.మళ్ళీ చూసేసరికి రామదాసుగారు గర్భాలయంలోకి వెళ్ళడం అతనికి అంతా రామదాసుగారి స్వరూపంగానే కనిపించింది. ఆవ్యక్తి క్షమార్పణ కోరి రామదాసు శిష్యుడైనాడు. ఇంతటి మానవాతీతమైన శక్తి కలిగిన మహనీయుడు శ్రీ ఎడ్ల రామదాసు. వారి రచనలు అత్యంత భక్తి ప్రబోధకాలు.

**71. ఈదర నాగరాజు :**

తండ్రి బసవరాజు. విజయనగం కాలేజీలో సంగీత శిక్షణ పొందారు. చిదంబరం అన్నామలై విశ్వవిద్యాలయంలో సంగీత భూషణ కోర్సు చేశారు. సంగీతాభినివేశం బాగా ఉంది. విజయనగం మహారాజా సంగీత కళాశాలలో అధ్యయనం చేశారు. ఆయన గాత్ర గాంభీర్యాన్ని చూచి అన్నామలై విశ్వవిద్యాలయంలో చేరమని సూచించారు. వారి శారీరం నాద గాంభీర్యాన్ని సంతరించుకొన్నది. సబేశయ్యరు మొదలైన గొప్ప విద్వాంసుల వద్ద నేర్చారు త్యాగరాజ సంగీత కళాశాల హైదరాబాదులో ఉపాధ్యాయలుగా పని చేశారు. సుమారు నూరు కీర్తనలు రచించారు. సహృదయతతో అందరినీ ఆదరించి విద్య నేర్పారు. ఆయన కచేరీలలో తన కృతులు పాడేవారు.

## 72. శ్రీ కాకుటూరి పద్మావతి

శ్రీమతి కాకటూరి పద్మావతి 1915 సం॥ బందరులో జన్మించారు. వీరి తండ్రి శ్రీ మల్లవరపు వెంకట రమణయ్య గారు అద్వైత జ్ఞాన సంపన్నులు. 'ఆనందానుభవము', 'జీవాత్మ పరమాత్మ', 'అద్వైత సాధన పరిచయము' మొదలైన గ్రంథాలు రాశారు. ఆధ్యాత్మిక ఉపన్యాసాలు అనేకం ఇచ్చారు. తల్లి తులశమ్మ గారు గాత్ర సంగీతంతో బాటు వీణను నేర్పిన గురువు మద్రాసు వాస్తవ్యులు శ్రీమతి పి.ఎమ్.చొక్క నాయక్ అమ్మాళ్ గారు పద్మావతి గారు బ్రహ్మ శ్రీలంకా నరసింహశాస్త్రి గారి వద్ద సంస్కృతం నేర్చుకున్నారు. సంగీత, సాహిత్యాలలో అపారమైన ప్రజ్ఞతో పద్మావతి గారు రచనలు చేయడం మొదలు పెట్టి కుటుంబ సహితంగా క్షేత్రాలు దర్శించినప్పుడు ఆయా దేవతల వైభవాన్ని పాటలుగా రచించి పాడేవారు. 1964 సం॥ నుంచి ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి వీరి పాటలు కొన్ని ప్రసారం అయ్యేవి. పద్మావతి గారు వీణావాద్యంలో నైపుణ్యాన్ని సంపాదించి రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కచేరీలు చేశారు. వీరు మూడు వందలకు పైన రచనలు చేశారు. తిరుపతి వేంకటేశ్వరుని ఉత్సవాలు, సేవలను వర్ణిస్తూ రాసిన కీర్తనలు ఇంకా కొంతమంది యోగులపై రాసిన రచనలతో 'సంగీత వైభవమాల' అనే పేరుతో ఒక గ్రంథాన్ని వెలువరించారు. 'కదంబమాల' అనే గ్రంథంలో సకల దేవతల మీద భక్తి భావంతో మంచి సాహిత్య భావాన్ని చొప్పించి రచనలు చేశారు. కొన్ని రచనలకు జతులు కూర్చి రాశారు. ఈ గ్రంథంలో ద్వితీయ భాగంలో హరికథలు, సంగీత రూపకాలు, నృత్య రూపకాలు, జానపద గేయాలు కూడా రాశారు. 'సంగీత రత్నమాల' అనే గ్రంథంలో వర్ణాలు, కీర్తన, కృతులు, తిల్లానాలు మొదలైన సంగీత రచనలన్నీ రాశారు. వీరు పంచకావ్యాలు, చదువుకొని సాహిత్యంలో మంచి పట్టు కలవారు. కాశీలో అన్నపూర్ణదేవి కలలో కన్పించి తనని కీర్తనగా స్తుతించమని

ఆదేశమిచ్చింది. ఆ మరుసటి రోజునే అమ్మవారికి ప్రదక్షిణం చేస్తుండగా 'శ్రీ రాజరాజేశ్వరి' అనే కృతి ఆశువుగా ఛందోబద్ధంగా వెలువడింది. అప్పటి నుంచి పద్మావతి గారు కృతి రచన సాగిస్తూనే ఉన్నారు. తనకు వచ్చిన సంగీతాన్ని జోడించి భక్తిగా పాడుకునే వారు.

### సంగీత వైభవ మాల
### శ్రీ అన్నపూర్ణా దేవి పై పంచరత్నములు

1) మాయే! అభయే మహేష జాయే
మామవ కరుణారస హృదయే
కలయే! మనోజ్ఞ మౌక్తి ఖచ్ఛాయే
రాకాశశి నిభ కాంతిమయే ॥

2) విజయే! వీణశంఖ వేణు
మురజ మృదంగ నాదప్రియే
గేయే! ఋగ్యజు సామాధర్వ
వేద సుధారస దివ్యకాయే ॥

3) ఉదయే! హిమగిరి తనయే ఊర్జిత
వారణాసి నగరాంత రాలయె
జ్ఞాయే! ఈశ్వర కటాక్ష నిలయే
అన్నపూర్ణాన్వర్థ నామదేయే ॥

4) మరకత వజ్ర నాగ మండల
సువర్ణమాలా మణి వలయే
పరిమళ కుంకుమ విభూతి చంద
నాలంకృత లావణ్యమయే ॥

5) అయే! భవాబ్ధి తరుణీపాయే
జాగ్రత్స్వప్న సుషుప్తి తురియే
ధ్యేయే! మునిజన వినుతే సదయే
పద్మార్చిత శుభ పాదద్వయే ॥

### శ్రీ శ్రీ శ్రీ శృంగేరి పీఠాధిదేవత
### శారదాంబా దేవి పై నవచరణ మాలిక

ప॥ జగదంబిక : శారదా, దేవిని సేవింపరారే!
జన్మ సార్థకమగు మనకు శుక్రవార సదస్సులో

**మోహన రాగం - రూపక తాళం**

చ॥ నవరత్నాభరణాలు! బంగారు జడగంటలు
నాగరూపు కుండలాలు! ధరియించిన మహరాజ్ఞి

**కళ్యాణి రాగం - రూపక తాళం**

3) నిగమవాణి చంద్రమౌళీశ్వరుని రాణి
నీల చికుర వేణి నిత్య కళ్యాణీయనుచు భక్తి ॥జగ॥

4) శృంగేరి పీఠాధి దేవతయగు శర్వారాణి
షోగ శోప చారములచే అర్చించీ, స్తుతియించుచు ॥జగ॥

5) శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థమమ స్వామివారు
శ్రీ సూక్తంబుల సతము పూజించే మోక్షలక్ష్మిని ॥జగ॥

6) మహేశ్వరీ కౌమారీ ఇంద్రాణీ వైష్ణవీ దుర్గా
జగలక్ష్మీ సరస్వతీ రాజ రాజేశ్వరీ శయనా ॥జగ॥

**నాయకి రాగం - రూపక తాళం**

7) అపరాప్రకృతి మాయచే అలమటించుచున్నామమ్మా
పరాప్రకృతి వై మమ్ము పరిపాలించవె యనుచూ ॥జగ॥

**శ్రీ రంజని - రూపక తాళం**

8) పట్టుకుచ్చులే పల్లకిలో యూరేగే అమ్మణ్ణి పై
పరిమళ పన్నీరు జల్లి పూలవాన గురిపించుచు ॥జగ॥

**సురటి రాగం - రూపక తాళం**

9) మహ దేవ మనస్వినీ మహిషాసుర మర్దనీ ॥జగ॥
మహిత యశో విలాసినీ మంగళ నీరాంజనాలివే

**ధన్యాసి రాగం - రూపక తాళం**

10) భాగ్య నగర వాసినీ భవతారిణి శివభవాని
భగవతి వీణా పాణీ పద్మావతి కృతిరంజని ॥జగ॥

**సంగీత కదంబమాల**

## శ్రీమహాగణాధిపతి ప్రార్థన

### రాగమాలిక - ఘనరాగపంచకం

#### నాటరాగం-ఆదితాళం

ప॥ చేయరే ! మీరిపుడు శ్రద్ధతో పూజ, ఆ
శ్రితులార మనసార తొలి వేల్పు గణపతికి
శ్రీశక్తి సంయుతుడు సిద్ధి వినాయకుడు
శివతనూభవుడు వరప్రసన్న గణపతికి ॥చే

#### గౌళరాగం-ఆదితాళం

చ॥ కైలాస గిరిలోని కల్పతరువుల నీడ
గౌరమ్మదరినున్న గారాల గణపతికి
రుద్రాక్ష భద్రాక్ష మకుటాయమానుడై
ప్రమదతొ కొలువున్న మూర్ధన్యగణపతికి ॥చే

#### ఆరభిరాగం - ఆదితాళం

జిల్లెడు మారేడు అల్లనేరేడు' శమీ
బిల్వాది పత్రముల నిర్విఘ్న గణపతికి
కరవీర చంపక తులసి నీలోత్పల
కమల మందారల కరిముఖ గణపతికి ॥చే

#### వరాళిరాగం - ఆదితాళం

కదళి నారికేళ కపిత్థ బహుబీజ
ఖర్జూర ఫలములు సకల ఫలగణపతికి ॥చే
మోదకాలుండ్రాళ్లు కుడుములు వడపప్పు
మృదులాన్న శాకములు ప్రజ్ఞాన గణపతికి ॥చే

#### శ్రీరాగం - ఆదితాళం

అశ్వినీ దేవతల కొజ్జయై భాసిల్లి
అపమృత్యుహరుడైన ఆరోగ్యగణపతికి
భవతారకంబైన ప్రణవరూపము దాల్చి
పద్మార్చితుండైన పరతత్త్వగణపతికి చే॥

**సూర్యభగవానుకి అంజలి**

సీ॥ నిత్యనూతనమైన । నీ రాక గమనించి
నీరజంబులు బొందె । నిండు సొగసు
సత్పదంబున నీదు । సంచారమును గాంచి
సాగరం బుప్పొంగె ।(సంతసమున)
పక్షులు కిలకిల । పలుక దొండిగెను
వెలుగు రేఖల కాంతి । వెచ్చదనము బొంది
తెలివితో ప్రాణులు । తేరుకొన్నారింక
నదులు నల్లని మబ్బులు । నగచయంబు

తెల్లవారెను స్వామి నీ। తేజ మహిమ
తెలియజెప్పుము నాకు నీ । దివ్యదీ ప్తి
చిద్విలాసంబు గనుగొన । చిత్రమయ్యె॥

## 73. చందవోలు శ్రీదేవి

ఆధ్యాత్మికత ప్రపంచంలో శ్రీశ్రీ కంచికామకోటి పీఠాధిపతి పెద్దస్వామి వారు ఆంధ్ర దేశంలో ధనుర్మాసం సందర్భంలో ప్రత్యేకంగా శ్రీ చందవోలు రాఘవ నారాయణ శాస్త్రిగారిని పిలిపించుకుని వారి ఆధ్వర్యంలో విద్వత్ గోష్టి జరిపించేవారు. రాఘవ నారాయణ శాస్త్రిగారు వైదిక ధర్మ పరిపాలనా దక్షులు, శాంకర కృత భాష్యంపై వీరి వ్యాఖ్య పండిత పామరులను అలరించింది. అంతేకాక శాస్త్రిగారు ఆర్షధర్మ పరిపాలకులుగా గ్రహించి పెద్ద స్వామి అభిమానించేవారు. వీరి సతీమణి శ్రీమతి శ్రీదేవి. ఈమె మహాసాధ్వి, నిరతాన్నదాన శీలి. భక్తి ప్రభావుక ప్రజ్ఞా మనస్విని. ధ్యానంలో ఉండగా వీరికి రచనలు స్ఫురించేవి. ఆమె పాడగా భక్తులు వాటిని రాసుకునేవారు. వీరి కీర్తనలలో సనాతన ధర్మ పాలనమే ముఖ్యంగా ఉండేవి. కొన్ని పాటలకు జనసామాన్యానికి అందుబాటుకై నాటి సినీ సంగీత వర్ణమెట్టులు అందించారు. మరికొన్నిటికి రాగ, తాళాలు తానే సూచించి పాడేవారు. మొత్తం 170 రచనలు ఉన్నాయి.

**కామేశ్వరి దేవి - ధన్యాసి - ఆది తాళం**

ప॥ కామేశ్వరిదేవి కరుణాలయ అంబ ॥
అ.ప॥ కామ సంజీవనౌషధి ధీ నిధి॥
చ॥1. సిరినించి తిలకించి, చెలువొందు నీ మోము
తిలకించి శశితన్నె కలహించునేమో
2. తాటక రుచులెల్ల తళుకు చెక్కిలి మెరయ (నెరయ)
తేటి ముత్యపు సరులు పైటలో మెరయ
3. పాటలాధరి నీదు పలుకు చెక్కెరగార
వాటకాగిరి ధన్వి నోట గూర్చె మరుడు
4. శృంగారవతి నీదు బంగారు పదములు
బృంగారు జలములో సంగి కడిగెద మంగళాలయనిను॥
5. సంగీతములు పాడి చెంగట నిలచి ధృతి
సేవింతునే మది భావింతునే తల్లి

**74. శ్రీ ఉప్పలపాటి శ్రీరాములు :**

ఉప్పలపాటి వారి కుటుంబమే సంగీత కుటుంబం. వారి స్వగ్రామం తెనాలి తాలూకా పెనుగుదురుపాడు. శ్రీరాములు గారి తండ్రి శ్రీ అంకయ్య గారు డోలు విద్వాంసులు, శ్రీ నారుమంచి జానకి రామయ్య గారి వద్ద శ్రీ నారుమంచి జానకిరామయ్యతో కలిసి శ్రీరాములుగారు సంగీత శిక్షణ గావించారు. అనంతరం జానకి రామయ్యగారు వీరిరువురిని తన గురువైన శ్రీ వీణకుప్పయ్యగారి కుమారులైన ముత్యాల పేట త్యాగయ్య వద్దకు సంగీత శిక్షణకై పంపారు. శ్రీరాములుగారు పల్లవి పాడటంలో కడు సమర్థులు. వాగ్గేయకారులుగా ప్రసిద్ధి నొందినవారు. కొన్ని వర్ణాలు రచించారు. భరత శాస్త్రంలో కూడా నిపుణులు.

**75. శ్రీ సీతారాముడు :**

శ్రీ సీతారాముడు ఆయన సోదరులు పెద కుప్పుస్వామి చినకుప్పుస్వామి, చిన్నన్న, త్రిపుర స్వామి శ్రీ వీణ కుప్పయ్యగారి శిష్యులు, వీరందరు మంచి పాండిత్యము కలిగిన విద్వాంసులు. సీతారాముడు వైలెన్ వాద్యమందు అసమాన ప్రతిభ కలవాడు. తిరుక్కోడికావలే కృష్ణయ్యర్, గోవిందస్వామి పిళ్ళై వంటి మహా విద్వాంసుల స్థాయివాడు. వీరికి సాటి అయిన మేటి విద్వాంసుడు తెలుగుదేశంలో లేరని లయబ్రహ్మ శ్రీ పాపట్ల కాంతయ్యగారి అభిప్రాయం సీతారాముడు కొన్ని వర్ణాలను రచించారు. నాటి కురంజి రాగంలోని "చలమేల చేసేవయ్య చక్కని మా రంగయ్య" అనే వర్ణం సీతారామునిచే

రాయబడిన బహుళ ప్రచారం పొందిన వర్ణం.

**76. నిష్టల ప్రకాశదాసు :**

తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం గ్రామస్థులయిన నిష్టల ప్రకాశదాసు గొప్ప భక్తులు. చాలా కీర్తనలు రాశారు.

**77. మందపాక రామకృష్ణయ్య :**

గుంటూరు జిల్లా మందపాడు గ్రామ వాస్తవ్యులైన రామకృష్ణయ్య మహాభక్తుడు. మందపాడులో రామాలయాన్ని కట్టించి ప్రతిరోజు సీతా కల్యాణం చేసేవారు. సీతారాముల కర్పించే ప్రతీపదార్థంపైన కీర్తన రాసి పాడేవారు. "రామ లీలా తరంగిణి" అనే గ్రంథాన్ని రాశారు.

**78. కానుకొలను వెంకటదాసు :**

వెంకటదాసు బందరు తాలూకా ఆఫీసు గుమాస్తాగా పని చేస్తూ 'రాసక్రీడ' అనే గ్రంథాన్ని రాశారు. కృష్ణ భగవానుని రాసక్రీడలన్నీ కీర్తనల ద్వారా వర్ణించారు. మహా భక్తులయిన అద్దంకి వెంకట్రాయుడు, బొమ్మరాజు సీతారామయ్య మొదలయిన వారు నిర్వహించిన రాసక్రీడా మహోత్సవాలకి కానుకొలను వెంకటదాసుగారి "రాచక్రీడ" అనే గ్రంథమే ఆధారం.

**79. చాగంటి వీరభద్రకవి గారి కృతులు**

**పుష్ప లతిక - ఆది తాళం**

**ప॥** , , , రి మ ప స స ని । సా , స రి । స ని పా ప మ ॥
. . .ఎం త వే . డి .। న .పం. । త . మే ల .॥

2. మగాగరి స రి మ ప స స ని । పని సరిగరి స రి । సని పా పమ ॥
నా .పై . . ఎం త వే . డి . న . . . . . పం. త . మే ల .
మగారిసా రి స నిరిసనిపా । పసనిసా , పని । సా రీ మప ॥
నా .పై . కంతు హ.ర .ణ నీ . . దు . కరు ణ లే దు .

**ఏదమ్మా - మోహన-రూపకం-సీతారామ యతీంద్రులు**

ప॥ ఏడమ్మా శ్యామల కృష్ణుడు ఎందు బోయెను
ఎందు నేను వెదకీ కనుగొందు ఏమియు తోచదాయె

అ॥ప॥ ఇంతైన దయచూపదయ్యయ్యో ఏమీ సేతునే ఎటుల సేతునే

చ॥ పున్నాగ వృక్షమా చిన్ని వెన్నెల దొంగవని చూచినే
కొండైనా నీ కొమ్మల చాటున ఎందైనా దాచినావా
మందారమా మా భక్త మందారడగు బాల శ్యాముని
సుందర రూపుడ నీవు చూపగలవా

**80. మల్లాది పద్మావతి :**

పాటలలో తన హృదయాన్ని ఆవిష్కరించిన ఒక పరమ ఉదాత్త వాగ్గేయకారిణి సుమారు 1000 కీర్తనలను పరిశుద్ధ అంతరంగంతో సృజనాత్మకతతో పదములు రాసిన గొప్ప వ్యక్తి. ఆమె వృత్తి విద్యారంగం ఒక అధికారిణి అయినను ఎల్లప్పుడు కవితా వేశం పొంగగా అనేక గేయాలను రచించారు. కవికి వలయునది భావము, బహిస్వభావం. ఈ రెండింటిని ఆమె ప్రజ్ఞతో సాధించి శ్రీనివాసవరదునిపై, అమ్మవారిపై వందలాది రచనలు సద్యస్ఫూర్తితో రాశారు. ఇటీవలె నవంబరు 2012 సం.లో పరమపదించారు.

**ఒరులేమన్నను – అఠాణ – ఆది – మల్లాది పద్మావతి**

ప॥ ఒరులేమన్నను ఓర్పు వహించెదను
ఊరట కల్పించను ఉరగశయననీ ఉండ
అ॥ తామసాది గుణరహిత తాపసమందార
తత్త్వవేత్తవు నీవు తరియింప జేయుతు
చ॥ అజ్ఞానమను ప్రమిదలో జ్ఞానమనే నూనె పోసి
అంధకారమను వత్తిని చందుగ వెలిగించి
ప్రజ్వలింపచేసి పరమాత్మ వేవేగనాకు
విజ్ఞానము జూపి జ్ఞానురాలిగ జేయుము

**81. శ్రీ కృష్ణసామయ్య కృతులు:**

**1. హైమవతి – ఆది తాళం**

పల్లవి:

1) సా , ప గ రి స ని । దా , ని । స రి గ మ ॥
మం . చిస మయ ము రా . శ్రీ ।రా మ యి ది
2) ప ద ని ద పా మ గ రి స ని । ద ని సా ని । స రి గ మ ॥
మం . . . . చి సమయము ।రా . . శ్రీ । రామయిది॥
3) ప దనిసా నిద పమగరి గరిసని । ద ని స రీ స రి గ । మపదని దపమ ॥
మం. . . చి . స . మ. య.ము.రా . . . . శ్రీ . రా . మ . యి.ది

ప   ద నీ ద ప ప మ గ రి గ  మ . । పా , , ।  , , , , ॥
మం .  .  . చి స  . మ  . యము     . .   . . . .

।మంచి॥

అను పల్లవి:

ఎంచి నన్ను ధన్యుజేసి బ్రోవ ॥మంచి॥

చరణం:

నిన్నెడ బాయనా మనసుగల్గనియ్య నిర్మల చిత్తుదగానైతి
అన్నిటికిని నీవెయని నమ్మితి - అరమరేల కృష్ణగానలోల ॥మంచి॥

2. మేఘశ్యామ తవ రూపం
దర్శయ ధారయ దురిత కలాపం

**82. నగరి మునుస్వామి నాయుదుగారి కృతులు**

**పుష్పలతిక - ఆది**

ప॥ శృంగారమౌ మోము జూపవయ్యా అంగజ జనక కుంజపురవాస ॥శృంగార॥
అ.ప. పరమాత్మ నీవేగతియని నిరతము మది నెరసమ్మినాడ ॥శృంగార॥
చ. మురళిరవ గానంబుచే మోహింపజేయలేదా
దరిజేర్ప నీతరముగాదా నన్ను వరదాయక కరిరాజచంద్ర ॥శృంగార॥

**83. శ్రీ సీతారామ యతీంద్రులు కృతి :**

**ఏడమ్మా - మోహన-రూపకం**

ప॥ ఏడమ్మా శ్యామల కృష్ణుడు ఎందు బోయెను
ఎందు నేను వెదకీ కనుగొందు ఏమియు తోచదాయె

అ॥ప॥ ఇంతైన దయచూపడయ్యయ్యో ఏమీ సేతునే ఎటుల సేతునే

చ॥ పున్నాగ వృక్షమా చిన్ని వెన్నెల దొంగవని చూచినే
కొండైనా నీ కొమ్మల చాటున ఎందైనా దాచినావా
మందారమా మా భక్త మందారడగు బాల శ్యాముని
సుందర రూపుడ నీవు చూపగలవా

తెలుగు వాగ్గేయకారులు అందించిన రచనా సంపదను స్థాలీపులాక న్యాయంగా తెల్పినాను. వీరందరి జీవితాలు, సన్నివేశాలు, రచనలు చేసిన సందర్భాలు పరిశీలిస్తే స్వతహాగా మహా భక్తులు, సంగీత శాస్త్రాలలో పండితులు, బహు భాషాకోవిదులు తాము ఆరాధించే భగవత్స్వరూపాన్ని తమ తల్లిగా, తండ్రిగా, స్నేహితునిగా భావించి జీవితంలో కలిగిన ఆనందాన్ని, దుఃఖాన్ని భగవంతునికే తమ సంగీత రచనల ద్వారా చెప్పుకుని సాంత్వన పొందారు. ఇంతమంది మహనీయులైన వాగ్గేయకారులను కన్న మన తెలుగు గడ్డ పుణ్యభూమి ఈ గ్రంథంలో 83 మంది వాగ్గేయకారుల గురించి వ్రాసినాను. వారిలో కొంతమంది జీవిత చరిత్రలు సమగ్రంగాను, కొంత మందివి సంగ్రహంగాను లభ్యమయ్యాయి. మరి కొందరి జీవిత చరిత్ర లభ్యంకాలేదు. వారి రచనలు లభ్యమయ్యాయి. లభ్యమైనంత మేరకు గ్రంథంలో చేర్చినాను. తెలుగు వాగ్గేయకారులను గురించిన పరిశోధన ఇంకా విస్తృతంగా చేయవలసి ఉంది. వారి అమూల్యమైన రచనలు యావత్ సంగీత లోకం ఆదరించవలసి ఉంది.

గ్రంథ రచనకి ఉపయోగపడిన గ్రంథాలు, వ్యక్తులు :

| క్ర.సం. | గ్రంథం పేరు | గ్రంథకర్త |
|---|---|---|
| 1. | ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర-1,2 భాగాలు | శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు |
| 2. | శ్రీకృష్ణ లీలా తరంగిణి,-సంకలనం,సమర్పణ | శ్రీ గుండ్లపల్లి ఆదినారాయణ |
| 3. | కృతులు, పదములు-జావళులు- | మహాకవి శ్రీ దాసు శ్రీరాములు |
| 4. | తెలుగు సంగీత విద్వాంసులు | శ్రీ నారుమంచి సుబ్బారావు |
| 5. | గాంధర్వ వేదామృతం - | శ్రీమాన్ టి.ఎన్.సి.వి.నారాయణాచార్యులు |
| 6. | క్షేత్రయ్య పదాలు, శృంగార రసమంజరి | శ్రీ విస్సా అప్పారావు |
| 7. | సదావ బ్రహ్మేంద్ర కీర్తనలు | జ్ఞానబ్రహ్మ స్వామి సుందర చైతన్యానంద |
| 8. | భారతీయ సంగీత ఇతిహాసం | శ్రీ మంగిపూడి రామలింశాస్త్రి |
| 9. | సంగీత కదంబమాల | శ్రీమతి కాకటూరి పద్మావతి |
| 10. | శ్రీ త్యాగరాజ సారస్వత సర్వస్వం | శ్రీ నూకల చిన సత్యనారాయణ |
| 11. | జానకరాగ వర్ణమంజరి | శ్రీ ఎన్.సి. మూర్తి |
| 12. | రాగాలాపన చంద్రిక | శ్రీ కె.వి.ఎన్. శాస్త్రి |
| 13. | గాయలోచనం, గానేందు శేఖరం | శ్రీ తచ్చూరి సోదరులు |
| 14. | నా సంగీత యాత్ర | డా॥ శ్రీపాద పినాకపాణి |
| 15. | రాగాంగరవళి | శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ |
| 16. | ది.మ్యూజికల్ జీనియస్ ఆఫ్ హరికథా పితామహ ఆదిభట్ల నారాయణదాసు | డా॥ వైజరు బాలసుబ్రహ్మణ్యం |
| 17. | శ్రీ లలితా రహస్యనామ సహస్రాకృతులు | శ్రీ తాడేపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి |
| 18. | శాస్త్రీయ సంగీత సర్వస్వం | ఆచార్య డొక్క శ్రీరామ్మూర్తి |

పై గ్రంథాలు కాక సమాచార సేకరణకి సహకరించిన వారు :

1. శ్రీ కొమాందూరి శేషాద్రి
2. డా॥వైజర్సు బాల సుబ్రహ్మణ్యం
3. శ్రీమునుగంటి శ్రీరామ్మూర్తి
4. శ్రీ రేకపల్లి శ్రీనివాసమూర్తి
5. శ్రీమతి వై. రమాప్రభ
6. శ్రీమతి బి. లలితామాధవ్
7. శ్రీ ఆకొండి శ్రీనివాసరాజారావు
8. శ్రీ గరిమళ్ళ బాలకృష్ణ ప్రసాద్
9. శ్రీ మోదుమూడి సుధాకర్
10. శ్రీమతి జోస్యుల శ్యామల

# డా॥ ఎస్.ఉమాదేవి



డా॥ ఎస్.ఉమాదేవి ఎం.ఎ,పి.హెచ్.డి (సంగీతం) ఉమాదేవి 1957వ సం॥ మే 29వ తేదీన డా॥ జె.ఎస్.వేకంటేశ్వర్లు, శ్రీమతి లక్ష్మీసుందరం దంపతులకు జన్మించారు. ప్రస్తుతం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంగీతశ్నిలో అసిస్టెంటు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు కర్ణాటక సంగీతంలో ఆకాశవాణి చిహైగ్రేడు కళాకారిణిగా ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలలోగాక యు.కె, దుబాయ్‌లలో కూడా సంగీతకచేరీలు చేశారు. వీరి మొదటి గురువు తల్లి, ఉన్నత సంగీత విద్య పద్మభూషణి మహామహోపాధ్యాయుడు డా॥ నూకల చిన సత్యనారాయణ, పద్మభూషణ, సంగీతకళానిధి డా॥ శ్రీ పాదపినాక పాణి గార్ల విద్య అభ్యసించారు.

సంగీతంలో బి.ఎ, ఎం.ఎ విద్యార్ధులను తయారు చేస్తున్నారు. ఎం.ఫిల్, పి.హెచ్‌డి విద్యార్థులకు పరిశోధనకు పద్యవేక్షకులుగా ఉన్నారు. కేంద్రప్రభుత్వ సాంస్కృతికశా సౌజన్యంతో క్షేత్రకృతీస్ ఆఫ్ ముత్తు స్వామి దక్షితర్ హిస్టారికల్ అండ్ లిరికల్ ఎనాలిసిస్" అనే అంశంపైన, పొ.శ్రీ. తెలుగు విశ్వవిద్యాలయం సౌజన్యంతో "డిస్క్రిప్టివ్ కేటలాగ్ ఆర్టికల్స్ పబ్లిష్ట ఇన్ గానకళ అనే అంశంపై పరిశోధన గ్రంథాలు సమర్పించారు. ప్రస్తుతం 'కంట్రి బ్యూషన్ ఆఫ్ ఆంధ్ర వాగ్గేయ కొరాస్ టు ది ఫీల్డ్ ఆఫ్ మ్యూజిక్ - 19, 20 సెంచేరీస్" అనే అంశంపై యు.జి.సి మేజర్ రిసెర్చ్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. "కర్ణాటక సంగీత ప్రగతి ఆంధ్రుల సేవ-19,20 శతాబ్దుధలు" అనే తమ పి.హెచ్.డి సిద్ధాంత వ్యాసాన్ని గ్రంథ రూపాంగా ముద్రించారు. అనేక జాతీయ సదస్సులలోనేకాక అంతర్జాతీయ సదస్సులో కూడా పత్రిక సమర్పణలు చేశారు. సంగీతశాఖాధిపధిగా సంగీతాననియికి సంబంధించిన అనేక అంశాలపై సదస్సులు, వర్క్‌షాప్స్, సోదాహరణ ప్రసంగాలు నిర్వహించారు.

Blank Page

Blank Page

## ప్రపంచ తెలుగు మహాసభల ఆశయాలు

- తెలుగు జాతి భాషా సంస్కృతులపై నేటి యువతరానికి ఆసక్తి కలిగించేలా ప్రణాళికలు తయారు చేయడం.
- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒక వేదికపై చేర్చి భాషాసంస్కృతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం.
- తెలుగుభాష ప్రపంచ భాషలతో సరితూగేలా అంతర్జాలంలో ఉపయోగించడానికి చర్యల లు చేపట్టడం.
- తెలుగు పాలన, బోధన, ప్రసార మాధ్యమ భాషగా వినియోగించేందుకు చర్యలు తీసుకోవడం.
- తెలుగువారి జానపద, సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలకు, ప్రచారానికి ప్రణాళిక రూపొందించడం.
- తెలుగు జాతి ప్రాచీనతలను, ప్రశస్తిని వెలుగులోకి తేవడం.
- తెలుగు జాతి చరిత్రపై, భాషపై గ్రంథాలు ప్రచురించి కొత్త పారిభాషిక పదాలు తయారుచేయడం.
- తెలుగు భాషను అభ్యసించే వారికి సరళమైన శైలిలో పాఠ్యగ్రంథాలు, బోధనోపకరణాలు తయారు చేసే ప్రణాళిక రూపొందించడం.
- తెలగు నేలపై గల చారిత్రక, ఆధ్యాత్మిక స్థలాలకు, పర్యాటక కేంద్రాలకు ప్రాచుర్యం కల్పించడం.

తెలుగు భాష వికాసం

తెలుగు సంస్కృతి ప్రకాశం

**దేశ భాషలందు తెలుగు లెస్స**